


న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 198 వెల : 4 శనివారం 05 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

● లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే



వివరాలు 2లో





## కేంద్రంలో అధికారంలోకి వస్తాం..

# దేశాన్ని రక్షిస్తాం

- అబద్దాల ప్రచారంలో మోడీ సిద్ధహస్తుడు
- విదేశీలు చుట్టే మోడీకి..మణిపూర్ వెళ్లే తీరిక లేదు
- తెలంగాణకు 11 ఏళ్లలో చేసింది శూన్యం
- కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభలో ఖర్గే విమర్శలు

**హైదరాబాద్, జులై 04:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లే.. కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరుతుందని ఏఐసీసీ అధ్యక్షులు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే విశ్వాసం వ్యక్తం చేశారు. దేశరక్షణ కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పురుద్ఘాటించారు. విదేశాలు తిరుగుతున్న మోడీ, మణిపూర్‌కు మాత్రం ఇప్పటి వరకు వెళ్లలేదని అన్నారు.శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి సభలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పేవన్నీ అబద్దాలేనన్నారు. దేశానికి ప్రధాని మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చాలా చాలా చేశామని

మిగతావి 2లో



# కెసిఆర్‌కు కొనసాగుతున్న చికిత్స

- ఆస్పత్రికి వచ్చిన కూతురు కవిత

**హైదరాబాద్, జులై 04:** బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఆయన కూతురు కవిత పరామర్శించారు. స్వల్ప అనారోగ్యంతో హైదరా బాద్‌లోని సోమాజీగూడ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు కవిత శుక్రవారం వచ్చారు. కవిత ఆస్పత్రికి వెళ్లి కేసీఆర్‌ను పరామర్శించారు.

మిగతావి 2లో

## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత

# పౌర పురస్కారం

- ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగోతో సత్కారం



**న్యూఢిల్లీ, జులై 04:** భారత ప్రధాని నరేంద్ర మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్, అండ్ టొబాగో ' ను శుక్రవారం బహుకరించారు. ఈ దేశం ఓ విదేశీ నేతకు ఈ విశిష్ట గౌరవం ఆపాదించడం ఇదే తొలిసారి. ప్రస్తుతం ఈ కరీబియన్ దేశ పర్యటనలో ఉన్న మోడీ గౌరవార్థం ఇక్కడి ప్రెసిడెంట్ హౌస్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు- అయింది. ప్రధాని మోడీ రాజనీతిజ్ఞత, ఆయన కార్యదక్షత, గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతల , రెండు దేశాల మధ్య నిర్మా ణాత్మక బంధం బలోపేతం వంటి పలు అంశాల నేపథ్యంలో ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ క్రిస్టియనే కార్లా కంగలూ మోడీని ప్రశంసించారు. ప్రధాని మోడీ ఈ చిన్నదేశంలో రెండు రోజుల

మిగతావి 2లో

## తెలంగాణ ప్రయోజానాలపై

# రాజీపడం

- గతంలోనే పదవులను గడ్డిపోచల్లా వదిలేశాం
- సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



**హైదరాబాద్, జులై 04:** నాడైనా నేడైనా తెలంగాణ ప్రయోజనాల ముందు పద వులు బీఆర్‌ఎస్‌కు తృణప్రాయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొ న్నారు. బనకచర్లతో ఏపీ అప్పనంగా నీళ్ళు దోచుకుపోతా అంటే చూస్తూ ఊరుకోం అని ఆయన హెచ్చరించారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి ఏపీ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున మంత్రి పదవులకు రాజీనామాలు చేశాం. కేసీఆర్ ఆదేశానుసారం.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నం. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల పేరిట గోదావరి నీళ్ల దోపిడి

మిగతావి 2లో

## మహారాష్ట్ర నుంచి భారీగా వస్తున్న

# వరదనీరు

- కాళేశ్వరం వద్ద ప్రాణహిత ఉధృతి



**జయశంకర్ భూపాలపల్లి,జూలై4:** కాళేశ్వరం వద్ద ప్రాణహిత నది మరోసారి ఉధృతంగా ప్రవహిస్తోంది. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో నదికి వచ్చే వరద నీటి ప్రవాహం భారీగా పెరిగింది. దీంతో పుష్కర ఘాట్ల వద్ద తాత్కాలిక వ్యాపార స్థలాలు పూర్తిగా నీట మునిగాయి. ఇప్పటి వరకు నీటి కొరతతో వెలిసిన నదీ తీరంలో గుడారాలు వేసుకుని వ్యాపార కార్యకలాపాలు సాగించిన స్థానికులు, వరద ఉధృతికి అవన్నీ కోల్పోయారు. మరోవైపు, నీటి ఉధృతి ఉన్నా కూడా భక్తులు పుణ్యస్నానాల కోసం నదిలోకి దిగుతున్న దృశ్యాలు అధికారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రమాదకర పరిస్థితుల్లో భక్తులు నదిలోకి ప్రవేశించడం పట్ల అధికారులు అప్రమత్తమవుతున్నారు. వరద ప్రవాహం పెరగడంతో నది పక్కన ఎలాంటి శాశ్వత ఏర్పాట్లు లేకపోవడం వల్ల, ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిబ్బందిని మోహరించారు. ఇక ఎగువ మహారాష్ట్ర నుంచి వస్తున్న భారీ వరద నీరు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మి బ్యారేజీకి చేరుతోంది. ప్రస్తుతానికి బ్యారేజీకి పై నుంచి సుమారు 84,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు 85 గేట్లను ఎత్తి, అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. బ్యారేజీ వద్ద ఇన్‌ఎలో, అవుట్‌లో సమానంగా

మిగతావి 2లో



## ఆపరేషన్ సిందూర్...

# ముగ్గురితో యుద్ధం

- ఒక సరిహద్దు ఇద్దరు శత్రువులు
- పాక్‌కు మద్దతుగా చైనా, టర్కీల సాయం
- భారత్ బలగాల సమిష్టి విజయం ఇది
- డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్

**న్యూఢిల్లీ, జులై 04:** ఆపరేషన్ సిందూర్ సమయంలో ఒకేసారి మేడు దేశాలతో యుద్ధం చేయాల్సి వచ్చిందని భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశంపై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్‌ను చైనా ఎప్పటికప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్‌కు ఒక సరిహద్దు.. ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు. కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని

మిగతావి 2లో

# పట్టాలు తప్పిన గూడ్సు



వివరాలు 2లో

# రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్

- అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి



వివరాలు 2లో

# జూరాలకు భారీగా వరదనీరు

- 14 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల



**గద్వాల,జూలై4:** ఎగువ ప్రాంతం లోని మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణానది పరీవాహక ప్రధాన జలాశయాలు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకళను సంతరించు కున్నాయి. శుక్రవారం ఎగువ ప్రాంతం నుండి జూరాలకు 1,15,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా... ప్రాజెక్టు 14 గేట్లు దిగువకు 95,566 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జూరాల కుడి, ఎడమ కాలువలు, బీమా లిఫ్ట్ 1, విద్యుత్ ఉత్పత్తికి

మిగతావి 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం

**- లక్డీకాపూల్‌లో ఆవిష్కరించిన మల్లికార్జున ఖర్గే**



**హైదరాబాద్,జూలై4:** నగరంలోని లక్డీకాపూల్‌లో మాజీ సీఎం కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు. రోశయ్య జయంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నేతలు నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఆయన చేసి న సేవలను స్మరించుకున్నారు. వైఎస్ మరణం తరవాత ఆయన సిఎంగా పనిచేశారు. తరవాత తమిళనాడు గవర్నర్‌గా వెళ్లారు. ఆయన సేవలకు గుర్తుగా ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేతుల మీదుగా ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలోసీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రోశయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యకర్తలు కూడా భారీగా తరలివచ్చారు.

## కెసిఆర్‌కు కొనసాగుతున్న చికిత్స

(మొదటి పేజీ తరువాయి)

చికిత్స అందిస్తున్న వైద్యులతో ఆమె మాట్లాడారు. గురువారం సాయంత్రం కేసీఆర్ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహాతో ఆస్పత్రిలో చేరారు. అనంతరం వైద్య బృందం ఆయన కు ప్రాథమిక పరీక్షలు నిర్వహించింది. వీటిలో బ్లడ్ షుగర్ స్థాయిలు ఎక్కువగా ఉండటం, సోడియం స్థాయిలు తగ్గినట్టు గు ర్తించారు. దీనిని నియంత్రించేందుకు అవసరమైన వైద్య సహా యం అందిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంపై గురువారం రాత్రి వైద్యులు హెల్త్ బులిటెన్ విడుదల చేశారు. 'కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉంది. నిశితంగా పర్యవేక్షణ కొనసాగుతోందని హెల్త్ బులిటెన్‌లో వివరించారు.

## తెలంగాణ ప్రయోజానాలపై రాజీపడం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని హరీశ్‌రావు నిలదీ శారు. నాడైనా, నేడైనా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్‌ఎస్ సహించదు. పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగే దాకా కొట్లాడుతం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటం. కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తం అని హరీశ్‌రావు హెచ్చ రించారు.జై తెలంగాణ.. జై కేసీఆర్.. అని హరీశ్‌రావు నినదించారు.

## మోడీకి ట్రినిడాడ్ అత్యున్నత పౌర పురస్కారం

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనకు వచ్చారు. ఈ దేశ అత్యున్నత విశిష్ట పురస్కా రానికి తనను ఎంపిక చేసినందుకు తాను ట్రినిడాడ్ టోబాగో ప్రజలకు కృతజ్ఞుడిగా ఉంటానని ప్రధాని తెలి పారు. తాను ఈ పురస్కా రాన్ని 140 కోట్ల మంది భారతీ యుల పక్షాన స్వీకరిస్తున్నానని తెలిపారు. రెండు మూడు రోజుల క్రితమే మోడీకి ఘనా దేశ విశిష్ట పురస్కారం అందింది. ఈ విధంగా ప్రధాని మోడీకి ఇప్పటివరకూ మొత్తం మీద 25 అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కా రాలు దక్కాయి. 180 సంవత్సరాల క్రితం బీహార్ ఇతర ప్రాంతాల నుంచి భారతీయులు ఈ దేశానికి వచ్చి స్థిరప డ్డారని, తరతరాలుగా ఈ దేశంతో మనకు అత్యంత పురా తన వారసత్వ బంధం ఉందని, ఇది మరింత పెనవే సుకు పోతోందని పురస్కార స్వీకరణ సభలో మోడీ తెలిపారు.

## పట్టాలు తప్పిన గూడ్స్

**మహబూబ్‌నగర్,జూలై4:** మహబూబ్‌నగర్‌లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నగరంలోని బోయపల్లి గేట్ వద్ద 6వ నంబర్ బోగి పట్టాలు తప్పినట్లు- లోకో పైలట్ గుర్తించి రైలును నిలిపివేశారు. సుమారు 20 మీటర్ల మేర స్లీపర్ (సిమెంటు- పట్టాలు)పై రైలు వెళ్లింది. గూడ్స్ రైలు రామగుండం నుంచి తమిళనాడుకు వెళ్తుండగా ఈ ఘటన చోటు-చేసుకుంది. దీంతో మహబూబ్‌నగర్-కర్నూలు మార్గంలో 3 గంటలుగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. చెంగల్‌పట్టు-, హంద్రీ, మైసూర్, సెవెన్‌హిల్స్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. పట్టాలు తప్పిన గూడ్స్ రైలు వద్ద మరమ్మతులు చేపట్టేందుకు కాచిగూడ నుంచి యాక్షన్ రిలీఫ్ -ట్రైన్‌ను అధికారులు రప్పించారు.

# కేంద్రంలో అధికారంలోకి వస్తాం..దేశాన్ని రక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కానీ వాళ్లు ఈ దేశానికి, తెలంగాణకు చేసిందేమిటని సూటిగా ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ 42 దేశాలు తిరిగారని గుర్తు చేశారు. కానీ ప్రజలు చనిపోతున్నా.. మణిపూర్ మాత్రం ఆయన వెళ్లలేదని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను ఏదేదో చేస్తామని మోదీ ప్రభుత్వం ప్రకటించార న్నారు. కానీ ఎందుకు ఏం చేయలేదని మోదీ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు. పాకిస్తాన్‌పై యుద్ధం చేయకుండా.. మిమ్మల్ని ఎవరు ఆపారంటూ సందేహం వ్యక్తం చేశారు. పలహ్గాం ఘటన తరవాత ఆపరేషన్ సింధూర్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ చిన్నాభిన్నం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది. మరి మోదీ ఎందుకు యుద్దాన్ని మధ్యలోనే ఆపేశారు? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేయగానే యుద్ధం ఆపేశారు.. కానీ ఆ విషయంపై ప్రధాని నోరు విప్పరు. మణిపుర్ ఈ దేశంలో భాగం కాదా? మణిపుర్ వాసులు భారతీయులు కాదా?అఖిలపక్ష సమావేశానికి ప్రధాని రాలేదు.. బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆయన బిజీగా ఉన్నారు' అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీలాగా ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భయపడ లేదన్నారు. ఎవరు వచ్చినా బంగ్లాదేశ్‌కు స్వాతంత్య్రం కల్పిస్తామని ఇందిరాగాంధీ ప్రకటించారని.. అదే పని ఆమె చేసి చూపించారన్నారు. క్షమాపణలు చెప్పడమే బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల పని అంటూ అయన ఎద్దేవా చేశారు. రాజ్యాంగం నుంచి లౌకిక అనే పదాన్ని తీసి వేయాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు. సెక్యులర్ అనే పదం రాజ్యాంగంలోనే లేదని బీజేపీ చెపుతుందన్నారు. ÷ాజ్యాంగం నుండి లౌకిక పదాన్ని తీసేయారని తాను చాలెంజ్ చేస్తున్నానని ఈ సందర్భంగా ఖర్గే ప్రకటించారు. సెక్యులర్ అనే పదం బీజేపీ ప్రణాళికలో రాసుకున్నారని వివరించారు. సెక్యులర్ అనే పదంతో మీకు ఇబ్బంది ఉంటే మీ పార్టీ ప్రణాళిక నుంచి తీసివేయాలని బీజేపీ అగ్రనేతలకు ఖర్గే బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే.. అది కార్యకర్తల కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. రేవంత్, భట్టి, మంత్రులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్ని వివరించారు. కేసీఆర్, బీజేపీ కలిసి తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అడ్డుకుంటున్నారన్నారు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం ఈ రెండు పార్టీలను ఓడించారని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని గతంలో తాను చెప్పానని వివరించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణలో 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణకు ఈ 11 ఏళ్లలో ఏం ఇచ్చారంటూ ప్రధాని మోదీని ఈ సందర్భంగా ఖర్గే సూటిగా ప్రశ్నించారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారు. ప్రధాని మోదీ, అమిత్‌షా అబద్దాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం అందిస్తోంది. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తోంది. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తోంది. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమే. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందన్నారు.

# ఖమ్మం-వరంగల్ రహదారిపై ఘోర ప్రమాదం

**● రెండు లారీలు ఢీకొని మంటల్లో ముగ్గురు దహనం**

**/మహబూబాబాద్,జూలై4:** ఖమ్మం - వరంగల్ హైవేపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. మరిపెడ శివారు కుడియాతండా వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. దీంతో లారీ క్యాబిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. రెండు లారీల డ్రైవర్లు, క్లీనర్ మృతి చెందారు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్‌తో మంటలు ఆర్పివేశారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఘటన వివరాల్లోకి వెళితే రెప్పపాటులో మూడు నిండు ప్రాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ మృత్యువాత పడ్డారు. ఈ హృదయ విదారక ఘటన మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజి సమీపంలోని జాతీయ రహదారి 563పై శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ రాష్ట్రం, జోద్‌పూర్, కేజర్ల ప్రాంతానికి చెందిన రాజురాం చౌదరికి ఇద్దరు కుమారులు. లారీ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అందులో భాగంగానే చేపల దాణా కోసం విజయవాడ వెళ్లిన తండ్రి, చిన్న కుమారుడు సర్వణ్ రాం (23) రెండు లారీలతో విజయవాడ నుంచి రాజస్థాన్‌కు లారీలతో బయల్దేరారు. కుమారుడు లారీ ముందు వస్తుండగా పది నిమిషాల వ్యవధిలో తండ్రి లారీ వెనుక నుంచి వస్తోంది. అదే క్రమంలో వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, నల్లబెల్లి పరిధిలోని రాంనాథ్ తండాకు చెందిన గుగులోత్ గణేష్ (30) కరీంనగర్ నుంచి గ్రానైట్ లోడుతో కాకినాడకు వెళు తున్నాడు.మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, ఎల్లంపేట స్టేజీ సమీపంలో సర్వణ్ రాం నడుపుతున్న లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న కరీంనగర్ నుంచి కాకినాడకు గ్రానైట్ లోడుతో వెళ్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాళ్లు క్యాబిన్లపైకి దూసుకు రావటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి డ్రైవర్లు గుగులోత్ గణేష్, సర్వణ్, రాం క్లీనర్ బర్గత్ ఖాన్ (23) సజీవ దహనమయ్యారు. స్థానికులు స్పందించి పోలీసులకు సమాచారం ఇవ్వగా ఫైర్ సిబ్బంది ఘటనా -ధస్థలానికి చేరుకుని మంటలను




అదుపులోకి తెచ్చారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉండటంతో కొడుకు లారీ వెనకాలే వస్తున్న తండ్రి రాజురాం చౌదరి తన కుమారుడి వాహనం ప్రమాదానికి గురైనట్లు- గుర్తించాడు. మృతుడు గణేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. క్లీనర్ బర్గత్ ఖాన్‌కు కూడా ఇటీవలే వివాహమైనట్లు- తెలుస్తోంది. జాతీయ రహదారిపై లారీలు దహనమవు తుండటంతో రెండు వైపులా భారీగా వాహనాలు నిలిపోయాయి. రాకపోకలకు అంతరాయం కలుగకుండా అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండు గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆపరేషన్ సిందూర్... ముగ్గురితో యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్‌వేర్‌లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్‌పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు.గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి.. వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు.. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఎప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రిసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియా అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి.. 100 మందికి పైగా ఉగ్రవాదులును హతమార్చిన సంగతి తెలిసిందే.

## మహారాష్ట్ర నుంచి భారీగా వస్తున్న వరదనీరు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న నేపథ్యంలో, దిగువన ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఈ వరద ఉధృతికి సంబంధించి జిల్లా పాలన యంత్రాంగం ఇప్పటికే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. లోతట్టు ప్రాంతాలపై నిఘా పెట్టి, అవసరమైతే స్థానికులను ఖాళీ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వరద స్థాయిలను గమనిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూస్తామని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. భక్తులు కూడా నదిలోకి వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న కార్పోరేటర్

**/హైదరాబాద్,జూలై4:** హైడ్రా కూల్చివేతలను అడ్డుకున్న కార్పోరేటర్ అడ్డుకున్నారు. హైదరాబాద్‌లోని లింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ ప్రాంతంలో హైడ్రా ఆధ్వర్యంలో నాలా ఆక్రమణల తొలగింపు చేపట్టారు. ఈక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పనులను అడ్డుకున్నారు. హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు. నాలాలోకి వచ్చిన భవనాలు కూల్చకుండా సోమేశ్వరాలయానికి సంబంధించిన భూమి స్వాధీనం చేసుకొని నాలా నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు దేవాదాయ శాఖ అధికారిణి భారతి ఆక్షేపించారు.

# జూరాలకు భారీగా వరదనీరు

(మొదటి పేజీ తరువాయి)

కోయిల్ సాగర్ సమాంతర కాలువలకు అన్నింటికీ కలిపి 1,27,659 క్యూసెక్కులకు వదులుతున్నట్లు- జూరాల వరద నియంత్రణ కార్యాలయ అధికారులు తెలిపారు. శుక్రవారం ఆల్మట్టి జలాశయం పూర్తిస్థాయి మట్టం 129.72 టిఎంసిలకు గాను 90.91 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుంచి 94,767 క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా అంతే మొత్తంలో దిగువకు 1,00,670 క్యూసెక్కు లను వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 37.646 టిఎంసిలకు గాను 30.98 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతం నుండి 99,583 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, దిగువకు 99,583 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు. జూరాల జలాశయం 9.667 టిఎంసిలకు గాను 7.991 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణ పూర్ జలాశయాలు పూర్తిస్థాయి నీటి మట్టంతో కళకళలాడుతుండడంతో అక్కడి ప్రాజెక్టుల నుండి వస్తున్న వరద నీటితో జూరాల వద్ద జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకొని జూరాల ప్రాజెక్టులపై ఆధారపడి నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు అధికారులు నీటి విడుదలను కొనసాగిస్తుండడంతో ఆయకట్టు- రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్

**● అల్లు అరవింద్‌ను విచారించిన ఇడి**



**హైదరాబాద్,జూలై4:** ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్‌లో అరవింద్‌ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019లో జరిగిన బ్యాంక్ స్కామ్‌లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ.. ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్‌కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతోంది. ఇప్పటికే అల్లు అరవింద్‌ను విచారించిన అధికారులు.. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం మరోసారి విచారణకు రావాలని నిర్మాతను ఈడీ అధికారులు ఆదేశించారు. 2024లో హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్‌లోని వివిధ ప్రదేశాలలో సోదాలు చేసిన ఈడీ.. రూ.1.45 కోట్లను సీజ్ చేసింది. నిందితులు రూ.101.48 కోట్ల రుణ నిధులను మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇందులో అకౌంట్ హోల్డర్స్‌గా ఉన్న వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేస్తున్నారు. ప్రధానంగా బ్యాంక్ యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ.100 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాలపై ఈడీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

# డిజిపి కార్యాలయంలో మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూలై 04,** :మాజీ గవర్నర్ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం డిజిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ ఎం. భగవత్ కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాజనీతిజ్ఞత, సరళత, అంకితభావంతో కూడిన ప్రజా సేవను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సుదీర్ఘమైన,విశిష్టమైన కెరీర్‌లో పాలన , ప్రజా పరిపాలనకు ఆయన చేసిన అమూల్యమైన కృషిని సిబ్బంది చర్చించారు. ఈ కార్యక్రమంలో సి ఐ డి , కోఆర్డినేషన్ ఐజిపి ఎం శ్రీనివాసులు, సిఎస్ఓ సి హెచ్ యోగేశ్వర్ రావు, డీఎస్పీలు ఉదయ భాస్కర్, ఏ .వేణు గోపాల్ , డిజిపి కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోజూ పరగడుపునే ఒక టీస్పూన్ నెయ్యిని తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



నెయ్యిని మనం తరచూ పలు వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. బిర్యానీలతోపాటు మసాలా వంటకాలను చేసేందుకు కూడా నెయ్యిని వాడుతారు. నెయ్యిని వాడితే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. మన పెద్దలు కూడా చిన్నారులకు నెయ్యిని రోజూ తినిపించాలని చెబుతుంటారు. నెయ్యిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఆయుర్వేద ప్రకారం నెయ్యి మనకు ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక టీస్పూన్ నెయ్యిని తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలని, దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. నెయ్యిని తినడం వల్ల ఎన్నో పోషకాలు లభించడంతోపాటు ఎన్నో లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..నెయ్యిలో బ్యుటీరిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది షార్ట్ చెయిన్ ఫ్యాటీ యాసిడ్ జాబితాకు చెందుతుంది. ఇది జీర్ణాశయంతోపాటు పేగుల పొరలను సురక్షితంగా ఉంచుతుంది. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. కనుక నెయ్యిని ఖాళీ కడుపుతో తినాల్సి ఉంటుంది. దీంతో జీర్ణాశయం, పేగుల గోడలకు నెయ్యి చేరి ఆ పొరలను రక్షిస్తుంది. దీని వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు రాకుండా చూస్తుంది. ఆయుర్వేదంలో నెయ్యిని వ్యర్థాలను బయటకు పంపే ఔషధంగా పరిగణిస్తారు. ఇది శరీరంలో ఉండే ఆమంను తొలగిస్తుంది. ఆమం అంటే శరీరంలోని వ్యర్థాలు. నెయ్యిని తినడం వల్ల జీర్ణవ్యవస్థలో ఉండే ఆమం మొత్తం పోతుంది. దీంతోపాటు కొవ్వులు, ఇతర వ్యర్థాలు కూడా శరీరం నుంచి బయటకు వెళ్లిపోతాయి. శరీరం డిటాక్స్ అవుతుంది. అంతర్గతంగా శుభ్రమవుతుంది. దీంతో రోగాలు రాకుండా అడ్డుకోవచ్చు.బరువు తగ్గేందుకు..నెయ్యిలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు (ఎంసీటీ) కూడా అధికంగానే ఉంటాయి. అలాగే నెయ్యిలో లారిక్ యాసిడ్, లినోలియిక్ యాసిడ్ కూడా ఉంటాయి. ఇవన్నీ మన శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. సాధారణంగా నెయ్యి తింటే కొవ్వు పెరుగుతుందని, అధికంగా బరువు పెరుగుతారని భావిస్తారు. కానీ నెయ్యిలో ఉండే ఎంసీటీలు మెటబాలిజంను పెంచుతాయి. కొవ్వు కరిగేలా చేస్తాయి. దీంతో బరువు సైతం తగ్గుతారు. అలాగే శరీరంలో రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా, చురుగ్గా పనిచేస్తారు. అలసట, నీరసం అనేవి ఉండవు. బద్దకం పోతుంది. చిన్నారులకు నెయ్యిని తినిపిస్తే వారి బుద్ధి వికసిస్తుంది. చదువులతోపాటు అన్ని యాక్టివిటీలలోనూ ఉత్సాహంగా పాల్గొంటారు. తెలివితేటలు పెరుగుతాయి.చర్మం, శిరోజాల సంరక్షణకు..నెయ్యిలో కొవ్వులో కరిగే విటమిన్లయిన ఎ, డి, ఇ, కె ఉంటాయి. ఇవన్నీ మన శరీరానికి లభిస్తాయి. ఇవి శిరోజాలతోపాటు చర్మాన్ని సైతం ఆరోగ్యంగా ఉంచుతాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తినడం వల్ల చర్మానికి సహజసిద్ధంగా తేమ లభిస్తుంది. దీంతో చర్మం పొడిబారకుండా తేమగా ఉంటుంది. చర్మం సహజసిద్ధంగా కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా మారుతాయి. జుట్టు కుదుళ్లు కూడా దృఢంగా మారుతాయి. ఆయుర్వేద ప్రకారం నెయ్యిని మేధ్య రసాయనగా చెబుతారు. అంటే నెయ్యిని తినడం వల్ల మెదడు ఉత్తేజంగా మారుతుందని అర్థం. ఇది బ్రెయిన్‌కు సహజసిద్ధమైన టానిక్‌లా పనిచేస్తుంది. దీంతో నాడీ మండల వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. ఇలా నెయ్యిని రోజూ పరగడుపునే తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# నల్ల మిరియాలతో ఇంటి చిట్కాలు.. ఏయే వ్యాధులకు వీటిని ఎలా ఉపయోగించాలంటే..?

మిరియాలలో చాలా రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. మనం ఎక్కువగా నల్ల మిరియాలను వంటల్లో ఉపయోగిస్తుంటాం. ఇవి ఘాటుగా ఉంటాయి. కనుక మసాలా వంటకాల్లో వీటిని ఎక్కువగా వేస్తుంటారు. మిరియాలలో పైపరైన్ అనే సమ్మేళనం ఉంటుంది. అందువల్లే ఇవి ఘాటుగా ఉంటాయి. ఆయుర్వేదంలో మిరియాలకు ఎంతగానో ప్రాధాన్యతను కల్పించారు. వీటిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. పలు ఆయుర్వేద మందుల తయారీలోనూ నల్ల మిరియాలను ఉపయోగిస్తుంటారు. అయితే మనకు కలిగే పలు వ్యాధులు లేదా అనారోగ్య సమస్యలను నల్ల మిరియాలను ఉపయోగించి తగ్గించుకోవచ్చు. అనేక అనారోగ్య సమస్యలను తగ్గించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో నల్ల మిరియాలు ఎంతో అద్భుతంగా పనిచేస్తాయి. ఏయే వ్యాధులను తగ్గించుకునేందుకు నల్ల మిరియాలను ఎలా ఉపయోగించాలి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.శ్వాసకోశ సమస్యలకు..దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులను తగ్గించడంలో మిరియాలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందుకు గాను అర టీస్పూన్ మిరియాల పొడిని 1 టేబుల్ స్పూన్ తేనెతో కలిపి రోజుకు 3 సార్లు తీసుకుంటుండాలి. దీంతో ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో ఉండే కఫం పోతుంది. ముక్కు దిబ్బడ తగ్గుతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గాలి సరిగ్గా లభిస్తుంది. అలాగే ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని మిరియాలు, కొద్దిగా అల్లం, కొన్ని తులసి ఆకులు, కొద్దిగా పసుపు, కొన్ని లవంగాలను వేసి బాగా మరిగించాలి. అనంతరం వచ్చే మిశ్రమాన్ని వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. దీన్ని రోజుకు 2 సార్లు తాగితే దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇతర శ్వాసకోశ సమస్యలు సైతం తగ్గిపోతాయి.జీర్ణ సమస్యలకు..కొద్దిగా మిరియాల పొడిని, పసుపును తీసుకుని ఈ మిశ్రమాన్ని గోరు వెచ్చని పాలలో కలిపి రాత్రి పూట తాగుతుండాలి. దీని వల్ల కూడా సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దగ్గు, జలుబుకు ఈ మిశ్రమం అద్భుతంగా పనిచేస్తుంది. కఫం కరిగిపోతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు ఒక గ్లాస్ మజ్జిగలో కొద్దిగా మిరియాల పొడి, జీలకర్ర పొడి కలిపి తాగుతుంటే ఫలితం ఉంటుంది. దీని వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయి. అలాగే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా మిరియాల పొడి, కొంచెం నల్ల ఉప్పు వేసి కలిపి అందులోనే నిమ్మరసం పిండి కలిపి తాగాలి. ఈ మిశ్రమాన్ని భోజనానికి 30 నిమిషాల ముందు రోజుకు 2 సార్లు సేవించాలి. ఇలా చేస్తున్నా కూడా జీర్ణ శక్తి పెరుగుతుంది. అసిడిటీ సమస్య తగ్గుతుంది.

# రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల నివారణకు పకడ్బందీ చర్యలు

## డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్

**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూలై 04,** : రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ లో 10 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్లకు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జై న్, డిఐజి తాఫ్సీర్ ఎగ్బాల్, ఎస్పీ నారాయణరెడ్డి, హౌసింగ్ ఐజిపి రమేష్ లతో కలిసి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ కొడంగల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణ లో శంకుస్థాపనలు గావించారు. అనంతరం భూమి పూజ చేశారు. కొడంగల్ పోలీస్ స్టేషన్ 2.96 కోట్లు, సర్కిల్ పోలీస్ స్టేషన్ 84.50 లక్షలు, దుద్యాల పోలీస్ స్టేషన్ 3 కోట్లు, బొమ్మరాస్



పెట్ 2.96 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టే పను లకు డైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ జనరల్ జితేందర్ శంకు స్థాపన చేశారు. అనంతరం డీజీ జితేందర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అధునాతన సౌకర్యాలతో పోలీస్ స్టేషన్ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. కొడంగల్ పరిధిలో 10 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టే పోలీస్ స్టేషన్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని అని ఆయన తెలిపారు. పోలీస్ స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆయన తెలిపారు.ఇతర రాష్ట్రాల నుండి మాదకద్రవ్యాల తరలింపు పై ప్రత్యేక నిఘాతో దోషులను గుర్తించడంతోపాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. యువత చెడు వ్యసనాలకు గురి కావడం వల్ల కుటుంబాలు చెల్లాచెదురు అవుతున్నాయని, ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలను తెలుసుకొని తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయకుమార్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్ ప్రతినిధి, జూలై 04, :** విద్యార్థులు కష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్ లో ఉన్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కాలేజీ (బాలికలు)ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా స్కూల్లో వసతులు ఏలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని కలెక్టరు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకొని,మెను చార్టును పరిశీలిం చారు. ఈరోజు మెనులో ఏమి వండారని అడిగి, వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టోర్ లోని వంట సామాగ్రి నాణ్యతను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ నమోదుకు రిజిష్టరు నిర్వహించాలని కలెక్టరు సూచించారు. రెండవ అంతస్తులో నిర్మాణంలో ఉన్న హాలును కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కలెక్టరు మాట్లాడు తూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందన్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత చదువులు ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థులు కోరిన మేరకు రెసిడెన్షియల్ స్కూల్ లో డ్రైనేజీ, సైన్స్ ల్యాబ్, అదనపు టాయిలెట్లు తప్పకుండా ఇస్తామన్నారు. భోజనశాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ లలిత, జోనల్ ఆఫీసర్ రజిత స్కూలులో ఉన్న మేజర్, మైనర్ రిపేర్లకు నిధులు కావాలని కలెక్టరు దృష్టికి









తీసుకురాగా, కలెక్టరు పరిశీలించి కొత్త డ్రైనేజీ పైప్ లైన్, టాయిలెట్లరిపేర్లు, దోమల నివారణకు మెష్, ఫ్లోరింగ్ వంటి పనులకు అయ్యే ఖర్చుల అంచానాల ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ ఆర్ ఎస్ లను త్వరితగతిన పరిష్కరించాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి

**మేడ్చల్ ప్రతినిధి, జూలై 04, :** పెండింగ్ లో ఉన్న భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ ఆర్ ఎస్ లను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరిఅన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ ఆర్ ఎస్ అంశాల పై నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టరు మను చౌదరి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడు తూ జిల్లాలో మండలాల, మున్సిపాలిటీల వారిగా భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ఆర్ఎస్ పెండింగ్ కు గల కారణాలను తహాసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లను అడిగి తెలుసుకున్నారు. .., అవసరమైన చోట మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని తహాసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ భూములను కబ్జాకు గురి కాకుండా కాపాడాలని తహాసీల్దార్లను ఆదేశించారు . భూ వివాదాలకు సంబంధించిన కోర్టు కేసులను, లిటిగేషన్ లో ఉన్న ప్రభుత్వ భూముల ఫిజికల్ పొజిషన్ పరిశీలించి తన దృష్టికి




తీసుకురావాలని కలెక్టరు సూచించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను తిరస్కరించేందుకు గల కారణాలను తెలుపుతూ నివేదికలు పంపాలని సూచించారు జిల్లాలో ఎక్కువగా పెండింగ్ ఉన్నరేషన్ కార్డుల గురించి కలెక్టర్ ఆరా తీసారు. త్వరితగతిన రేషన్ కార్డులు పరిశీలించి అర్హులైన వారికి మంజూరు చేయాలని కలెక్టరు సూచించారు.జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై సమీక్ష నిర్వహిస్తూ ఎల్ ఆర్ ఎస్ కట్టిన వారికి ప్రొసిడింగ్స్ అందించాలని,అవసరమైన వాటికి క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించాలని సూచించారు. సమస్యాత్మకంగా ఉన్న దరఖాస్తుల కు సంబంధించిన వివరాలను తనకు అందించాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కూడా చాలా వరకు పెండింగ్ లో ఉన్నవని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తహాసీల్దార్లను, మున్సిపల్ ఆఫీసర్లను ఆదేశించారు. మండలాల,





మున్సిపాలిటీల వారిగా తహాసీల్దార్లకు, మున్సిపల్ కమీషనర్ల కు సమస్యలను పరిష్కరించేందుకు తగు సలహాలను సూచనల ను కలెక్టరు అందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరి ప్రియ,లా ఆఫీసర్ చంద్రావతి,ఆర్డిఓలు ఉపేందర్‌రెడ్డి, శ్యాం ప్రకాష్,జిల్లా పౌరసరఫరాలఅధికారి శ్రీనివాస్‌రెడ్డి, తహాసీల్దార్లు ,మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈ సీజన్‌లో రోజూ ఒక కివి పండును తప్పనిసరిగా తినాల్సిందే.. ఎందుకంటే..?

వర్షాకాలం అనేక రకాల రోగాలకు కారణమవుతుంది. ఈ సీజన్‌లో జాగ్రత్తగా లేకపోతే అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం ఈ సీజన్‌లో కామన్‌గా వస్తూనే ఉంటాయి. ఇక దోమలు కుట్టడం వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. అలాగే కలుషిత ఆహారం తిన్నా, నీళ్లు తాగినా టైఫాయిడ్ వస్తుంది. సాధారణంగా చిన్నారులు లేదా పెద్దలు ఎవరికైనా సరే వర్షాకాలంలోనే ఎక్కువగా రోగాలు వస్తుంటాయి. అయితే ఈ సీజన్‌లో రోగాల నుంచి రక్షణ పొందేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలను పాటించాలి. ముఖ్యంగా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. శుభ్రమైన ఆహారాన్నే తినాలి. తినే ముందు కచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలి. అలాగే దోమలు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి. ఇక ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే కివీ వంటి పండ్లను తినాలి. దీని వల్ల అనేక లాభాలు కలుగుతాయి.సీజనల్ వ్యాధులకు చెక్..వర్షాకాలంలో మనకు దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు వస్తుంటాయి. ఇవి రాకుండా ఉండాలన్నా, వచ్చిన రోగాలు త్వరగా తగ్గాలన్నా మనకు రోగ నిరోధఖ శక్తి ఎక్కువగా ఉండాలి. కివీ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ పండ్ల కన్నా కివి పండ్లలోనే విటమిన్ సి మనకు అధికంగా లభిస్తుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లపై పోరాటం చేస్తుంది. రోజూ కివీ పండ్లను తినడం వల్ల శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. ఇక వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. అజీర్తి, కడుపు ఉబ్బరం, ఫుడ్ పాయిజనింగ్ ఇబ్బందులకు గురి చేస్తాయి. ఇలాంటి సమస్యలు ఉన్నవారు కివి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. కివి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది ఇది పేగుల్లో ఆహారం లేదా మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. డెంగీ నుంచి త్వరగా రికవరీ..డెంగీ జ్వరం వచ్చిన వారు కివి పండ్లను తింటుంటే త్వరగా కోలుకుంటారు. డెంగీ వల్ల రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుందన్న విషయం తెలిసిందే. అయితే కివి పండ్లను తింటుంటే తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి ప్లేట్‌లెట్స్ తయారు అయ్యేలా చేస్తాయి. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్ వల్ల రక్తం తయారవడం మాత్రమే కాదు, ప్లేట్‌లెట్ల ఉత్పత్తి సైతం పెరుగుతుంది. కివి పండ్లలో ఉండే ఫోలేట్ ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తుంది.దీంతో ప్లేట్‌లెట్లు వృద్ధి చెందుతాయి. డెంగీ నుంచి త్వరగా కోలుకుంటారు.కివి పండ్లను యాంటీ ఆక్సిడెంట్లకు నిలయంగా చెప్పవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కణాలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఈ పండ్లలో ఉండే పాలిఫినాల్స్ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. అలాగే వర్షాకాలం సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గిపోతాయి.చర్మ సంరక్షణకు..వర్షాకాలంలో వాతావరణంలో తేమ అధికంగా ఉంటుంది.దీని వల్ల అనేక రకాల చర్మ సమస్య లు వస్తుంటాయి. ముఖ్యంగా ఫంగస్, వైరస్ ఇన్‌ఫెక్షన్లు వస్తుం టాయి. కానీ కివి పండ్లను తింటే విటమిన్ సి లభిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చర్మం సురక్షితంగా ఉంటుంది.చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తా రు.ముఖంపై ఉండే మొటిమలు,మచ్చలు సైతం తొలగిపోతాయి. కివి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ కూడా చాలా తక్కువగా ఉంటుంది.

# జై బాపూ.. హింసే మా ఆయుధం




**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్‌లో పర్యట నేపథ్యంలో గాంధీ భవన్ వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు కలకలం సృష్టించాయి. జై బాపు.. హింసే మా ఆయుధం, జై భీం.. ఎస్సీ, ఎస్టీలే మా లక్ష్యం, జై సంవిధాన్.. రాజ్యాంగం అంటే మాకు లెక్కే లేదు.. వంటి స్లోగన్లతో కూడిన ఫ్లెక్సీలు, పోస్టర్లను గాంధీ భవన్‌తోపాటు ఎల్బీ స్టేడియం, సోమాజిగూడ, నగరంలోని పలు చోట్ల గుర్తుతెలియని వ్యక్తులు ఏర్పాటు చేశారు.దేశంలో రాజ్యాంగ పరిరక్షణే మా ధ్యేయం.. తెలంగాణలో కాంగ్రెస్ రాక్షస క్రీడ చేస్తోంది, ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించడం లేదంటూ వాటిలో పేర్కొన్నారు. ఈ పోస్టర్లు, ఫెక్సీలు వాహనదారులను విశేషంగా ఆకర్షించాయి. వాహనాలు ఆపి మరీ వాటిని చదివారు. పలువురు వాటిని తమ సెల్‌ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి.కాగా, కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఎల్‌బీ స్టేడియంలోనిర్వహించబోయే సామాజిక న్యాయ సమర భేరి సభకు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో పోస్టర్లు, ఫ్లెక్సీలు వెలిశాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

# పారిశుద్ధ కార్మికులకు వైద్య పరీక్షలు



**బండ్లగూడ, జులై 4 :** పారిశుద్ధ కార్మికులు వైద్యుల సూచనలు పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులతో పాటు ఇతర సిబ్బంది కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. పారిశుద్ధ కార్మికుల సేవలు మరువలేవని తెలిపారు. తెల్లవారుజామునే వారు రోడ్లపైకి వచ్చి అనేక రకాల సేవలు అందిస్తారన్నారు. అందుకే వారు ఎప్పటికప్పుడు తమ ఆరోగ్య పరిరక్షణకు వైద్యులను సంప్రదించి వారి సలహాలు సూచనలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ డి.చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ శ్రీధర్, హెల్త్ ఆఫీసర్ శివకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వైద్య శాఖ అధికారులు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ చట్టాలపై అవగాహనకు న్యాయ యాత్ర : భూమి సునీల్



**నల్లగొండ సిటీ, జులై 04 :** భూ సమస్యల పరిష్కారం, చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ యాత్ర చేపడుతున్నట్లు భూమి చట్టాల నిపుణుడు, రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ తెలిపారు. లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాత్రలో భాగంగా శుక్రవారం కనగల్ మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రైతు వేదిక, తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యాక్రమానికి రైతులు హజరై తమ భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈసందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. రైతుల కోసం 120 భూ చట్టాలు, 50 వ్యవసాయ చట్టాలు ఉన్నట్లు తెలిపారు. వాటిపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇతర దేశాల్లో రైతులు చట్టాలను వినియోగించి న్యాయస్థానాల ద్వారా నష్ట పరిహారం పొందుతారని తెలిపారు. మన దగ్గర కూడా రైతులు తమ హక్కుల కోసం చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు తెలిపిన పలు సమస్యలకు న్యాయపరంగా ఎలా పొందాలో వివరించే కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ పాల్గొన్నారు.

# రూ.10 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డిప్యూటీ తహసీల్దార్, అటెండర్



**కోటపల్లి :** మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ నవీన్ కుమార్‌తో పాటు కార్యాలయంలో తండ్రి స్థానంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న అంజి అనే యువకుడు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కారు.కోటపల్లి తహసీల్దార్ కార్యాలయంలో భీమారానికి చెందిన గంట నరేష్ తన తండ్రికి చెందిన 20 గుంటల భూమికి పాస్ పుస్తకం కోసం మీసేవ లో దరఖాస్తు చేసుకున్నాడు. ఇదే విషయమై తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించగా సంబంధిత అధికారి, సిబ్బంది రూ.15వేలు లంచం డిమాండ్ చేసి రూ. 10వేలకు ఒప్పందం చేసుకున్నారు.బాధితుడు నరేష్ ఏసీబీని ఆశ్రయించగా రంగంలోకి దిగిన అధికారులు శుక్రవారం రూ.10వేల లంచం తీసుకుంటున్న డిప్యూటీ తహశీల్దార్ నవీన్ తో, అటెండర్ అంజిని పట్టుకున్నారు. లంచం తీసుకున్నందుకు ఇద్దరిని అరెస్టు చేశామని, కేసు నమోదు చేసి కరీంనగర్ కోర్టులో హాజరుపర్చనున్నట్టు ఏసీబీ డీఎస్పీ మధు తెలిపారు.

# డంపింగ్ యార్డ్‌గా స్మశాన వాటిక.

**ఖమ్మం రూరల్, జులై 04 :** తాతల ధర్మాన కోటలు కట్టిస్తే, మనుమల పుణ్యాన పుట్టి ముంచినట్లుంది ఎదులాపురం మున్సిపాలిటీ ఖమ్మం రూరల్ మండలం అధికారుల తీరు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజలకు స్మశాన వాటిక సమస్య శాపంగా మారింది. ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా 70 వేల జనాభా కలిగిన ఎదులపురం మున్సిపాలిటీ ఏర్పాటు జరిగి నేటి వరకు ఆరు నెలలు కావస్తున్నా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయకపోవడంతో మున్సిపాలిటీ పరిధిలోని అనేక కాలనీల ప్రజలు నిత్యం నానాయాతలు పడుతున్నారు. చివరకు ప్రాణాలు పోయిన తర్వాత సైతం ఆఖరి మజిలీ కార్యక్రమాలు చేసుకునే అవకాశం లేకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పూర్వపు రూరల్ మండల కేంద్రం ప్రస్తుత ఎదులాపురం మున్సిపాలిటీ హెడ్ క్వార్టర్స్ లో ప్రజల సౌకర్యార్థం పూర్వపు కాలంలో దాతలు స్పందించి మొన్నేటి కాల్వ పక్కన స్మశాన వాటికకు అనుమతి ఇచ్చారు. దీంతో దశాబ్దాలుగా ఆ ప్రాంత ప్రజలు ఆ ప్రాంతంలోనే దహన సంస్కారాలు చేసుకుంటూ సమాధుల నిర్మాణాలు చేశారు. అయితే గత కొద్ది నెలలుగా మున్సిపాలిటీ అధికారులు ఇదే ప్రాంతంలో వివిధ కాలనీల్లో సేకరించిన చెత్తను డంప్ కనపడకుండా, అసలు స్మశాన వాటికనేదే లేకుండా చేసింది. చెత్తకుప్పలు ఎక్కువ కావడంతో వాటి నుంచి వెలువడుతున్న దుర్వాసన సమీప కాలనీ వాసుల అనారోగ్యాలకు కారణమౌతుంది.

# నిరుద్యోగుల గోస పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం : బీజేవైఎం



**మునుగోడు జూలై 04 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ పేరిట యువకులకు ఎన్నెన్నో హామీలు గుప్పించి, గద్దెనెక్కిన తర్వాత వాటిని తుంగలో తొక్కుతుందని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతి నెల రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, విద్యా, ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేసి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తామని హామీలు ఇచ్చి అందులో ఏ ఒక్కటీ అమలు చేయకపోవడం సిగ్గు చేటన్నారు.జాబ్ క్యాలెండర్ జాడేది రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు. యూపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామన్నారు. తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే దానికి చట్టబద్ధత కల్పిస్తామని తెలిపారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటినా జాబ్ క్యాలెండర్ జాడే లేదన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని కుటుంబాలకు దూరంగా ఉంటూ, రాత్రిపగలూ గ్రంథాలయాల్లో పుస్తకాలతో కుస్తీ పడుతున్నా నిరుద్యోగుల గోస కాంగ్రెస్ సర్కారుకు పట్టడం లేదన్నారుఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించి, ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగులకు అండగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఓడిగె స్వామి, నాయకులు పెరుమాళ్ల రాము, దోటి సాయికుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పొడిచిన వెన్నుపోట్లను ఈ తెలంగాణ ఎన్నటికీ మరిచిపోదు : బీఆర్ఎస్ పార్టీ




**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిన మోసాలు, పొడిచిన వెన్నుపోట్లను ఈ తెలంగాణ ఎన్నటికీ మరిచిపోదు అని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది. మాట తప్పి, మడమ తిప్పి, తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే గారికి స్వాగతం.. సుస్వాగతం తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ ఎక్స్ వేదికగా స్పందించింది.ఆలూ లేదు %-% చూలూ లేదు.. కొడుకు పేరు సోమలింగం అన్నట్లు.. అధికారం కోసం ఎన్నికలకు ముందు అందమైన పేర్లు పెట్టి అంతులేని హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 2022 మే 6న వరంగల్‌లో జరిగిన రైతు సంఘర్షణ సభలో రాహుల్ గాంధీ రైతులకు రుణాలు మాఫీ, పంటలకు కనీస మద్దతు ధర, రైతులకు ఎకరానికి రూ. 15,000 ఆర్థిక సహాయం పేరుతో రైతు డిక్లరేషన్ ప్రకటించారు. 2023 అక్టోబరులో చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో 15 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు. 2023 నవంబర్‌లో హైదరాబాద్ సరూర్ నగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో యూత్ డిక్లరేషన్ కింద అధికారం దక్కిన వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల, ఏటా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ, నిరుద్యోగులకు నెలకు రూ.4 వేలు భృతి, మెగా డీఎస్సీ, ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ , యూనివర్సిటీలు, ఇతర విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టుల భర్తీ అంటూ ప్రకటించిన ప్రియాంక గాంధీ. సెప్టెంబర్ 17, 2023 తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు ఆరు గ్యారంటీలు ప్రకటించారని, కానీ వాటిని అమలు చేయడం లేదని బీఆర్ఎస్ పార్టీ మండిపడింది.మహాలక్ష్మి పేరుతో మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం.. రూ. 500కు గ్యాస్ సిలిండర్. రైతు భరోసా పేరుతో రైతులు మరియు కౌలు రైతులకు ఏటా రూ. 15,000 సహాయం. రైతు కూలీలకు రూ. 12,000 బోనస్.. రైతు బీమా పథకం. గృహ జ్యోతి పేరుతో అన్ని గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సొంత ఇల్లు లేనివారికి రూ. 5 లక్షల విలువైన ఇళ్లు. తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలం. చేయూత పేరుతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, రైతు కూలీలు, వికలాంగులకు నెలకు రూ. 4,000 పెన్షన్. ఆరోగ్య బీమా కవరేజ్ రూ. 10 లక్షల వరకు. యువ వికాసం పేరుతో విద్యార్థులకు రూ. 5 లక్షల విలువైన విద్యా భరోసా కార్డు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్య, వసతి. ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు అని మొత్తం 420 హామీలు ఇచ్చారు. తెలంగాణాలో అధికారం దక్కిన తర్వాత దేశమంతా రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరుగుతూ ప్రజాస్వామ్యం, హక్కుల గురించి ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ తెలంగాణలో అపహాస్యం అవుతున్న రాజ్యాంగం గురించి మాట్లాడటం లేదు అని బీఆర్ఎస్ పార్టీ ధ్వజమెత్తింది.ఏడాదిన్నర తర్వాత తెలంగాణకు వస్తున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారికి స్వాగతం పలుకుతూ.. మీరు ఇచ్చిన హామీలు, ప్రకటించిన గ్యారంటీలు మీకైనా గుర్తున్నాయా? అని ఒకసారి గుర్తు చేస్తున్నాం. మీరు ఇచ్చిన హామీలుమీకు గుర్తున్నా .. లేకపోయినా.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిన మోసాలు, పొడిచిన వెన్నుపోట్లు..ఈ తెలంగాణ ఎన్నటికీ మరిచిపోదు. హామీల అమలుపై తెలంగాణ ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుంది అని బీఆర్ఎస్ పార్టీ స్పష్టం చేసింది.

# ఖమ్మం పోవాలంటే కాలినడకే గతి



**ఖమ్మం రూరల్, జులై 04 :** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీకి ఖమ్మం నగరం కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ కాలినడక మార్గమే గతి అవుతుందని ఎదులాపురం మున్సిపాలిటీ ప్రజలు వాపోతున్నారు. నాయుడుపేట కాల్వ ఒడ్డు మధ్యలో గల మున్నేరు ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రెండు మూడు నెలలుగా తీగల వంతెన నిర్మాణంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా మున్నేరు వాగు లోపల ఉన్నటువంటి పాత చాప్ట మీదుగా వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. చాప్ట లో లెవెల్ రహదారి కావడంతో రెండు రోజుల క్రితం కురిసిన ఓ మోస్తారు వర్షానికే చాప్ట పైనుంచి వరద నీరు రావడంతో ఉన్న ఒక్క రహదారి సైతం రాకపోకలకు అంతరాయం కలిగింది.దీంతో ఖమ్మం బైపాస్ రోడ్డు మీదుగా అధికారులు ట్రాఫిక్‌ను మళ్లించారు. హైదరాబాద్, వరంగల్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలతో పాటు లోకల్ వాహనాల రద్దీ సైతం బైపాస్ రోడ్డుకు పాకడంతో గురువారం ఉదయం నుంచి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. 24 గంటల్లోనే బైపాస్ రోడ్‌లో రెండు మూడు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఓ ద్విచక్ర వాహనదారుడు మరణించాడు. దీంతో బైపాస్ రోడ్డు సురక్షితం కాదని భావించిన ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని అనేక కాలనీల ప్రజలు ఖమ్మం మున్నేరు ఆగిపోయి ఉన్నటువంటి పాత బ్రిడ్జిపై నుంచి నడక దారిన రాకపోకలను కొనసాగిస్తున్నారు. ఉదయం సాయంత్రం ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు వివిధ అవసరాల నిమిత్తం ఖమ్మం నగరానికి నిత్యం వెళ్లే ప్రయాణికులు విధిలేని పరిస్థితుల్లో కాలి నడకన ఖమ్మం పోతున్న పరిస్థితి ఏర్పడింది.మున్నేరు పాత వంతెనపై రాకపోకలు పునరుద్ధరించాలిఆరోగ్యం బాగాలేక కొందరు, చంటి పిల్లలను సైతం సంకన వేసుకుని మరికొందరు కాలినడకన మార్గంలో వెళ్తున్నారు. మున్నేరు పాత చాప్ట చిన్నపాటి వర్షానికి వరద నీరు వస్తుందని తెలిసి కూడా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం పట్ల రూరల్ మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మధ్యాహ్నం తర్వాత ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు కాలినడకన వచ్చే ప్రయాణికులను సైతం అడ్డుకోవడంతో వారి ఇబ్బందులు వర్ణనాతీ తమయ్యాయి. రోడ్డు మరమ్మతులు జరుగుతున్నందున పాదచార్లను కూడా అనుమతించడం లేదని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణం కాల్వ ఒడ్డు మున్నేరు పాత వంతెనపై రాకపోకలు పునరుద్ధరించాలని అటువైపుగా వెళ్తున్న ప్రయాణికులు కోరుతున్నారు.

# ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు వామపక్షాల మద్దతు




**హనుమకొండ, జులై 04:** నెల 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించతలపెట్టిన సమ్మెకు వామపక్ష పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీఐ, సీపీఎం, న్యూడెమొక్రసీ, ఆర్ఎస్పీ పార్టీల జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి ఎనిమిది గంటల పని విధానాన్ని ఎత్తివేయడంతో పాటు కార్మికుల సమ్మె హక్కులను కాలరాసే విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చడం సరికాదని అన్నారు. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ప్రకటిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు కలిసి రావాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.సీపీఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..గత మూడున్నర దశాబ్దాలలో కేంద్రంలో పాలక వర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో దాడి చేస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీలకు పూర్తి మెజారిటీ లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్న బూర్జువా పార్టీల సహకారంతో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల అమలుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నేడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరించే నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిస్తూ అప్రజాస్వామికంగా తెచ్చిన 4 లేబర్ కోడ్ల రద్దుకై 2025 జూలై 9న కార్మికవర్గం మరో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధమైందని, ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరించే కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సమ్మెతో సహా పెద్దఎత్తున దేశవ్యాప్త ఉద్యమానికి10 కేంద్ర కార్మిక సంఘాలతో పాటు రాష్ట్ర కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు పిలుపునిచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సీపీఎం జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, ఎం. చుక్కయ్య, గొడుగు వెంకట్, న్యూడెమొక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, నున్నా అప్పారావు, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కౌడగాని శివాజీ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, ఏదునూరి వెంకట్రాజం, మాలోతు శంకర్ నాయక్, బొట్టు బిక్షపతి, గోకల రాజయ్య, మహేందర్, పసునూరి సునిల్ పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కేసులు



**కెరమెరి, జూలై 3 :** రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై కేసు లు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. కెరమెరి మండల కేంద్రంలో ని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్లు, గో దాంలు, తూకం యంత్రాలు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల ప ట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, యూరియా, డీఏపీ, ఇతర మందులు, విత్తనాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆదేశించారు.ప్రతిరోజూ స్టాకు వివరాలను సమర్పించాలని, జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా, డీఏపీ కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని, నకిలీ, నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు వెంకటి, తహసీల్దార్ భూమేశ్వర్, ఏవో యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష బీభత్సం 63 మంది మృతి

**హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్** ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. ఈ కారణంగా రాష్ట్రంలోని బియాస్ నది సహా ప్రధాన నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి.పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి. కార్లు కొట్టుకుపోయాయి. ఈ వర్షాలకు మండి జిల్లా తీవ్ర విధ్వంసానికి గురైంది. భారీ వర్షాలు, వరదలకు దాదాపు 400కుపైగా రోడ్లను అధికారులు మూసివేశారు. అనేక మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇక ఈ వర్షాల కారణంగా ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 63కి పెరిగింది. మరో 40 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. అనేక మంది గాయపడ్డారు. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలింపు



కొనసాగిస్తున్నాయి.మరోవైపు రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జులై 5న సిమ్లా, సోలన్, సిర్మౌర్, జులై 6న ఉనా, బిలాస్‌పూర్, హమీర్‌పూర్, కాంగ్రా, చంబా, మండి జిల్లాలకు వర్ష సూచన చేసింది. ఈ మేరకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది. ఏకాంత ప్రదేశాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇప్పటికే వర్షప్రభావం ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఐఎండీ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షితం ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

# 'దగ్గరికొస్తే దూకి చస్తా'.. అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసులకు నేరస్తుడి వార్నింగ్

**అహ్మదాబాద్** అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసులను ఓ నేరస్తుడు ముప్పుతిప్పలు పెట్టాడు. ఓ బిల్డింగులోని ఐదో అంతస్తులో ఉన్న తన ఫ్లాట్‌కు పోలీసులు రాగానే అతడు కిచెన్ బాల్కనీలో నుంచి బయట ఉన్న ఎడ్జ్‌పైకి దిగాడు. తలుపు బద్దలు కొట్టి ఫ్లాట్ లోపలికి వెళ్లిన పోలీసులకు అతడు వార్నింగ్ ఇచ్చాడు. తన దగ్గరికి వస్తే పైనుంచి కిందకు దూకి చస్తానని బెదిరించాడు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అభిషేక్ అలియాస్ సంజయ్ సింగ్ తోమర్ అలియాస్ షూటర్ అనే వ్యక్తి దాడులు, అల్లర్లు, అక్రమంగా ఆయుధాలు కలిగి ఉండటం లాంటి పలు కేసులలో వాంటెడ్ నేరగాడిగా ఉన్నాడు. ఈ క్రమంలో గురువారం అభిషేక్ అహ్మదాబాద్‌లోని ఓ భవనం ఐదో అంతస్తులోగల తన ఫ్లాట్‌లో ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. దాంతో పోలీసులు అరెస్ట్ చేసేందుకు ఆ ఫ్లాట్‌కు వెళ్లారు. అయితే పోలీసుల రాకను



పసిగట్టిన అభిషేక్ ఫ్లాట్ లోపలి నుంచి గడియపెట్టుకున్నాడు .పోలీసులు తలుపులు పగులగొట్టి లోపలికి వచ్చేలోగా కిచెన్ బాల్కనీలో నుంచి బయట ఉన్న ఎడ్జ్‌పైకి దిగాడు. బాల్కనీలోకి వచ్చిన పోలీసులు అతడిని పైకి రమ్మని ఎంత హెచ్చరించినా మాట వినలేదు. పైగా తన దగ్గరకు వస్తే కిందకు దూకి చస్తానని బెదిరించాడు. ఈ సందర్భంగా పోలీసులతో తనకు జరుగుతున్న వాగ్వాదాన్ని తన మొబైల్‌లో రికార్డు చేస్తూ సోషల్ మీడియాలో లైవ్ స్ట్రీమింగ్ పెట్టాడు. దాదాపు మూడు గంటలపాటు పోలీసులను ముప్పుతిప్పలు పెట్టాడు. అఖరికి అదనపు బలగాలను రప్పించి పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# కూతురిని చంపిన భారత సంతతి వైద్యురాలు.. నీటిలో మునిగినట్లు నమ్మించేందుకు యత్నం

**వాషింగ్టన్:** భారత సంతతి వైద్యురాలు నాలుగేళ్ల కూతురిని చంపింది. అయితే నీటిలో మునిగి మరణించినట్లు నమ్మించేందుకు ప్రయత్నించింది. పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో అసలు విషయం తెలియడంతో ఆ మహిళను అమెరికా పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక్లహోమాకు చెందిన 36 ఏళ్ల నేహా గుప్తా పిల్లల డాక్టర్. వైద్యుడైన భర్త సౌరభ్ నుంచి ఆమె విడిపోయింది. నాలుగేళ్ల కుమార్తె అరియా ప్రస్తుతం తల్లి వద్ద ఉంటున్నది. ఆ బాలిక కస్టడీ వివాదం కోర్టులో ఉన్నది.కాగా, జూన్ 27న కుమార్తె అరియాతో కలిసి నేహా గుప్తా ఫ్లోరిడాకు వెళ్లింది. తాత్కాలిక అద్దె ఇంట్లో ఆమె బస చేసింది. అయితే అక్కడి నీటి కొలనులో పడి అరియా మునిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు వెంటనే అక్కడకు చేరుకున్నారు. అచేతనంగా ఉన్న ఆ చిన్నారిని హాస్పిటల్‌కు తరలించారు. ఆ



బాలిక అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు.మరోవైపు ఆ రోజు రాత్రివేళ నిద్రలేచిన కుమార్తె అరియా ఇంటి బయటకు వెళ్లిందని, ప్రమాదవశాత్తు నీటి కొలనులో పడి మునిగి చనిపోయినట్లు నేహా గుప్తా పోలీసులకు తెలిపింది. అయితే ఆ చిన్నారి ఊపిరితిత్తుల్లో లేదా కడుపులో నీరు కనిపించలేదని, గొంతు నొక్కడం వల్ల ఊపిరాడక చనిపోయినట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో నిర్ధారణ అయ్యింది. దీంతో నేహా చెప్పింది అబద్ధమని పోలీసులు తేల్చారు. కుమార్తెను హత్య చేసిందన్న ఆరోపణలపై జూన్ 30న ఆమెను అరెస్ట్ చేశారు. ఫస్ట్ డిగ్రీ హత్యా అభియోగం మోపి దర్యాప్తు చేస్తున్నారు

# ఇన్‌స్టాలో తంత్ర విద్య స్కామ్

## 18 లక్షలు కోల్పోయిన ఎంబీఏ చదువుకున్న అమ్మాయి

**జైపూర్**: ఎంబీఏ చదువుకుని చెన్నై కంపెనీలో ఉద్యోగం చేస్తున్న ఓ మహిళను ముగ్గురు వ్యక్తులు ఇన్‌స్టాగ్రావ్ లో మోసం చేశారు. ఆ ముగ్గుర్నీ మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో పట్టుకున్నారు. మంచి భవిష్యత్తు కల్పిస్తామని, పెళ్లి జరిపిస్తామని చెప్పి ఆ వ్యక్తులు అమ్మాయిని మోసం చేశారు. శ్రీగంగానగర్ పోలీసులు ఆ మోసగాళ్లను అరెస్టు చేశారు. నిందితులను వాసుదేవ్ శాస్త్రి అలియాస్ మనీశ్ కుమార్, అంకిత్ అలియాస్ రుద్ర శర్మ, ప్రమోద్ భార్గవ అలియాస్ బిట్టుగా గుర్తించారు. నరేశ్ అలియాస్ నరేంద్ర ఆచార్య ఈ గ్యాంగ్‌కు మైస్టర్‌మైండ్‌గా వ్యవహరించాడు.సమస్యలను పరిష్కరిస్తామని, ప్రత్యేక పూజలు చేస్తామని, తంత్ర్య విద్యతో అన్ని సమస్యలను తీర్చుతామని ఆచార్య తన ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రచారం చేస్తుంటాడు. ఎంబీఏ చదువుకున్న 24 ఏళ్ల గరిమ జోషి నుంచి అతను డబ్బులు వసూల్ చేశాడు. సుమారు 18 లక్షల వరకు తన వద్ద నుంచి కాజేసినట్లు వసుదేవ్, గౌతం శాస్త్రి, నరేంద్ర ఆచార్య, మనీశ్‌పై గరిమ ఫిర్యాదు చేసింది. 2024 అక్టోబర్‌లో శ్రీగంగానగర్‌కు విజిట్ చేశానని, వసుదేవ్ రీల్ చూసి, మొబైల్‌లో మాట్లాడనని,



పెళ్లి గురించి, కెరీర్ గురించి చర్చినట్లు చెప్పింది. సమస్యలు తీర్చేందుకు పూజ చేయాలని సూచించాడని, అలాంటి సమస్యలను పరిష్కరించేందుకు తాను సిద్ధి సాధించినట్లు చెప్పాడని పేర్కొన్నది.2024, అక్టోబర్ 6వ తేదీన శాస్త్రి 60 వేల తీసుకున్నాడని, ఆ తర్వాత పూజ మధ్యలో వదిలేస్తే ఇంట్లో ఎవరైనా చస్తారని బెదిరించాడని చెప్పిందామె. గౌతమ్ శాస్త్రి, నరేంద్ర ఆచార్య, మనీశ్‌లతో ఫోన్‌లో మాట్లాడేలా చేశాడని, వేర్వేరు దిక్కుల్లో కూర్చుని పూజలు చేస్తామని వాళ్లు చెప్పినట్లు ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నది. ఆన్‌లైన్‌లో వేర్వేరు యూపీఐ ఐడీల ద్వారా ఆ ముగ్గురు సుమారు 15.48 లక్షలు దొచుకున్నారని జోషి తెలిపింది. 2025, ఫిబ్రవరి ఆరో తేదీ వరకు ఆ డబ్బులు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నది. కెరీర్ విషయంలో కానీ, పెళ్లి విషయంలో కానీ ఎటువంటి ఫలితం రాలేదని, అప్పుడు డబ్బులు వాపస్ ఇవ్వాలని అడిగినట్లు ఆమె చెప్పింది. దీంతో వాళ్లు బెదిరింపులకు పాల్పడినట్లు ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నది.ఇన్‌స్టాలో పరిచయమైన వ్యక్తులు ఫేక్ బాబాలు అని గరిమ తెలుసుకున్నది. క్లయింట్లను బెదిరిస్తూ డబ్బులు వసూల్ చేస్తున్నట్లు ఆరోపించింది. శ్రీగంగానగర్ పోలీసులకు ఆమె పోస్టు ద్వారా ఫిర్యాదు చేసింది. దాన్ని దర్యాప్తు చేపట్టారు. అనుమానిత వ్యక్తుల బ్యాంక్ అకౌంట్లలోకి డబ్బును డిపాజిట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆన్‌లైన్ ట్రాన్‌జాక్షన్స్ ద్వారా ధ్రువీకరించారు. గరిమ కేసు రిజిస్టర్ చేసిన విషయాన్ని తెలుసుకున్న ముగ్గురు పరారీ అయ్యారు.

# మరొకరితో వివాహేతర బంధం

**ఉత్తరప్రదేశ్** వివాహేతర బంధం రెండు నిండు ప్రాణాలు బలితీసుకుంది. భార్య మరొకరితో వివాహేతర బంధం పెట్టుకోవడాన్ని సహించలేక భర్త ఆమెను కత్తితో పొడిచి చంపాడు. భర్తకు మద్దతుగా వెళ్లిన అతడి స్నేహితుడిని గ్రామస్తులు కొట్టిచంపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని హత్రాస్ జిల్లా లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. హత్రాస్ జిల్లాకు చెందిన ఆదిత్య, గౌరి ఇద్దరు దంపతులు. మూడేళ్ల క్రితం వారి వివాహం జరిగింది. ఈ క్రమంలో బంధువుల్లో ఒకరితో ఆమె వివాహేతర బంధం పెట్టుకుంది. ఆ బంధం క్రమంగా బలపడటంతో గౌరి తన భర్తను వదిలేసి వెళ్లి.. సాహ్‌పా పోలీస్‌స్టేషన్ పరిధిలోని నగ్లాకాలీ గ్రామంలో ప్రియుడితో కాపురం పెట్టింది.భార్య వివాహేతర బంధాన్ని జీర్ణించుకోలేకపోయిన భర్త ఆదిత్య గత బుధవారం తన ముగ్గురు స్నేహితులతో కలిసి నగ్లాకాలీ గ్రామానికి వెళ్లాడు. ఈ సందర్భంగా భర్తభార్యల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అప్పటికే కోపంతో రగులుతున్న ఆదిత్య భార్య గౌరి గొడవకు



దిగడాన్ని సహించలేకపోయాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెను పొడిచి చంపాడు.దాంతో గ్రామస్తులు ఆదిత్య, అతడి స్నేహితులపై దాడి చేశారు. ఆ దాడిలో ఆదిత్య స్నేహితుల్లో ఒకరు తీవ్రంగా గాయపడ్డాడు. తలపై కర్రతో కొట్టడంతో తల పగిలింది. చికిత్స నిమిత్తం అతడిని అలీగఢ్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆదిత్యను అతడి ఇద్దరు స్నేహితులను అరెస్ట్ చేశారు.

# వడోదరలోని పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు

**గుజరాత్** రాష్ట్రంలోని వడోదరలోగల పలు పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులుఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా హర్ని ప్రాంతంలోని సిగ్నస్ స్కూల్ కు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. శుక్రవారం ఉదయం ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు.అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించింది. రంగంలోకి



దిగిన వడోదర పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాల ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. దాదాపు మూడు గంటల పాటూ సోదాలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనతో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కేవలం 12 రోజుల వ్యవధిలోనే బాంబు బెదిరింపులు రావడం నగరంలో ఇది మూడో ఘటన. అంతకు ముందు మరో రెండు పాఠశాలలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. వరుస బాంబు బెదిరింపుల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు సైబర్ దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అన్ని బెదిరింపు మెయిల్స్ ఉమర్ ఫరూఖ్ అనే పేరుతో పేర్కొన్నారు.

# పేద విద్యార్థులకు చేయూత

## అభినందనీయం : ఎంఈఓ ప్రభాకర్

**మధిర, జులై 04 :** పేద విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమని మధిర ఎంఈఓ వై.ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఆశాజ్యోతి ఫౌండేషన్ సౌజన్యంతో 100 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలను ఫౌండేషన్ సభ్యులు కోన లక్ష్మీ మోహన్‌రావు చేతుల మీద అందించడం జరిగింది. ఈ సందర్భంగా



ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. దాత కోన లక్ష్మీ మోహన్‌రావు మాట్లాడుతూ.. ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లు తెలిపారు. చిన్నారులంతా బాగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆర్.వీ.సత్యనారాయణ, మాధవరపు నాగేశ్వరరావు, కుడుముల వెంకట్రామిరెడ్డి, %ూూ్రా% చైర్మన్ బంక మాణిక్యమ్మ, మాజీ సర్పంచ్ మువ్వ వెంకయ్యబాబు, కళ్యాణపు రాజా, ఉపాధ్యాయులు ఎస్కే మదార్, జి.రామచంద్రారెడ్డి, ఆర్.బ్రహ్మారెడ్డి, వి.లక్ష్మీప్రసన్న, కె.సునీత, ఎండీ జమీర్, వి.లక్ష్మారెడ్డి పాల్గొన్నారు

# కాంగ్రెస్ సర్కార్ మాయమాటలతో మభ్యపెడుతున్నది: హరిప్రియ నాయక్

**బయ్యారం, జూలై 4 :** మాయమాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెడుతుందని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల్లో అమలు చేయాలని కోరుతూ బయ్యారం మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు బీఆర్‌ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం



తాసిల్దార్ కార్యాలయం ముందు గంటసేపు ధర్నా నిర్వహించి తహసిల్దార్ నాగరాజు గురించి పత్రం అందించారు.ఈ సందర్భంగా హరిప్రియ నాయక్, ఆంగోత్ బిందు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అమలు గాని హామీలతో మాయమాటలు చెప్పిన కాంగ్రెస్ నేడు అధికారంలోకి వచ్చాక ప్రజల హామీలను గాలికి వదిలేశారని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రగల్బాలు పలికి గ్రామంలో ఒక్కరిద్దరికి మాత్రమే ఇల్లు కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని.. కొన్నిచోట్ల అర్హులైన నిరుపేదలకు కూడా ఇండ్లు అందడం లేదని అన్నారు.మహిళలకు రూ.2500 ఇస్తామన్న హామీ, పెన్షన్ల పెంపు, ఎక్కడికి పోయాయని కాంగ్రెస్ నాయకులను వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, అందరికీ రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదని, యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కానీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పెద్దలు మాత్రం అంతా బాగుందని ప్రజల సంతోషంగా ఉన్నారు చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా ఉందని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలతో కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరారు. అమలు చేసేంతవరకు బీఆర్‌ఎస్ ఆందోళనలు నిర్వహిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# 'జై గుజరాత్' అంటూ ప్రసంగం ముగించిన ఏక్‌నాథ్ షిండే

**ముంబై:** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే మరోసారి సంచలనం రేపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రసంగం చివర్లో 'జై గుజరాత్' అని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శుక్రవారం పూణేలోని కోంధ్వాలో జైరాజ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభించారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ఈ సందర్భంగా మాట్లాడారు. అయితే ప్రసంగాన్ని ముగించే ముందు అమిత్



షా గౌరవార్థం షేర్-షాయారీ వినిపించవచ్చా అని సభికులను అడిగారు. అక్కడున్న వారు సానుకూలంగా స్పందించారు.కాగా, ప్రసంగం ముగించిన తర్వాత ఏక్‌నాథ్ షిండే సభికులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరన 'జై హింద్, జై మహారాష్ట్ర' అని అన్నారు. కొద్దిసేపు ఆగిన తర్వాత 'జై గుజరాత్' అని నినాదించారు. దీంతో ఆ కార్యక్రమానికి హాజరైన వారు ఆశ్చర్యపోయారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మెప్పు కోసం 'జై గుజరాత్' అని ఏక్‌నాథ్ షిండే అనడం చర్చకు దారి తీసింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కలవరపెడుతున్న ఉద్యోగరంగం !

ఐటి రంగం ఎంతగా ఊరిస్తుందో..అంతగా క్షోభ పెడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఐటి ఉద్యోగులకు ఉన్నపళంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారు. ఇటీవలల కాలంలో పెద్ద ఎత్తున ఉద్యోగాల నుంచి తొలగించేస్తున్నారు. స్కిల్ లేకపోవడం కన్నా..ఖర్చులు తగ్గించుకునే ఉద్దేశ్యంతో తొలగిస్తున్నారు. పేరు ప్రతిష్టలు ఉన్న కంపెనీలే ఇలా చేస్తున్నాయి. జీతం ఎక్కువగా ఉన్న ఉద్యోగులనే టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఉన్న ఉద్యోగం ఊడిపోవడంతో కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిజంగానే ఖర్చు తగ్గించుకునే పద్దతిలో వారిని పిలిచి జీతంలో కోతలు విధించి, వారిని కొనసాగించవచ్చు. కానీ ఆలా జరగడం లేదు. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. సమస్య కొండంతగా ఉంటే చర్యలు మాత్రం గోరంత అన్నచందంగా ఉన్నాయి. మరోవైపు ఐటి కంపెనీల్లో తీసివేతలు పెరుగుతున్న తీరు తీవ్రంగా కలవరపెడుతోంది. ఉద్యోగం పోయినా బతకవచ్చన్న ధీమా లేకుండా పోతోంది. దానికి ఏదైనా రంగంలో రాణించే బహుముఖ ప్రావీణ్యం ఉండడం లేదు. పనిచేసుకునే పరిస్థితులు కూడా లేకపోవడం చూస్తున్నాం. నిజానికి క్షేత్రస్థాయి లోనే విద్యారంగంలో మార్పులు రావాలి. విద్యార్థులు రాటుదేలేలా తర్ఫీదు ఇవ్వాలి. వారు ఎంచుకంటున్న ఆయా రంగాల్లో నిష్ణాతులను తయారు చేయాలి. అప్పుడే వారు ఏ పరిశ్రమలో అయినా, ఉపాధి రంగంలో అయినా రాణిస్తారు. విద్యావిధానంలో మార్పుల తోనే ఇది సాధ్యం. కేవలం బట్టీ చదువుల వల్ల విద్యార్థుల్లో నైపుణ్యాలు లోపిస్తున్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా మార్కెట్ విస్తరించాలి. ఉద్యోగమంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగమే కాదు.. ప్రైవేట్ రంగంలోనూ వారికి అవకాశాలు కల్పించాలి. అలాగే సొంతకాళ్ల మీద నిలబడేలా ఉపాధికి అవకాశాలను పెంచాలి. బ్యాంకులు ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ సాకారం కావాలంటే వ్యవసాయరంగం, అనుబంధ రంగాలు బలపడాలి. పారిశ్రామిక రంగం పురోగమించాలి. ఇవన్నీ కూడా ఓ క్రమద్దతిలో అభివృద్ది చేసుకుంటూ పోవాలి. ఎంతసేపు పెన్షన్లు పంచడం, కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం ఇదే అభివృద్ది కాదు. ప్రజలు తమకాళ్లమీద తాము నిలబడగలిగేలా వాతావరణం సృష్టించాలి. ఇది ప్రభుత్వాల బాధ్యత. యువత ఆకాంక్షల మేరకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వాల విధానాలు ఉండాలి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ రాష్ట్రంలో క్వాంటమ్ గురించి సిఎం చంద్రబాబు మాట్లాడుతున్నారు. తెలంగాణ సిఎం రేవంత్ స్కిల్ వర్సిటీ అంటున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే.. కొత్తగా పరిశ్రమలు వస్తాయి. తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తున్నారు. టిడిపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వంతో పోల్చినపుడు కొంత మెరుగుగా పనిచేస్తోంది. ఇప్పటికే తెలంగాణలో సిఎం సహా మంత్రులు అమెరికా తదితర దేశాలు చుట్టివచ్చారు. పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానాలు పలికారు. ఎపి మంత్రి లోకేశ్ దావోస్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఉన్న వనరులతో ఏం చేయవచ్చన్నది ముందుగా తేల్చుకోవాలి. సహజవనరులు ఉన్నాయి. సముద్రతీరం ఉంది. ఇవన్నీ కూడా ఉపాధికి పెద్ద అభివృద్ధి కేంద్రాలు. ఇరు రాష్ట్రాల సిఎంలు పారిశ్రామక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచారు. ప్రైవేట్ కంపెనీలు వేసే రోడ్లు, విమానాశ్రయాలు, చేసే విద్యుత్తు ఉత్పత్తి తదితర మౌలిక సౌకర్యాలు త్వరగా అందుబాటులోకి రావాలి. పన్నులు సరళీకరణ సాగాలి. చిన్నచిన్న పనులను పెంచాలి. కంపెనీలకు మేలు చేసేలా నిర్ణయాలు కాకుండా, ప్రజలకు మేలు చేసేలా విధానాలు ఉండాలి. ఎస్.ఇ.జెడ్ లలో వచ్చిన



కంపెనీలకు భూములు ఇచ్చి రైతులు ఆ కంపెనీల్లో కూలీలుగా మారుతున్నారు. పరిశ్రమల నిర్మాణ సమయంలో వచ్చే, పోయే లారీల్లో దింపుడు, ఎత్తుడు హమాలీలయ్యారు. గంగవరం పోర్టు, పోలవరం ప్రాజెక్ట్, ఫార్మాసిటీల లాంటి వాటికోసం, విశాఖ ఉక్కు కోసం భూములు త్యాగాలు చేసిన వారు రోడ్డున పడుతున్నారు. ఇలాంటి ఘోరాలు జరక్కుండా దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. తెలంగాణలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లాంటి వాటికి భూములు ఇచ్చిన రైతులు ఇవాళ దిక్కులేకుండా పోయారు. ఇలాంటి అభివృద్ధి ఎవరి కోసమన్నది కూడా ఆలోచన చేయాలి. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను కూడా గుర్తించని



కంపెనీలు వారిని కార్మికులుగా కూడా గుర్తించడంలేదు. ప్రభుత్వాలు ఏకపక్షంగా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నాయి. ప్రైవేట్ పరిశ్రమల్లో తనిఖీలను ఎత్తివేశారు. కార్మికుల భద్రతను గాలికొదిలేశారు. అంటే వెట్టి చాకిరీ చేయించుకునే వ్యవస్థను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోంది. సిగాచీ పరిశ్రమలో జరిగిన దారుణమే ఇందుకు నిదర్శనం. పరిశ్రమలను ప్రోత్సహించి, ఆరోగ్యకర వాతావరణంలో ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఆయా కంపెనీల్లో వేతనాలను కూడా నైపుణ్యాలకు తగినట్లుగా ఇవ్వటం లేదు. కార్మికులకు వేతనాలు పెంచుతాం, కార్మిక హక్కులను కాపాడతామని ప్రభుత్వాలు చెప్పటం లేదు. నిజానికి పరిశ్రమలు పెట్టేది ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచడానికే అని గుర్తించాలి. అలాగు భూము ల్లో బంగారం పండించేలా రైతులను ప్రోత్సహించాలి. వ్యవసాయ అనుబంధరంగాలను ప్రోత్సహించాలి. ఉద్యోగ,ఉపాధి రంగాలకు పెద్దపీట వేసినప్పుడే స్వయం సమృద్ధి సాధ్యం కాగలదు.

# దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి

**• తొలి ప్రయత్నంగా మహిళా అధ్యక్షురాలు • ముందువరసలో నిర్మలా సీతారామన్,వానతీ శ్రీనివాసన్**

**న్యూఢిల్లీ,జూలై4:** సంస్థాగత ఎన్నికల పక్రియను భారతీయ జనతా పార్టీ వేగంగా ముందుకు తీసుకుని వెళ్తున్న వేళ కొన్ని ఆసక్తికర అంశాలు తెరపైకి వస్తున్నాయి. ప్రధానంగా దక్షిణాదిలో పాగా వేయాలన్న బలమైన కోరికతో ఉంది. ఉత్తరాది పార్టీ అన్న ముద్రను తొలగించుకునే క్రమంలో వేస్తున్న అడుగులు ఇప్పుడు జాతీయ అధ్యక్ష పదవి విషయంలో ఆయరించే ప్రయత్నాలు మొదలయ్యాని తెలుస్తోంది. బిజెసి సాహసాలు చేయడంలోను, ప్రయోగాలు చేయడంలోనూ ముందుంటుంది. దీనితో ఏ పార్టీ పోటీపడలేదు. కాంగ్రెస్‌లో ఇందిర కుటుంబ వారసత్వమే కొనసాగుతుంది. ప్రాంతీయ పార్టీల్లో కూడా వారసత్వ రాజకీయాలే ఉంటాయి. ఈ వాసనలు లేకుండా మనగలుగుతున్న పార్టీ బిజెపి మాత్రమే. ఇందులో చేరిన సామాన్యులు కూడా అసామాన్యులుగా ఎదిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈసారి దక్షిణాది నుంచి పార్టీ అధ్యక్ష పదవిని ఎంచుకునే విషయాన్ని పరిశీలిస్తున్నట్లుగా ప్రచారం సాగుతోంది. అందులోనూ మహిళలయితే మంచిదనే భావనా ఉంది. దీనికితోడు ఉత్తర, దక్షిణ భారతాలు కలుపుతూ...భాషా పరంగా నైపుణ్యాలు ఉండేవారిని కూడా వెతుకుతున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే నిర్మలా సీతారామన పేరు తాజాగా తెరపైకి వచ్చింది. ఆమె హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడడమే గాకుండా కఠినంగా పరిశ్రమ చేయగలరు. ఇకపోతే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికను నిర్వహించాలంటే కనీసం 19 రాష్ట్రాల్లో బిజెపి సారథుల నియామకాలు పూర్తి కావాల్సి ఉంది. ఇప్పటివరకు 16 రాష్ట్రాల్లో



అధ్యక్షులను ఖరారు చేశారు. ఈ క్రమంలో ఇటీవలే అనేక రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోనూ అధ్యక్షుల ఎంపిక సాగింది. తెలంగాణకు రామచంద్రరావు, ఎపికి మాధవ్‌లు ఎంపికయ్యారు. వీరిద్దరూ పార్టీకి అంకితమై పనిచేస్తున్నవారే. ఇక్కడ కులాల కన్నా పార్టీకి అంకితమై ఉన్నవారినే గుర్తించారు. ఇలా అధ్యక్షుల ఎంపిక పూర్తయిన తర్వాత పార్టీ నిబంధనల ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈసారి భాజపా జాతీయ అధ్యక్ష పదవిని దక్షిణాదికి మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఊహాగానాలు వస్తున్నాయి. ఎందుకంటే దక్షిణాదిపై గురిపెట్టిన బిజెపి ఇలా చేయడంలో ఆశ్యర్యం లేదు. గతంలో వెంకయ్యనాయుడు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. తరవాత ఉపరాష్ట్రపతి కూడా అయ్యారు. జాతీయ అధ్యక్ష పదవి రేసులో పరధానంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శ్రీనివాసన్‌ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిద్దరూ తమిళనాడుకు చెందిన వారే కావడం గమనించాలి. అలాగే పార్టీలో మహిళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కూడా దక్షిణాది నుంచి మొట్టమొదటి మహిళా నాయకురాలిని ఎన్నుకునేం దుకు ఆలోచనలు చేస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో భాజపా అధ్యక్ష పదవి రేసులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మొదటి స్థానంలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. పార్టీలోని అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో ఆమె ఒకరు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంలో 2019లో తొలిసారి నిర్మలమ్మ ఆర్థికశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. ఆర్థికమంత్రిగా విమర్శలు వచ్చినా ఆమె దీటుగా జవాబిస్తున్నారు. ఓ రకంగా ఆమె మంచి వక్త కావడం కూడా కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా స్థానంలో ఆమె ఎంపిక సరైనదేనని అంటున్నారు. ఇకపోతే భాజపా జాతీయ మహిళా మోర్చా అధ్యక్షు రాలు, తమిళనాడు ఎమ్మెల్యే వానతీ శ్రీనివాసన్ 1993 నుంచి భాజపాలో కొనసాగుతున్నారు. ఆమె 2021 ఎన్నికల్లో.. నటుడు, మక్కల్ నీది మయ్యం వ్యవస్థాపకుడు అయిన కమల్ హాసన్‌ను ఓడించి కోయంబత్తూర్ (దక్షిణ) స్థానాన్ని గెలుచుకున్నారు. 2022లో భాజపా కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆమె కూడా ఈరేసులో ఉన్నారు. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇక్కడ పాగా వేసేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. అన్నామలైని తప్పించాలన్న డిమాండ్‌ను కూడా అంగీకరించింది. స్టాలిన్ ప్రభుత్వాన్ని సాగనంపే క్రమంలో ఈ ప్రయత్నాలు ఫలించవచ్చని అంటున్నారు. ఒకవేళ ఇదే జరిగితే ఇతర పార్టీలకు ఇది ఓ చెంపపెట్టు కాగలదు. అలాగే బిజెపి చేస్తున్న కసరత్తు కూడా ప్రజల్లో ప్రభావం చూపగలదని భావిస్తున్నారు.



# దలైలామా ఎంపిక.. భారత్‌కు పరీక్ష

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక భారత్‌కు దౌత్యపరమైన పరీక్షగా తయారైంది. వారసుడి ఎంపికకు తమ ఆమోద ముద్ర తప్పనిసరి అంటూ చైనా చేసిన డిమాండ్‌ను భారత్ తోసిపుచ్చింది. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం ఇప్పటి దలైలామాదే తప్ప మరెవరికీ లేదని భారత్ స్పష్టం చేసింది. దలైలామా బుధవారం తన వారసుడి ఎంపికపై కీలక ప్రకటన చేస్తూ తన పునర్జన్మ (రీ ఇంకార్నేషన్)కు గుర్తింపు ఇచ్చే ఏకైక హక్కు తమ అధికారిక గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టుకు మాత్రమే ఉందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాను హెచ్చరిస్తూ స్పష్టం చేశారు. కొత్త దలైలామాను ఎంపిక చేయడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను ఆయన వ్యతిరేకించారు. అయితే దలైలామా ప్రకటనకు వెంటనే చైనా స్పందించింది. దలైలామా వారసుడిని ఎంపిక చేయడానికి తమ సెంట్రల్ గవర్నమెంట్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిందేనని పేర్కొంది.ఈ పరిణామాల నేపథ్యంలో చైనా టిబెట్ మధ్య మరో కొత్త సంఘర్షణ మొదలవుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. దలైలామా పరంపరకు 600 ఏళ్ల చరిత్ర ఉంది. చైనా కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని వ్యవస్థ ఎంపిక కన్నా దలైలామాకే ఎంపిక అవకాశం కల్పించే నైతికతకు భారత్ మద్దతు ఇవ్వాల్సి ఉంది. భారత్ చైనా మధ్య టిబెట్ వివాదం సుమారు 70 ఏళ్లుగా నడుస్తోంది. 13వ శతాబ్ద కాలంనుంచి టిబెట్ తమ దేశంలో భాగంగానే ఉందని చైనా వాదిస్తోంది. 1950 అక్టోబరులో టిబెట్‌ను భారత్ (%×అఎఖు ఖఅఅవఇవం ఎఅఎవ%) ఆక్రమించుకోందని చైనా ఆరోపించడంతో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బ్రిటిష్ ప్రభుత్వం సలహాపై టిబెట్ అంశంపై దాదాపు చేతులెత్తేశారు. సైనిక సాయం లేకుండా టిబెట్‌కి ఎలాంటి ప్రయోజనం కలిగించాలన్నా నిర్ణయం తీసుకోవలసింది భారతేనని, టిబెట్ స్వతంత్రతకు గుర్తింపు అన్న ప్రసక్తే ఉండరాదని బ్రిటిష్ ప్రభుత్వం సూచించడంతో టిబెట్‌పై ఆధిపత్యాన్ని పరోక్షంగా చైనాకే నెహ్రూ విడిచిపెట్టారు.1950లో సామ్యవాద ముసుగులో టిబెట్ విషయంలో చైనాను భారత్ వెనకేసుకు వచ్చిందన్న వాదనలు కూడా ఉన్నాయి. అప్పటి నుంచి టిబెట్‌పై సర్వాధికారం తమదేనని చైనా విర్రవీగుతోంది. 13వ దలైలామా 1912లో టిబెట్‌ను స్వతంత్ర ప్రాంతంగా ప్రకటించినా, 40 ఏళ్ల తరువాత చైనా టిబెట్‌పై దాడి చేసింది. 14 వ దలైలామా ఎంపిక ప్రక్రియ ప్రారంభమైన సమయంలో ఈ దాడి జరిగింది. ఆ యుద్ధంలో టిబెట్ ఓడిపోయింది. 1951 లోనే తమ నియంత్రణలోకి టిబెట్‌ను చైనా తెచ్చుకుంది. 1954లో చైనాతో భారత్‌కు కుదిరిన ఒప్పందంలో టిబెట్‌ను చైనాలోని ప్రాంతంగా గుర్తిస్తూ అంగీకరించింది. చైనా వేధింపులు తట్టుకోలేక 1959లో టిబెట్ నుంచి భారత్‌కు దలైలామా శరణార్థిగా వచ్చారు. ఆయనకు ఆశ్రయం కల్పించడంలో అప్పటి ప్రధాని నెహ్రూ ఎంతో సాయపడ్డారు. వేలాది మంది అనుచరులైన టిబెటన్లతో కలిసి హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో స్థిర నివాసం ఏర్పర్చుకున్నారు.దలైలామాపై చైనా వేర్పాటువాది, తిరుగుబాటుదారుడు అనే ముద్రవేసింది. భారత్ చైనా మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో భారతదేశ టిబెట్ విధానంలో మార్పు వచ్చింది. భారత ప్రభుత్వంతో కలిసి దలైలామా చురుకుగా వ్యవహరించడం చైనాకు నచ్చడం లేదు. చైనా గత కొన్నేళ్లుగా తదుపరి దలైలామా ఎంపిక తమదేనని వాదిస్తోంది. టిబెట్‌ను పూర్తి స్వయం ప్రాతిపదిక ప్రావిన్స్‌గా 'జిజాంగ్' పేరుతో వ్యవహరిస్తోంది. బౌద్ధమత మఠాలను తన అధీనంలో ఉంచుకుంది. బౌద్ధ భిక్షువులైన లామాలపై తమ పెత్తనం సాగించడానికి కఠినమైన నిబంధనలను విధిస్తోంది. 'జిజాంగ్‌లో మానవ హక్కుల కొత్త యుగం' పేరుతో శ్వేతపత్రాన్ని ప్రకటించి టిబెట్‌లోని చట్టపరమైన, మతపరమైన వ్యవహారాలకు రక్షణగామార్గదర్శకాలను సూచించింది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం దలైలామా ఎంపికకు మద్దతు ఇచ్చే విషయంలో ఆచితూచి వ్యవహరించవలసి ఉంటుంది. తాము నియమించే దలైలామాకే చట్టపరమైన అధికారం ఉంటుందని చైనా వాదిస్తోంది.

# ప్రజాస్వామ్యంలో చర్చలకు తావు లేదా

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన దేశానికి ఒక గుర్తింపు, గౌరవం ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కావడంతో ప్రజల భాగస్వామ్యం ప్రతి దశలోను ఉంటుంది. ఏకపక్ష నిర్ణయాలు లేకుండా ప్రతిపణాల సలహాలు, సూచనలు పరిగణనలోనికి తీసుకొని ప్రజలను కూడా కలుపుకొనిపోయే ప్రజాస్వామ్య బద్ధమైన పాలన, ఒక సామరస్య సుహృద్భావ వాతావరణంలో జరుగుతూ ఉంటుంది. ప్రజాస్వామ్యంలో చర్చలు కీలక పాత్ర వహిస్తాయి. దేశంలో ఈ మే నెల



నాటికి మణిపూర్ మారణ హోమానికి రెండేళ్లు నిండింది. కుకీ మెయితీ జాతుల మధ్య వైరంగా పరిణమించిన రిజర్వేషన్ల సమస్యను అటు రాష్ట ప్రభుత్వం ఇటు కేంద్ర ప్రభుత్వం పరిష్కరించకపోగా, దాదాపు 300 మంది మరణించినా చేష్టలుడిగిన ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహించాయి. చర్చలు జరిపే ప్రయత్నం ఏమాత్రం చేయలేదు.చివరికి ముఖ్యమంత్రి బైరాన్ సింగ్ తప్పుకుంటే రాష్ట్రపతి పాలన విధించారు. ప్రధాన మంత్రి మాత్రం ఏనాడు మణిపూర్ గురించి పార్లమెంటులో మాట్లాడడానికి ఇష్టపడ లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ పోరాటం చేస్తున్న జాతులతో చర్చలు జరపడానికి ఇష్టపడలేదు.

# ట్రేడ్ యూనియన్ల నిర్వీర్యానికి కేంద్రం కుట్ర : సారయ్య

**రామవరం, జూలై 4 :** ట్రేడ్ యూనియన్లను నిర్వీర్యం చేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య అన్నారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఆర్ సి హెచ్ పిలో ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్‌ల నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు.ప్రైవేటీకరణ దిశగా సింగరేణిసింగరేణిలో ఒకప్పుడు ఒక లక్ష పదిహేను వేల మంది కార్మికులు పనిచేసే వారన్నారు. కానీ ప్రస్తుతం 32 వేల మంది కార్మికులు మాత్రమే పని చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులను క్రమం క్రమంగా తగ్గించుకుంటూ, సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్తుందన్నారు. ఒకప్పుడు 52 అండర్ గ్రౌండ్ మైన్స్, 14 ఓపెన్ కాస్ట్ లు ఉండేవని, కానీ ఇప్పుడు 22 అండర్ గ్రౌండ్ మైన్స్, 8 ఓపెన్ కాస్ట్ లు మాత్రమే ఉన్నట్లు చెప్పారు. మిగిలిన మైన్స్ అన్నిటిని ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పేరుతో




వాళ్లకి చాలిచాలని జీతాలు ఇస్తూ రోజుకు రూ.500 జీతం ఇస్తున్నారని, కాంట్రాక్ట్ కార్మికులను 12 గంటలు పని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్నట్లు దుయ్యబట్టారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పరిస్థితి చూస్తే వారిని ప్యాకేజీల పేరుతో ఉద్యోగాల్లోకి తీసుకుంటారు. 12 గంటలు, 15 గంటలు పనిచేయించుకుంటారు. కానీ వారి హక్కుల కోసం అడుగుదాం అంటే వాళ్లకి ట్రేడ్ యూనియన్స్ లేవు. ఒకవేళ అలా ప్రశ్నిస్తే వారికి ఉద్యోగ భద్రత ఉండదు. ఉద్యోగం ఉంటుందో లేదో తెలియని పరిస్థితి. ఇప్పుడు అదే విధానాన్ని కేంద్రం అన్ని అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.కేంద్రానికి కార్మిక శక్తి తెలిసేలకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెతో కార్మిక శక్తి ఏంటో కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచ్ సహాయ కార్యదర్శి జె.గట్టయ్య, ఐఎన్‌టీయూసీ పీవీకే పిట్ కార్యదర్శి చిలక రాజయ్య, సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, పిట్ కార్యదర్శులు మధుకృష్ణ, కమల్, సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఎస్.నాగేశ్వరరావు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు, రాజలపూడి సాంబమర్తి, సురేందర్, మురళి, శేషగిరిరావు పాల్గొన్నారు.

# చెల్లని రూపాయిగా మిగిలిపోయిన చేవెళ్ల డిక్లరేషన్ : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. చెల్లని రూపాయిగా చేవెళ్ల డిక్లరేషన్ మిగిలిపోయిందని తీవ్రంగా విమర్శించారు. మల్లిఖార్జున ఖర్గే గారూ, మీ 2023 చేవెళ్ల డిక్లరేషన్ గుర్తుందా? కేవలం చెల్లని రూపాయిగా మిగిలిపోయిన ఈ మాయదారి డిక్లరేషన్ గురించి ఈ రోజు ఎల్బీ స్టేడియంలో మీరు మాట్లాడతారని ఆశిస్తున్నాను అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.నాడు కాంగ్రెస్ అందరికీ ఆమోదయోగ్యంగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పారు. కానీ నేడు రిజర్వేషన్లు పెంచామని చెప్పి, మాదిగ ఉపకులాలను, మాల ఉపకులాలను నిలువునా మోసం చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2 నియామకాల్లో వర్గీకరణ అమలు చేయకుండా అన్ని ఉపకులాలకు అన్యాయం చేసిన పార్టీ మీ కాంగ్రెస్. కావాలంటే రేవంత్ రెడ్డిని అడగండి అని ఖర్గేకు ఆర్ఎస్పీ సూచించారుకేసీఆర్ 10 లక్షలు ఇచ్చే దళిత బంధు కన్నా బాగా 2 లక్షలు పెంచి, రూ. 12 లక్షలతో అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది. అధికారంలోకి వచ్చాక రెండు సార్లు వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టింది మీ కాంగ్రెస్ పార్టీ. ఈ పథకం కింద నేటికీ ఒక్క లబ్ధిదారుడిని కూడా ఎంపిక చేయలేకపోయారు, ఎందుకు? కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్, అన్ని కాంట్రాక్టుల్లో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నాడు హామీ ఇచ్చారు. ప్రైవేట్ విద్యా సంస్థలు, ప్రైవేట్ కంపెనీల్లో కూడా రిజర్వేషన్లు కల్పిస్తామని మీరు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక్క కాంట్రాక్టు అయినా ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చారా? కనీసం కొడంగల్-నారాయణపేట పథకంలో కూడా ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్ల జాడ లేదు! ఈ వివరాలు కూడా మీరు ఈ రోజు వెల్లడించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీలకు ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణానికి రూ. 6 లక్షల ఆర్థిక సాయం, ఐదేండ్లలో అర్హులైన వారందరికీ




ఇస్తామన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఎంత మంది ఎస్సీ, ఎస్టీలకు ఇంటి స్థలం ఇప్పించారు? ఎన్ని ఎకరాల స్థలం ఇప్పటి వరకు పంచారు? తెలంగాణ లో ఎస్సీ ఎస్టీల భూములు తిరిగి అసైనీలకు అన్ని హక్కులతో పునరుద్ధరిస్తామన్నారు. ఇంతవరకు ఒక్క ఎకరం కూడా ఇవ్వలేదు? ఈ మోసం చాలదన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్లలో పేదల భూములు ఎందుకు లాక్కున్నది? అడవిని నమ్ముకుని పోడు చేసుకుని బతికే ఆదివాసుల భూములు ఎందుకు లాక్కుంటుంది? కాంగ్రెస్ పార్టీ అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, అర్హులైన వారందరికీ పోడు పట్టాలు ఇస్తామంది.ఇప్పటి వరకు ఒక్క గుంట పోడు భూమికి అయినా పట్టా ఇచ్చారా? ఒక్క ఆదివాసి కుటుంబానికైనా పట్టా పాస్ బుక్ ఇచ్చారా? ఇవ్వలేదు. టైగర్ కారిడార్ పేరుతో అటవీ హక్కుల చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 49 తీసుకొచ్చి ఉల్లంఘించడం లేదా? ప్రతి గూడెం, తండా పంచాయతీలకు ఏటా 25 లక్షలు కేటాయిస్తామన్నారు. ఎన్ని గూడాలకు, తండాలకు రెండేళ్ల కాలంలో 25 లక్షలు అందించారు? అసలు గ్రామ పంచాయితీ ఎన్నికలు కూడా జరపకుండా తండాలు,గూడాలను అభివృద్ధికి దూరంగా నెట్టేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? దీని మీద వివరణ ఇవ్వండి అని ఆర్ఎస్పీ అడిగారు.మాల, మాదిగ, ఇతర ఉపకులాలకు మొత్తం 3 కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఏడాదికి ఒక్కో కార్పోరేషన్‌కు 750 కోట్ల నిధులు మంజూరు చేస్తామన్నారు. రెండేళ్లలో 3 కార్పోరేషన్లకు కలిపి రూ. 4500 కోట్లు రావాలి. ఏవి? ఎందుకు ఇవ్వలేదు? కార్పోరేషన్ల ఏర్పాటు ఎందుకు చేయలేదు? తుకారాం ఆదివాసీ కార్పోరేషన్, సేవాలాల్ లంబాడా, ఎరుకల కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఒక్కో కార్పోరేషన్‌కు ఏటా 500 కోట్లు ఇస్తామన్న ప్రభుత్వం. రెండేళ్లలో 3000 కోట్లు మంజూరు చేయాలి. చేశారా? కనీసం కార్పోరేషన్లు ఏర్పాటు చేశారా? ఎస్టీల అభివృద్ధి పట్ల మీ రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉందా? అని ఆర్ఎస్పీ నిలదీశారు.నల్గొండ, మహబూబాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్, నిజామాబాద్‌లో 5 కొత్తగా ఐటిడిఎలు ఏర్పాటు చేసి, మొత్తం 9 ఐటిడిఏల్లో సూపర్ స్పెషాలిటీ దవాఖానలు ఏర్పాటు చేస్తామన్నారు. ఏమీ చేయలేక పోయారు? విద్యా జ్యోతి పథకం కిందఎస్సీ ఎస్టీ విద్యార్థులు 10 పాసైతే 10 వేలు, ఇంటర్ పాసైతే 15 వేలు, డిగ్రీ పాసైతే 25 వేలు, పీజీ పాసైతే లక్ష రూపాయలుఎంఫిల్, పిహెచ్‌డీ పూర్తి చేస్తే 5 లక్షలు ఇస్తామన్నారు. కనీసం 10 రూపాయలు అయినా ఇవ్వలేక పోయారు ? ఎందుకని?? అని ప్రశ్నించారు.

# గాంధీభవన్‌కు కేడర్ అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, జులై 4:** గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పీఏసీ సమావేశం కొనసాగుతోంది. ఏఐసీసీ చీఫ్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అగ్రనేతలు గాంధీ భవన్‌లో ఉండటంతో వారిని కలిసేందుకు కేడర్ క్యూ కట్టింది. ఈ క్రమంలో కేడర్ లోపలికి రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. అడ్డుకున్న వారిలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి స్టాఫ్ ఉన్నారు. దీంతో ఆమె స్వయంగా పోలీసుల వద్దకు వచ్చి స్టాఫ్‌ను లోపలికి తీసుకెళ్లారు. క్రమంలో పోలీసుల తీరుపై రాజ్యసభ సభ్యురాలు అసంతృప్తి వ్యక్తం చేశారు. తమకంటే పోలీసుల హడావుడి ఎక్కువైందంటూ రేణుకా చౌదరి మండిపడ్డారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అసహనం వ్యక్తం చేశారు. తమను ఆపుతారా అంటూ పోలీసులపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోవైపు పీఏసీ సమావేశంలో పార్టీ నేతలకు ఖర్గే దిశానిర్దేశం చేశారు. సమావేశం మొదలైన వెంటనే పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాద



ఘటనలో చనిపోయిన మృతులకు సంతాపం తెలుపుతూ పీఏసీ సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఆపై ఎజెండా ప్రకారం పీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి ఎంత మేరకు తీసుకెళ్లారనే దానిపై చర్చించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీలోకి చేరికలను ప్రోత్సహించాలని మల్లికార్జున ఖర్గే తెలిపారు. రాష్ట్రంలో జై భీమ్ జై బాపు జై సంవిధాన్ వంటి కార్యక్రమాలు ఎలా కొనసాగుతున్నాయనే దానిపై రిపోర్టును పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమావేశంలో చదివి వినిపించారు. గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయాలు, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ జరిగింది. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అంశంపై కూడా పీఏసీలో చర్చ జరిగింది.

# సిగాచి ఘటన.. మరొకరు మృతి. ప్రమాద స్థలికి హైలెవల్ కమిటీ

**సంగారెడ్డి, జులై 4:** పాశమైలారంలోని సిగాచి ప్రమాద ఘటనా స్థలికిసీఎస్ నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ చేరుకుంది. ప్రమాద స్థలిని హైలెవల్ కమిటీ సభ్యులు పరిశీలించారు. కమిటీకి చైర్మన్‌గా సీఎస్ రామకృష్ణ రావు, సభ్యులుగా రెవెన్యూ, ఇండస్ట్రీ చీఫ్ సెక్రటరీలతో పాటు కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఫైర్ డీజీ, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఉన్నారు. ఘటనా స్థలిని పరిశీలించిన తర్వాత బాధిత కుటుంబాలతో కమిటీ మాట్లాడనుంది. సిగాచి యాజమాన్యంతో కూడా మాట్లాడి వివరాలను సేకరించనుంది. ఇక నిన్న ప్రమాద స్థలిని నిపుణుల కమిటీ పరిశీలించిన విషయం తెలిసిందే. సుమారు మూడు నాలుగు గంటల పాటు నిపుణుల కమిటీ విచారించింది. టెక్నికల్ అంశాలపై నిపుణుల కమిటీ నెలరోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది.39కి మృతుల సంఖ్యమరోవైపు ఈ ప్రమాద ఘటనలో మరొకరు మృతి చెందారు. దీంతో సిగాచి ఘటనలో మృతుల సంఖ్య 39కి చేరింది. సిగాచి పరిశ్రమలో తీవ్రంగా గాయపడి ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భీమ్ రావు అనే వ్యక్తి ఈరోజు (శుక్రవారం) మృతి చెందినట్లు వైద్యులు



తెలిపారు. భీరామ్ స్వస్థలం మహారాష్ట్ర. పోస్టుమార్టం అనంతరం భీమ్ రావు మృతదేహాన్ని స్వస్థలానికి పంపించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రమాద స్థలిలో ఐదవ రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటనపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదం నుంచి 61 మంది సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. ఈ దుర్ఘటనలో 38 మంది మృతి చెందారని.. అందులో ఇప్పటి వరకు 31 మృతదేహాలను గుర్తించామని వెల్లడించారు. ఇంకా 7 మృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు. ఆస్పత్రి నుంచి ఇప్పటి వరకు 12 మంది డిశ్చార్జ్ అయ్యారని.. ప్రస్తుతం ఆస్పత్రులలో 23 మంది చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అలాగే ఇంకా 9 మంది ఆచూకీ లభించలేదని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రకటించారు. వీరి కోసం ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది.సిగాచి పరిశ్రమ వద్ద బాధితుల ఆందోళన కొనసాగుతోంది. ఐదు రోజులు గడిచినప్పటికీ తమ వారి ఆచూకీ తెలియడం లేదంటూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారితో పాటు ఏపీ రాష్ట్రంలోని శ్రీకాకుళంకు చెందిన ఓ కుటుంబం కూడా నిరీక్షిస్తోంది.

## ఈ నెల 31 వరకు ములుగు జిల్లాలో పోలీస్ యాక్ట్

**ములుగు:** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఇవాల్టి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు ములుగు జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ డాక్టర్ శబరీశ్ తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు.బంద్‌ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ డాక్టర్ శబరీశ్ హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల సహకారం అందించాలని కోరారు



# పదిలో అత్యధిక మార్కుల సాధనకు విద్యార్థులు కష్టపడాలి

**మరికల్ :** గురుకుల పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులు అత్యధిక మార్కుల సాధనకు కృషి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మరికల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కోటకొండ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత విద్యాభ్యాసానికి పదోతరగతి తొలిమెట్టని పేర్కొన్నారు. 600 మార్కులకు గాను 600 మార్కులు సాధించేందుకు కష్టపడాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ శ్రీలతతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను, వారికి సరిపడే తరగతి గదులు, మరుగుదొడ్ల వివరాలను ఆరా తీశారు. ప్రైవేట్ భవనం కావడంతో సరిపడ భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. భవన యజమానితో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని ఆదేశించారు.ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు అందిస్తామని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వంటసామాగ్రి, వంటగది ని, సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు. కాంపౌండ్ వాల్ ఎత్తు ఎత్తు తక్కువగా ఉండటం వల్ల కొంత సమస్య ఉందని తెలిపారు. కిచెన్ గార్డెన్, ఇంటర్ తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రామకోటి, ఆర్ఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులకు వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**నిడమనూరు, జులై 04 :** విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే, మైనారిటీ గురుకుల పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, సరుకుల నిల్వ రికార్డులు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, పరుపుల ఏర్పాటు వంటి అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.వసతి గృహం వంట గది, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు బస చేసే గదుల్లో ఫ్యాన్లు వంటి సౌకర్యాల కల్పనలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, ప్రిన్సిపాళ్లు కె.రాజశేఖర్, వెంకట్‌రెడ్డి, గిర్ధావర్ సందీప్ ఉన్నారు.



# దట్టీలు సమర్పించిన సీపీ సీవీ ఆనంద్

**చార్మినార్, జూలై 4 :** షియా ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే మొహర్రం సంతాప దినోత్సవాలు ప్రశాంతంగా కొనసాగడానికి తగిన చర్యలు తీసుకున్నామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. మొహర్రం సంతాప వేడుకల్లో భాగంగా శుక్రవారం యాకుత్‌పురలోని బిబికా అలాంలో ప్రతిష్టించిన ఆలంలకు సీపీ దక్షిణ మండల డీసీపీ స్నేహ మెహ్రాతో కలిసి దట్టీలు సమర్పించారు. అనంతరం సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ..ఇరు వర్గాల వేడుకలు వెనువెంటనే వస్తున్నాయని, పర్వదిన నిర్వహణ కోసం క్షేత్ర స్థాయిలో ఇప్పటికే కసరత్తు నిర్వహించామని తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా కొనసాగడానికి తగిన సిబ్బందిని ఇతర ప్రాంతాల నుండి రప్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ జావీద్‌తోపాటు మీర్ చౌక్ ఏసీపీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



# కాపుగల్లు పంచాయతీ కార్మికులకు బియ్యం పంపిణీ

**కోదాడ రూరల్, జులై 04 :** పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం గల నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదు. దీంతో వారి కుటుంబాలు గడవడమే కష్టతరంగా మారింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కోదాడ రూరల్ మండలం కాపుగల్లు గ్రామ నాయకుడు దొంతగాని అప్పారావు శుక్రవారం 10 మంది పంచాయతీ కార్మికులకు 25 కేజీల చొప్పున బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. అదే విధంగా గ్రామంలో వీధి దీపాలు వెలగక పోవడం తెలుసుకుని రూ.లక్ష విలువ గల 100 ఎల్ఈడీ బల్బులను అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వెంకటనారాయణ దాతను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కటికాల సతీశ్, ఓర్సు గోపి, ఏసుపాదం, గ్రామ పెద్దలు, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మహా న్యూస్ చానల్ కార్యాలయం పై దాడిని ఖండించిన జైభీమ్ రావు భారత్ పార్టీ రామప్ప నాయక్

**అనంతపురం :**అనంతపురం జిల్లాలోని జైభీమ్ రావ్ భారత్ పార్టీ కార్యాలయంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ మాట్లాడుతూ.హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు,మీడియాకు ప్రత్యేక స్థానం ఉందని ఏదైనా వ్యతిరేక వార్తలు మీడియాలో వచ్చే కథనాలపై అభ్యంతరాలు ఉంటే వాటిని సంబంధిత వ్యక్తులు మీడియా ద్వారా ఖండించాలన్నారు. లేదా న్యాయస్థానం ద్వారా చట్ట ప్రకారం లీగల్ గా ప్రొసీడ్ కావచ్చని ఇలా దాడులకు పాల్పడడం సమంజసం కాదని ఆయన అన్నారు ఈ దాడిని ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అందుకు కారకులైన వారిపై ప్రభుత్వం చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుద

# జల్లిపల్లి గ్రామంలో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీసేవ జైభీమ్ రావ్ భారత్ పార్టీ



**అనంతపురం :**ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ రామప్ప నాయక్ జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జల్లిపల్లి గ్రామంలో పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జల్లిపల్లి గ్రామస్తులు జై భీమ్రావు భారత్ పార్టీకి అభినందనలు తెలిపారు ప్రజాసంఘ నాయకులుప్రజా సేవే లక్ష్యంగా జడ శ్రవణ్ కుమార్ ఆదేశాలతో ముందుకు వెళ్తున్నాం అన్న రామప్ప నాయక్లికూడేరు మండలం జల్లిపల్లి గ్రామపంచాయతీ నందు ఎంపీ యు పిఎస్ పాఠశాల లోచదువుతున్న 80 మంది పేద విద్యార్థులకు జైభీమ్ రావ్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రామప్ప నాయక్ శు క్రవారం నోట పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం వ్యాప్తంగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు జడ శ్రవణ్ కుమార్ ఆదేశాలతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుగతంలో జైభీమ్ రావ్ పార్టీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల పిల్లలకు నోటు పుస్తకాలు, వృద్ధులకు చీరలు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమాలు చూసి పలు గ్రామస్తులు ప్రజా సంఘ నాయకులు జైభీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కు ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ రామప్ప నాయక్ అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాప్తాడు నారాయణ తదితరులు పాల్గొన్నారు

# అల్లూరి సీతారామరాజు అంటే వ్యక్తి కాదు సమూహ శక్తి, సంగ్రామ భేరి ఎమ్మెల్యే కలెక్టర్





**అనంతపురం :**అల్లూరి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలెక్టరేట్ లో ఘనంగా మన్యం వీరుడు అల్లూరి జయంతి వేడుకలుహాజరైన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ జాయింట్ కలెక్టర్ ఎంపీ అంబికా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్అల్లూరి సీతారామరాజు అనే పేరుతెల్లవారినిగడగడలాడించిందిఅల్లూరి పేరు చెబితే మన్యం పులకిస్తుందని ఉప్పొంగే ఆవేశానికి ప్రతీక అల్లూరిస్వరాజ్యం కోసం తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరనిఉత్తర భారతానికి ధీటుగా తెలుగు రాష్ట్రంలో ఉద్యమ జ్వాల రగిలించిన యోధుడుఅలాంటి మహానీయున్ని స్మరించుకుంటే.గర్వం ఉప్పొంగుతుంది ఆయన స్ఫూర్తితోనే ఎస్సీ, ఎస్టీలకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందిఎంపీ నిధుల్లో 25లక్షల విధిగా వారికి ఖర్చు పెట్టేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందిబుక్కరాయసముద్రంలో 4కోట్లతో గురుకుల పాఠశాల నిర్మించాం మున్సిపాల్టీలో 7శాతం రిజర్వేషన్లు కావాలని అడిగారువచ్చే కౌన్సిల్ సమావేశంలో దీనిపై చర్చించి ఆమెదిస్తమని గురుకుల పాఠశాలల్లో సీట్లు పెంచాలని అడిగారు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సీట్లు పెంచేలా చేస్తాం.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# వకీల్ సాబ్ శాఖలో వసూళ్ల పర్వం




**అనంతపురం :** శింగనమల నియోజకవర్గం, బుక్కరాయ సముద్రం:రెడ్డి పల్లి ఉపాధి లో అవినీతి ఉప్పెనవారానికి పక్కాగా ఓ లెక్క.మంచి ప్రభుత్వం లో.చెడు మార్గం.ఒక్కొక్కరి వద్ద 200వసూల్. మేట్లా ద్వారా సుతిమెత్తగా దందా. గంపలేదు,గడ్డ పారఅసలేలేదు, ఖాళీగా కూర్చుంటేనే కూలి . వస్తోంది అవినీతి పెత్తనం అంత స్థానిక నాయకులే..ఉపాధి హామీ పథకంలో దొంగలు పడ్డారా.లక్షలకు లక్షలు చేతులు మారుతున్న నిద్రపోతున్న ప్రభుత్వ యంత్రాంగం.ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ నెలసరి ఆదాయం లక్షల్లో.ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం కోసం శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగా పోటా.పోటీ.శింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం రెడ్డిపల్లి ఉపాధి హామీ పథకంలో లక్షలు వసూళ్లు.ఉపాధి హామీ పథకంలో సంచలన విషయాలు వెలుగులోకి.

# చింతలపూడి పోలీస్ ఎక్సైజ్ శాఖ వారు నాటు సారా స్థావరాలపై ఉక్కు పాదం



**ఏలూరు జిల్లా చింతలపూడి** :ఏలూరు జిల్లాచింతల పూడి సీఐ క్రాంతి కుమార్, ఎస్.ఐ సతీష్ కుమార్ సిబ్బందితో కలిసి చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారా తయారీ మరియు అక్రమ విక్రయాలపై శు క్రవారం కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తెల్లవారుజామున భారీ స్థాయిలో కార్డన్ సెర్చ్ ను సుమారు 460 ఇళ్లలలో పోలీసు అధికారులు తనిఖీల నిర్వహించారు. ఎటువంటి సమాచారం ఉన్న డయల్ 112 కి, సిఐ నెంబర్ 9440796675 కి సమాచారం ఇవ్వాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ అసాంఘీక శక్తుల నిర్మూలన అసాంఘీక కార్యకలాపాలకు అవకాశం లేదు. అక్రమ చట్టాలను అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటాం అని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ ఆవులయ్య, చింతలపూడి ఎక్సైజ్ సీఐ అశోక్, ఎక్సైజ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ‘జీతం’ మాత్రమే ‘జీవితం’ అవుతుందా

**(05 జూలై “జాతీయ వర్క్‌హాలిక్స్ (అధిక సమయం పని చేసే వారి) దినం” సందర్భంగా)**

కొందరు వృత్తి సంబంధ పనుల్లో తనమునకలై, తమ వ్యక్తిగత పనులనే కాదు తమ కుటుంబాలను కూడా నిర్లక్ష్యం చేస్తూ అనేక ఇతర సమస్యలను ఎదుర్కొంటారు. ఇలాంటి అతిగా పని చేసే వారిని మనం సాధారణంగా పని రాక్షసులుగా పిలుస్తాం. అధిక సమయం వృత్తి లేదా ఉద్యోగ ఉపాధులకే కేటాయిస్తూ, తమను తాము మరిచిపోయి పలు అనారోగ్య సమస్యలకు కూడా లోనవుతున్నారు. వీరిని ‘వర్క్‌హాలిక్స్’ అని పిలవడం పరిపాటిగా మారింది. ‘వర్క్’, ‘ఆల్కహాల్’ అను పదాల కలయికతో ఏర్పడిన ‘వర్క్‌హాలిక్స్’ గుణం కలిగి ఉన్న వ్యక్తులు వృత్తి ఉద్యోగ ఉపాధుల పనిల్లో మాత్రమే మునిగిపోయి తనను తాను మరిచి పోయి, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసి, తమ వ్యక్తిగత జీవితాలకు సహితం దూరమై తమ తమ జీవితాలను దుర్భరంగా మార్చుకుంటూ, అనారోగ్యాల బారిన పడడం చూస్తున్నాం. వృత్తికి సంబంధించిన పనులను చేయాలి కాని వ్యక్తిగత జీవితానికి, కుటుంబ సభ్యులకు కూడా తగిన సమయం కూడా కేటాయిస్తూ సమతుల్యతలను సాధించడమే అసలైన జీవన మాధుర్యమని తెలుసుకోవాలి.

**జాతీయ వర్క్‌హాలిక్స్ దినం:**

పనికి అనవసర అధిక సమయాలను కేటాయించడం, పని గంటలను మరిచి పనిలో మునిగి పోవడం లాంటి గుణాలు తమ జీవితాలను దుఃఖముతో చేస్తాయని అవగాహన పర్చడానికి ప్రతి ఏట 05 జూలైన ప్రపంచ దేశాలు “జాతీయ వర్క్‌హాలిక్స్ దినం” లేదా “జాతీయ అతిగా పని చేసే వారి దినం”గా పాటిస్తారు. ఇలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తులు తమకు కేటాయించిన సమయంలో మాత్రమే పని చేస్తూ, వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలకు తగు సమయాన్ని కేటాయిస్తూ జీవితంలో పనికి, ఇతర అంశాలకు సమతుల్యత సాధిస్తూ, సంతోష ఆరోగ్యకర జీవితాలను గడపడానికి ప్రయత్నాలు మొదలు పెట్టాలి. మన పనులను ప్రాధాన్యతాక్రమంలో నిర్ణయించుకొని అన్నింటికీ తగిన సమయం కేటాయించాలి. మనం వృత్తి పనులు చేయడానికి మాత్రమే కాదని గమనించాలి.

**ఓవర్ టైమ్ పనిలోనే మునిగితే జరిగే అనర్థాలు:**

మనకంటూ ఒక వ్యక్తిగత జీవితం ఉంది. మనకు కూడా అభిరుచులు ఉంటాయి.మనకు కూడా అందరితో కలిసి ఆనందంగా జీవించాలని ఉంటుంది. అభిరుచులను తీర్చుకోవాలని ఉంటుంది. మన కుటుంబాన్ని, సంతానాన్ని ఉన్నత స్థాయికి చేర్చాలని కూడా ఉంటుంది. జీవనోపాధికి ఏదో ఒక వృత్తిని ఎంచుకుంటాం.దాని నుంచి లభించే జీతంతో మనదైన జీవితాలను గడుపుతాం. జీతం మాత్రమే జీవితం కాదని తెలుసుకోవాలి. వృత్తి పనుల్లో అధిక సమయం కేటాయించడం ఉత్తమం కాదు. మనకు కేటాయించిన దాదాపు 8 గంటల సమయంలో మాత్రమే ఏకాగ్రతతో పని చేయాలి, ఉత్తమ ఫలితాలను సాధించాలి. అధిక సమయం పని చేస్తే ఏకాగ్రత లోపించి తక్కువ ఫలితాలు లేదా ఎక్కువ తప్పులు జరుగుతాయి. దీనితో మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిద్రలేమి, అలసట, తలనొప్పి లాంటివి ఆవహిస్తాయి. అనారోగ్యం మనల్ని ఆక్రమిస్తుంది. ఓవర్ వర్క్ మనశ్శాంతిని హరిస్తుంది. సంస్థలో చెడ్డ పేరు తెస్తుంది.మనం వృత్తిలో పని గంటలను పాటిద్దాం. సహచర ఉద్యోగులతో సరదాగా కలిసి పని చేద్దాం, పనితో ఏకాగ్రతను పెంచుకుంటూ సాఫల్యత సాదిద్దాం. సమయానుకూలంగా కుటుంబంతో కలిసి వినోదాలు, విందులు, యాత్రలకు ప్రణాళికలు వేద్దాం. జీవితాన్ని సమతుల్యతతో సంతోషాలు నిండిన మహాభాగ్యంగా మలుచుకుందాం. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని తెలుసుకుందాం. ఆరోగ్యానికి కొంత సమయాన్ని పెట్టుబడిగా పెడదాం. ఆరోగ్యం ఉంటేనే వృత్తి ఉద్యోగాలని తెలుసుకుందాం.వర్క్-లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకుంటూ ఆనంద సుగంధాలతో జీవితాలను కొనసాగిద్దాం. అందరూ మెచ్చే విధంగా జీవనశైలినా మార్చుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కరీంనగర్ పురవీధుల్లో జగన్నాథుడి పవిత్ర రథోత్సవం

**(05 జూలై 2025 రోజున ఘనంగా కరీంనగర్ పురవీధుల్లో నిర్వహించే “జగన్నాథ రథయాత్ర” శుభ సందర్భంగా)**

జగన్నాథ్ అంటే ‘విశ్వ ప్రభువు’ అని అర్థం చేసుకుంటున్నాం. జగత్తును పాలించే జగన్నాథుడు కొలువైన పుణ్యక్షేత్రంగా పూరీని దర్శించుకుంటున్నాం. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన వేడుకగా రథోత్సవం అనేక వేల సంవత్సరాలకు ముందే 12వ శతాబ్దంలో మొదలైందనని విశ్వసిస్తారు. బ్రహ్మ, స్కంద, పద్మ పురాణాల్లోనే రథయాత్ర గురించి స్పష్టం చేయబడింది. ఏ ఆలయ గుర్భగుడిలోని ప్రతిష్టించిన విగ్రహాలను కదపకుండా ఊరేగింపుల్లో ఉత్సవ విగ్రహాలను మాత్రమే వినియోగిస్తారు. కానీ పూరీ క్షేత్రంలో సాక్షాత్తు గర్భగుడిలా ఉన్న దేవుళ్లను బయటకు తీసి రథయాత్రకు సిద్ధం చేస్తారు. ప్రతి ఏట మూడు కొత్త రథాలను తయారు చేసి యాత్రకు వాడతారు. ప్రతి ఏట ఒడిసాలోని పూరీ పుణ్య క్షేత్రంలో ఘనంగా నిర్వహించే “జగన్నాథ రథయాత్ర”కు లక్షలాదిగా భక్తులు హాజరు కావడం, రథాన్ని లాగడం, రథ చక్రాలను స్పర్శించడం, బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథుడిని కనులారా దర్శించుకోవడం ఓ ప్రత్యేక ఆచారంగా వస్తున్నది.

**05 జూలై 2025న కరీంనగర్ పురవీధుల్లో జగన్నాథ రథోత్సవం:**

జగన్నాథ రథయాత్ర వార్షిక వేడుక పూరీలో ప్రతి ఏట ఆషాడంలో అమావాస్య ద్వితీయ తిథి వేళ (రెండవ రోజున) 27 జూన్ 2025న ప్రారంభం అవుతుంది. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర మూర్తులను అందంగా అలంకరించిన రథయాత్రను భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహిస్తారు. పూరీలోని రథయాత్రలో శ్రీ జగన్నాథుని రథం గరుడ దివజం (నందిఘోష), బలభద్రుని తాళ ధ్వజం, దేవి సుభద్ర రథం దేవదాలన (దర్ప దినం) రథం అనే మూడు రథాలు శ్రీ మందిరం శిఖరంలో సరిసమానంగా ఎదుగుతున్నట్లు కనుపిస్తాయి, కళ్లకు వీనుల విందులను వడ్డిస్తాయి. పూరీలో నిర్వహించే తిరుగు బహుదా రథయాత్ర 05 జూలై 2025ను పురస్కరించుకొని కరీంనగర్ పురవీధుల్లో బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించడానికి ఇస్కాన్ కరీంనగర్, రథయాత్ర కమిటీ, ప్రజ్ఞాభారతిలు కలిసి ఏర్పాట్లు చేస్తున్నారు.గత నాలుగు ఏండ్లుగా నిర్వహిస్తున్న జగన్నాథ రథయాత్రను ఇస్కాన్ కరీంనగర్ బాధ్యులు నరహరి ప్రభు నేతృత్వంలో పట్టణ రాంనగర్ సత్యనారాయణ స్వామి దేవాలయం నుంచి మంకమ్మతోట, తెలంగాణ చౌక్, బస్‌స్టాండ్, కమాన్, శాస్త్రీ రోడ్, టవర్ సర్కిల్ మీదుగా వైశ్యాభవన్‌కు యాత్ర చేరుతుంది. ఈ యాత్రలో 400 మంది కళాకారుల ప్రదర్శనలు, భజనలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు లాంటివి దారి పొడుగునా కొనసాగుతాయి. వైశ్యాభవన్‌లోకి చేరిన జగన్నాథుడికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించిన తర్వాత ప్రవచనాలు కొనసాగుతాయి.గత ఏడాది కొత్త డీ-మార్ట్ పక్కన నిర్మించిన రాధాగోవిందుల బాలాలయంలో నిత్య పూజలు, ప్రతి ఆదివారం సాయంత్రం భగవద్గీత బోధన, ప్రసాద వితరణలు జరుగుతున్నాయి జగన్నాథ రథోత్సవ రూపంలో జగన్నాథుడు అందరికీ దర్శనమిస్తూ, తన లీలల ద్వారా మానవాళికి దివ్య సందేశం ఇస్తున్నాడు. పుట్టిన వారికి మరణం అనివార్యమని,సుఖదుఃఖాలు సహజమని, అనారోగ్యాలు తప్పవని, చికిత్సలు అవసరమని, మానవ జన్మ గొప్పదని,మంచి పనులు చేయాలని,సత్ప్రవర్తనను కలిగి ఉండాలని,చెడును విసర్జించాలని,మంచి వారితో స్నేహం చేయాలని,ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని లోకానికి జగత్తుకే నాథుడు చూటుతున్నారు. స్వామి చూపిన బాటలో మనందరం నడుస్తూ, మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం.

జై జగన్నాథ్ బీ జై బలదేవ్ బీ జై సుభద్ర.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# అందరి ఆటగా బ్యాడ్మింటన్‌కు ఆదరణ !

**(05 జూలై “ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవం” సందర్భంగా)**

ఏండ్ల క్రితం 05 జూలై 1934 రోజున “బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య)” ఏర్పడిన శుభ సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 05 జూలైన ప్రపంచవ్యాప్తంగా “ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవం” జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ బ్యాడ్మింటన్ దినం వేదికగా బ్యాడ్మింటన్ క్రీడను బాల్యం నుంచే ప్రోత్సహించడం, క్రీడాకారులను గౌరవించడం, ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించడం, రోజూ ఆడుకునే అలవాటు చేసుకోవడం, స్ఫూర్తిని రగిలించడం జరుగుతుంది. జిల్లా స్థాయి నుంచి ఒలంపిక్స్ వరకు బ్యాడ్మింటన్ క్రీడకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడుతున్నది. ప్రపంచ బ్యాడ్మింటన్ దినం-2025 ఇతివృత్తంగా “రాకెట్ పైకి ఎత్తు - ఆడండి, నేర్చుకోండి, వేడుక చేసుకొండి” అనే అంశాన్ని తీసుకున్నారు. షటిల్ కాక్, రాకెట్‌లే ప్రధాన క్రీడా వస్తువులుగా బ్యాడ్మింటన్ ఆట మనందరికీ చిరపరిచితమే.

**భారతంలో బ్యాడ్మింటన్ క్రీడ:**

భారతంలో బ్యాడ్మింటన్ క్రీడకు బహుళ ఆదరణ లభించడంతో పాటు ఎందరో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయం. బ్రిటీష్ ప్రజలు తొలిసారి 1867లో బ్యాడ్మింటన్ క్రీడకు నియమనిబంధనలు రూపొందించారు. బ్యాడ్మింటన్ క్రీడల్లో పురుషులకు ధీటుగా మహిళలు కూడా పాల్గొనడం శుభ పరిణామం. 1934లో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పడి, ప్రతి ఏట జాతీయ అంతర్జాతీయ స్థాయి వరకు పోటీలను నిర్వహించడం జరుగుతోంది. భారత్‌లో ప్రపంచ ప్రఖ్యాత బ్యాడ్మింటన్ క్రీడాకారులు ప్రకాశ్ పడుకొనే, శ్రీకాంత్ కిదంబి, సైనా నెహవాల్, పుల్లెల గోపీచంద్, పి వి సింధు లాంటి వారు ముందు వరుసలో ఉన్నారు.బ్యాడ్మింటన్ క్రీడకు చైనా, డెన్మార్క్, ఇండోనేసియా, మలేషియా, భారత్, దక్షిణ కొరియా, తైవాన్, జపాన్ లాంటి దేశాల్లో మంచి ఆదరణ కనిపిస్తోంది. బ్యాడ్మింటన్ క్రీడకు చైనా చిరునామాగా నిలవడం చూస్తున్నాం. ప్రపంచ స్థాయిలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్యాడ్మింటన్ క్రీడను ఆడుదాం, పోటీల్లో పాల్గొందాం, ఆరోగ్యాన్ని పొందుదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఇది తొలి అడుగు మాత్రమే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం :**పింఛన్లు, రేషన్ కార్డులు, ఇంటి స్థలాలపై విజ్ఞప్తులుత్వరలోనే 3సెంట్లతో ఇళ్లు నిర్మించి ఇస్తామన్న ఎమ్మెల్యే సునీత ముక్తాపురంలో ఇళ్ల నిర్మాణాన్ని రోల్ మోడల్ గా చేశామన్న సునీతఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలకు ఇది తొలి అడుగు మాత్రమేనని. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి, సంక్షేమం చూస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. గ్రామంలో మొత్తం 98శాతం మంది కూటమి పాలన చాలా బాగుందని చెప్పగా.ఒకరిద్దరు మాత్రం ఫర్వాలేదు అని చెప్పారు. దీనికి గల కారణాలను కూడా ఎమ్మెల్యే సునీత తెలుసుకున్నారు. తమకు గత ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించారని.అందువలన సంక్షేమ పథకాలు రావడం లేదన్నారు. ఇది వైసీపీ నాయకులు కక్షతో చేసిన నిర్వాకం అని.. త్వరలోనే మీకు రేషన్ కార్డులతో పాటు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత టీడీపీ హయాంలోనే నిర్మించిన మోడల్ కాలనీని ఆమె సందర్శించారు. ఆ రోజు మీరు ఇచ్చిన ఇళ్ల వలన తాము ఎంతో సంతోషంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముక్తాపురంలో నిర్మించిన మోడల్ కాలనీని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శించారన్నారు ఈ నిర్మాణాలను చూసి దీనిని రోల్ మోడల్ గా తీసుకోవాలని గృహ నిర్మాణశాఖకు ఆదేశిలిచ్చారని గుర్తు చేశారు.ఈ ఏడాది కాలంలో అనేక హామీలు నెరవేర్చామని. ఇందులో తల్లికి వందనం, పింఛన్ల పెంపు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు ప్రారంభం వంటివి ఉన్నాయన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు 20వేలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి పథకాలు కూడా ప్రారంభమవుతాయన్నారు. తాము అంతా చేశామని చెప్పుకోవడానికి రాలేదని ఇప్పటి వరకు అందించిన వాటి గురించి చెబుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి వచ్చామన్నారు. చాలా మంది ఇళ్ల స్థలాల గురించి అడిగారని.త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి 3సెంట్లతో ఇంటి స్థలంతో పాటు పక్కా ఇళు కూడా నిర్మించి ఇస్తామని చెప్పారు. గ్రామంలో నాగులకట్ట నిర్మాణం, కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు వంటివి తన దృష్టికి తీసుకొచ్చారని.. వాటిని కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.అనంతరం కనగానపల్లి మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ వాటర్ ప్లాంట్ నిర్లక్ష్యానికి గురికాగా. కూటమి ప్రభుత్వం వచ్చాక.3.50లక్షల నిధులతో మరమ్మతులు చేయించారు. ఈ వాటర్ ప్లాంట్ ను స్థానిక నేతలు, అధికారులతో కలసి ప్రారంభించారు.





# వైయస్సార్సీపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆలూరు :** ఆలూరు నియోజకవర్గం హాలహర్వి మండల కేంద్రం నందు క్షేత్రగుడి ఆంజనేయ స్వామి కళ్యాణ మండలంలో పార్టీ అధ్యక్షులువైస్.జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశ కార్యక్ర మంలో పాల్గొన్న..లిఆలూరుబి ఎమ్మెల్యే బుసినే విరుపాక్షిఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి లిచంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి చంద్ర బాబు నాయుడు మీకు ఎంత అప్పు ఉన్నారో చూడవచ్చు అన్నారు, చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు, మన జగనన్న రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తని గుండెల్లో పెట్టుకొని చూసుకుం టారన్నారు, అలాగే నేను కూడా నాయకులకు కార్యకర్తలకు పూర్తిగా ఎవరు ఊరు వాళ్ళకె వర్క్ ఇస్తామన్నారు, మీరు మాత్రం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యక్రమలను కష్టపడి చేయాలన్నారు, అలాగే రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కష్టపడి పనిచేయాలన్నారు.ఈకార్యక్రమం వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,కో కన్వీనర్, వైస్సార్సీ పీ నాయకులు,కార్యకర్తలు,బీవీర్ అభిమానులు పాల్గొన్నారు



# ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి ఆర్థిక సాయం



**వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల అరూరు గ్రామ పరిధిలోని అప్పిరెడ్డిపల్లి,లో ఎస్సీ కాలనీలోని ముత్యాలమ్మ గుడి పునర్నిర్మానంకై 25000 రూపాయలు సహాయం అందించిన,బిజెపి రాష్ట్రలి కార్యవర్గ సభ్యుడు అరూర్ డెవలప్మెంట్ కమిటీ చైర్ పర్సన్ C N రెడ్డి ,ఈ కార్యక్రమంలో సుక్క చిన్నయ్య, సుక్క బిక్షపతి,సుక్క రామచందర్ ,గాదె లింగయ్య,,గాదె నరసింహ, ముప్పిడి ప్రసాదు, శ్రీకాంత్,,ఎలేందర్ వినోద్ కుమార్ ,గాదెరాములు, సుక్క యాదయ్య ,కొల్లూరు రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ



**రాప్తాడు, :**అంతపురం అర్బన్ రాప్తాడు మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ లో పెట్టి పేదలకు నాణ్యమైన అన్నం అందించి పేదల ఆకలి తీరుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వై ఎస్ ఆర్ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లు తీసేసి పేదల కడుపు కొట్టారని మళ్ళీ కూటమి ప్రభుత్వం వచ్చి అన్న క్యాంటీన్లో తెచ్చి పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన అన్నం అందిస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు.కార్యక్రమంలో పంపు కొండప్ప కన్వీనర్, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ,సాకే తిరుపాల సర్పంచు, బీసీ సెల్ దండు కేశవ ,ఎస్టీ సెల్ చిరంజీవి ,ఎస్సీ సెల్ పాలచర్ల ముత్యాలప్ప , తదితరులు పాల్గొన్నారు.

# బోళ్ల అంజయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**వలి గొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామం లో బోళ్ల అంజయ్య, కుమారుడు బోళ్ల శేఖర్ అనారోగ్యంతో మరణిం చడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి న,మాజీ ఎంపీపీ చిట్టే డి జనార్దన్ రెడ్డి,, అరూరు,డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ C, N, రెడ్డి,తుమ్మల నరసయ్య సేవాసమితి నుండి, ఆర్థిక సాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారి నరసింహ రెడ్డి, , వలిగొండ మండల ఓబీసీ సెల్, అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి,,మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య, మత్స్యగిరిగుట్ట డైరెక్టర్ బండి రవికుమార్,,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల బిక్షపతి,సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల, స్వామి , ఆవుల సత్యనారాయణ, ఓరుగంటి రామచంద్రం మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, బోగారం దాసు, ఉదేశ్, తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ-అమ్మనబోలు బస్సును నడపాలని వినతి...



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కుంకుడు పాముల గ్రామంలోని విద్యార్థుల బాధలు వర్ణనాతీతం అమ్మనబోలు స్కూల్ నుండి కుంకుడుపాముల గ్రామానికి బస్సు రవాణా సౌకర్యం లేక ప్రమాదం అని తెలిసినా ట్రాక్టర్ లో ప్రయాణం చేసి గమ్యం చేరుకున్న విద్యార్థులు, తలితండ్రులు. బిక్కుబిక్కుమంటూ రోజుల తరబడి బస్సు కోసం గ్రామస్తుల ఎదురు చూపులు. నల్లగొండ నుండి అమ్మనబోలుకు వెళ్ళే బస్సు అక్కెనపల్లి మీదుగా రామన్నపేట మండలంలోని కక్కిరేణి మీదుగా రామన్నపేటకు పోతుంది. ఈ బస్సును కుంకుడు పాముల, ఎన్నారం గ్రానాల మీదుగా నడిపితే ఆ గ్రామాల ప్రజలు, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# ప్రభుత్వ బడులకు మెరుగైన అడ్మిషన్లు: మండల విద్యాధికారి గవ్వ జ్యోతి



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలో నిర్వహించిన ముందస్తు బడిబాట, జూన్ లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట వలన కొంతమేర సత్ఫలితాలితాలొచ్చాయని రామన్నపేట మండల విద్యాధికారి గవ్వ జ్యోతి తెలిపారు. తల్లిదండ్రులలో ప్రభుత్వ బడులపై నమ్మకం పెరగడం సంతోష దాయకమని, ప్రైవేటు బడుల నుండి ప్రభుత్వ బడులకు అడ్మిషన్లు మెరుగయ్యాయని అన్నారు. వారు విలేఖరులతో మాట్లాడుతూ రామన్నపేట మండలంలోని ప్రభుత్వ బడులకు ఈ సారి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేటు పాఠశాలల నుండి 249 అడ్మిషన్లు, ప్రభుత్వ పాఠశాలల నుండి 420 అడ్మిషన్లు, మొత్తంగా 669 అడ్మిషన్లు వచ్చాయన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి.. సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



**నెల్లికుదురు:** కేంద్రం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల,కర్షకకార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఈ నెల 9న నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం సిపిఎం పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం పెరుమాండ్ల బాబు గౌడ్ అధ్యక్షతన జరిగింది. దీనికి హాజరై శ్రీనివాస్ మాట్లాడుతూ.. మతం ముసుగులో కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అధిక భారం మోపుతోందని విమర్శించారు. పేదల కోసం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి దానిని పేదలకు దక్కకుండా చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నేత గునిగంటి రాజన్న,మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు,తోట నరసయ్య, యాకయ్య,పుల్లయ్య తోట యాకయ్య, ఎల్లయ్య,బిక్షపతి,జంగ్య,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలు పరిష్కరించాలి

**కార్మిక సంఘం నాయకులు**



**సంస్థాన్ నారాయ ణపురం:** సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమను గట్టెక్కించేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి మారయ్య ప్రభుత్వాన్ని కోరుతూ సంస్థాన్ నారాయణపురం తహసీల్దార్ కు వినతి పత్రం శుక్రవారం అంద జేశారు. సంస్థాన్ నారాయణ పురానికి మూడేళ్ల క్రితం చేనేత క్లస్టర్ కు మంజూరైన రూ. 75 లక్షలు వెంటనే విడుదల చేసి పనులు చేపట్టాలని కోరారు. సంస్థాన్ నారాయణపురం చేనేత సహకార సంఘంలో 390 మంది సభ్యులు ఉన్నారని, వారు ఏడాదికి 5000 పట్టు చీరలు ఉత్పత్తి చేయగలరని తెలిపారు. కార్యక్రమంలో చేనేత పారిశ్రామికులు పగిడిమర్రి విష్ణు, సురపల్లి జనార్ధన్, గంజి వెంకటేశం, గంజి శీను, రాములు, అంజయ్య, చెరుపల్లి లక్ష్మయ్య, అంజయ్య, దోర్నాల శ్రీనివాస్, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ ఎంక్వైరీలో పారదర్శకత పాటించాలి..

**ఆర్డీవో గణేష్.**



**నెల్లికుదురు:** భూభారతి రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తులపై ఫీల్డ్ ఎంక్వైరీలో పారదర్శకత పాటించాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ రెవెన్యూ అధికారులకు సూచించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డిఓ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భూ భారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా,ఫీల్డ్ ఎంక్వైరీలకు సంబంధిం చిన ఫైళ్ళను పరిశీలించారు. ఫీల్డ్ ఎంక్వైరీకి వెళ్లినపుడు అనుసరించాల్సిన మార్గదర్శకాలు, జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు. రెవెన్యూ సిబ్బంది అందరూ నిర్దిష్టమైన సమయంలో, సరైన పద్ధతిలో పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద నరేష్,డిప్యూటీ తహసీల్దార్ తరంగిణి,ఆర్ ఐ దార రామకృష్ణ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వల మోడల్ స్కూల్లో మెగా హెల్త్ క్యాంప్



**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. హెచ్ఈఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుచున్న సందర్భంగా ఈ క్యాంపు నిర్వహించడం జరిగింది బాల బాలికలకు పరీక్షలు నిర్వహించి అందులో పది మంది అమ్మాయిలు రక్తహీనత ఉన్నట్టుగా గుర్తించారు అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు విద్యార్థులకు ఇవ్వనున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం. హేమ, ప్రవళిక ఉపాధ్యాయులు రమేష్ సురేందర్ నరసయ్య చంద్రమోహన్ పార్థసారథి రమ్య తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపై బైఠాయించిన బీడీ కార్మికులు



**మెట్ పల్లి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం వెల్లుల్ల రోడ్డు లోని శివాజీ బీడీ,రాజ్ కమల్ బీడీ హెడ్ ఆఫీస్ ముందర సిపిఐ ఏఐటీయూసీ నాయకులు సుతారి రాములు,ఎండి ఉస్మాన్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులు రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ.. బీడీ కంపెనీ వారు తమకు నాసిరకమైన ఆకు, తంబాకు, దారం ఇస్తున్నారని దానివలన తాము నష్టపోతున్నామని అన్నారు. ఎన్నిసార్లు కంపెనీ వారికి విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆగ్రహించి రోడ్డుపై బైఠాయించామని అన్నారు. బీడీ కార్మికులుగా తాము ఎన్నో సంవత్సరాలుగా జీవనోపాధి పొందుతున్నామని కానీ ఇప్పుడు ఈ కంపెనీల వల్ల పూర్తిగా నష్టపోయి జీవనోపాధికి దెబ్బతీస్తున్నాయని అన్నారు. తమకు ఇప్పటికైనా నాణ్యమైన ఆకు,తంబాకు అందించి బీడీ కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. పించన్లు అందరికీ రావటం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఏటీసీ నాయకులు మాట్లాడుతూ.. బీడీ కార్మికుల అవస్థలు గత కొద్ది నెలలుగా తమ తమ దృష్టికి రావడంతో ఆకు తంబాకు దారం విషయమై బీడీ కంపెనీ వారికి వినతిపత్రం సమర్పించినప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో బీడీ కార్మికులతో కలిసి ఆఫీస్ ముందర రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహిస్తున్నామని కంపెనీ వారు స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# సఫాయి అప్నావ్, బిమారి భాగో

**మున్సిపల్ కమిషనర్ సి.ఎచ్ .హన్మంతరెడ్డి...**





**సూర్యాపేట:**"స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత" నినాదంతో 2025 ఎస్.ఏ.బి.బి. సఫాయి అప్నావ్ బిమారి భాగో అంటే "స్వచ్ఛతను అవలంబించండి, రోగాలను తరలించండని లేదా "శుభ్రతను స్వీకరించండి, వ్యాధులను తొలగించండని మున్సిపల్ కమిషనర్ సి.ఎచ్.హన్మంత రెడ్డి పేర్కొన్నారు.ఇది ప్రజలకు పరిశుభ్రత మీద అవగాహన కల్పించి, వాతావరణాన్ని శుభ్రంగా ఉంచటం ద్వారా వ్యాధులు దూరం చేసుకోవాలని సూచించే ఒక నినాదం అని తెలిపారు.శుక్రవారం 100 రోజుల కార్యచరణలో భాగంగా స్థానిక 30వ వార్డులోని హైటెక్ బస్టాండ్ వెనుక జరిగిన కార్యక్రమంలో ప్రచారాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి ద్వారా, వాహక జీవుల ద్వారా వచ్చే వ్యాధులను నివారించడానికి ప్రతి పౌరుడు, విద్యార్థి స్వచ్ఛతను క్రమంగా అలవర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,డి.ఈ.సత్యారావు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, స్కూల్ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రేణుక, రెహనా, జ్యోతి, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో.. అల్లూరి జయంతి,కొమరయ్య వర్ధంతి వేడుకలు.



**ఇనుగుర్తి:** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి, దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గిద్దె రామనర్సయ్య కళాబృందంచే మహనీయుల స్ఫూర్తిదాయక గీతాలు ఆలపింప చేశారు. వీరుల గాథలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న సంఘం ప్రతినిధులు వివిధ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం ప్రారంభం..



**బషీర్ బాగ్ :** ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్, డైమండ్స్, హైదరాబాద్, కూకట్పల్లిలోని నెక్సస్ హైదరాబాద్ మాల్లో తమ కొత్త షోరూము ప్రారంభాన్ని సగర్వంగా ప్రకటించింది. 3,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ కొత్త షోరూమ్, విభిన్న డిజైన్లు మరియు శైలులతో అద్భుతమైన ఆభరణాల సేకరణలతో వినియోగదారులకు అంతర్జాతీయ స్థాయి షాపింగ్ అనుభూతిని అందించడానికి రూపొందించినట్లు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ పేర్కొంది. అసాధారణమైన హస్తకళలు మరియు సేవలను అందించడంతో పాటు, భారతదేశంలో తమ ఉనికిని విస్తరించాలనే మలబార్ నిబద్ధతకు ఈ కొత్త షోరూము ప్రారంభం మరో ముందడుగుగా మారిందనీ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రీజన్లో మలబార్ 44వ అవుట్ లెట్ ఈ షోరూమ్ గుర్తింపు పొందిందనీ వెల్లడించింది. ఈ కొత్త షోరూమ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్, మలబార్ గోల్డ్, డైమండ్స్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ. అషర్, మేనేజ్ మెంట్ బృందం సభ్యులు, కస్టమర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. బంగారం, వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపును అందిస్తున్నామని, ఈ ఆఫర్లు జూలై 27 వరకు అందుబాటులో ఉంటాయన్నారు

# ప్రభుత్వ బడ్జెట్ లో విద్యపై కేటాయింపులు రెండింతలు పెంచాలి..

**- ఆమ్ ఆద్మీ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ..**



**బషీర్ బాగ్:** సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన విద్యా హక్కు చట్టం ప్రతి బిడ్డకు విద్యను ప్రాథమిక హక్కుగా మార్చిందని, ప్రభుత్వాలు ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి ఏం.వి ఫౌండేషన్ కార్యదర్శి ఆర్. వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం "ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీలపై ఆమ్ ఆద్మీ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్ అధ్యక్షత వహించగా అఖిల పక్ష నాయకులూ, వివిధ సంఘాలనుండి మేధావులు, విద్యావంతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ విద్యాహక్కు చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిందని, విద్యా హక్కును రక్షించడం, గౌరవించడం నెరవేర్చడం రాష్ట్రాల బాధ్యత అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై 10 నుండి 15 శతం బడ్జెట్ కేటాయిస్తే, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేయబడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం దేశంలోని 6 నుంచి 14 ఏళ్ల వయస్సుగల పిల్లలందరికీ తప్పనిసరిగా ఉచిత, నిర్బంధ విద్య అమలు చేయాల్సి ఉందన్నారు. ప్రైవేట్ విద్య సంస్థల దోపిడీని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, వారి పై క్రిమినల్ చేయాలి చేపట్టాలని అయన కోరారు. ఈ సమావేశంలో చైల్డ్ రైట్స్ ఫోరమ్ ప్రతినిధి డి. ప్రకాష్, మదర్ లవ్ సంస్థ ప్రతినిధి డా. ఏ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక సహాయం



**, వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ కొరకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి, సౌజన్యంతో ఒక్కొక్క కుటుంబానికి ఐదువేల రూపాయలు చొప్పున మొత్తం ఒక లక్ష పదిహేను వేల రూపాయలును లబ్ధిదారులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,సిరికొండ జహంగీర్,పంతంగి రాజు, కందుల శ్రీను,కొండం అశ్విన్ కుమార్, కమ్మంపాటి రమేష్,నల్లమాస దయాకర్, బందారపు నరేష్,సుంకరికృష్ణ,లింగస్వామి,జువ్వగాని కమలమ్మ, జయమ్మ, కమలమ్మ, లింగమ్మ, వెంకటమ్మ, లావణ్య,అలివేల, తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆర్కె పురం లో అల్లూరి సీతారామరాజు జయంతి



ఎల్బీనగర్ : మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు జయంతి ని పురస్కరించుకొని ఆర్కే పురం డివిజన్ చిత్ర లే అవుట్ పార్క్ లో బుద్ధ వనం నందు చిత్ర లే అవుట్ వాకర్స్ వారిచే సీతా రాజు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ. కార్యక్రమలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలూ, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పాల సంఘం చైర్మన్ ఎండీ గా అక్బర్



గుండాల : గుండాల మండలం యాదాద్రి భువనగిరి జిల్లా అనంతరం గ్రామంలో పాల సంఘం చైర్మన్ ఎండి అక్బర్ ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది డైరెక్టర్లు చొప్పరి శ్రీశైలం ఆది వెంకట రాములు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కే కర్ల సోమనర్సయ్య మాజీ వార్డ్ మెంబర్ కుమ్మరి కుంట్ల స్వామి పాల సంఘం మాజీ చైర్మన్ మూలముంతల యాదయ్య ఇట్టబోయిన నాగరాజు కాంగ్రెస్ నాయకులు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వర్ధంతి



హైదరాబాద్ :తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా హిమాయత్ నగర్ లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్ధూం భవన్ లో ఆయన చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, ఈటి నరసింహ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం, సిపిఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, సిపిఐ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శి గోవిందు,బోయ శ్రీరాములు, అంజయ్య, నరసింహ తదితరులు నివాళులర్పించారు.

## పెద్దమ్మ తల్లికి బంగారు బోనం



హరి బౌలి : ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా సప్తమాతృకలకు సప్త బంగారు బోనం సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా భాగ్యనగర్ బోనాల జాతర 4వ బంగారు బోనం ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం హరి బౌలిఅక్కన్న మాదన్న ఆలయంలో మహంకాళి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం జోగిని అవికాదేవి ఊరేగింపుగా వెళ్లి జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఊరేగింపు కమిటీ ప్రతినిధులు మాణిక్ ప్రభు గౌడ్, శ్రీధర్,గుర్నాథ్ రెడ్డి,శ్రీకాంత్,వేణుగోపాల్,వివిధ ఆలయాల కమిటీ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేశారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి 1 రోజు జైలు శిక్ష




సూర్యాపేట: మద్యం సేవించి వాహ నాలు న డ ప రా ద ని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయి రాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ, IPS గారి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణం లోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఐదుగురు (05) పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని ఈరోజు 04-07-2025 నాడు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీమతి బి.వి.రమణ గారు ఒక్కరికి ఒక రోజు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా, అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా నలుగురికి (04) కలిపి రూ.4,500/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వైస్ చైర్మెన్ విజయ్ కుమార్ ను పదవి నుండి తొలగించాల్సిందే: టీఎన్జీవోస్ కేంద్ర సంఘం కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ



హైదరాబాద్ :మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై వైస్ చైర్మెన్ విజయ్ కుమార్ చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే పదవి నుండి తొలగించాలని టీఎన్జీవోస్ కేంద్ర సంఘం కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు , సంచాలకులు సురేంద్ర మోహన్ లకి టీఎన్జీవో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరమ్ అధ్యక్షుడు చిలుక నర్సింహారెడ్డి, కార్యదర్శి ముక్రం ఆధ్వర్యంలో మంత్రికి, సంచాలకులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వముకు, ప్రజలకు వారధిగా అధికారులు ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే అధికారులపై ఇలాంటి దాడులు చేయడం సరైన విధానం కాదని అన్నారు. వెంటనే వైస్ చైర్మన్ ని పదవి నుండి తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సత్యనారాయణ గౌడ్ , ఏఎంసి సెంట్రల్ ఫోరమ్ సహ అధ్యక్షులు వెంకటేశం, సెంట్రల్ యూనియన్ కార్యదర్శి సంతోష్ ,సెంట్రల్ ఫోరమ్ బాద్యులు అశోక్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, విజయ్ కిషోర్, రేవంత్, శ్రీకాంత్, రవి కుమార్, హైదరాబాద్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ఖలీద్ ,నగర అధ్యక్షులు శ్రీకాంత్ , హైదరాబాద్ కార్యదర్శి కురాడి శ్రీనివాస్ , రాజ్ కుమార్ ,రహీం , సుధాకర్, శంకర్ ,అమరేందర్, మహేష్,మురళి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే దేశం అభివృద్ధి: టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి

ఎల్బీనగర్ :కాంగ్రెస్ పాలనలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందిందని టిపిసిసి సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ , రామకృష్ణ పురం డివిజన్ ల నుండి కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లే కార్యక్రమం కు భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. రైతుల రుణమాఫీని దాదాపు 20వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు,కిల్లమైసమ్మ చైర్మన్ సురేష్, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ రమేష్,ధనరాజ్ గౌడ్, మహేందర్,యాదవ రెడ్డి, లింగస్వామి,పగడాల ఎల్లన్న, గుల్షన్, జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, కళ్యాణ్ యాదవ్, వక్క లంక శ్రీనివాసరావు, రేణుక,మాధవి మమత, లావణ్య తదితరులు పాల్గొన్నారు



## రోశయ్య సేవలు చిరస్మరణీయం: ఉప్పల శ్రీనివాస్ గుప్తా

, హైదరాబాద్ :మాజీ గవర్నర్, ముఖ్యమంత్రిగా డాక్టర్ కొణిజేటి రోశయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని టి పీసీసీ ప్రధాన కార్యదర్శి ,అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,మంత్రులు శ్రీధర్ బాబు , జూపల్లి కృష్ణారావు లతో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్య భీష్మ దివంగత రోశయ్య జన్మదిన వేడుకల్ని అధికారికంగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.రోశయ్య నివసించే ప్రాంతంలో ధరం కరంలిరోడ్డు లోని వీధికి ఆయన పేరును ఖరారు చేయడం, కాంస్య విగ్రహాన్ని లకిడికపూల్, ఖైరతాబాద్ చౌరస్తాలో ఏర్పాటు చేయడం, రవీంద్రభారతిలో ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గ రపు దయానంద్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ కాల్వ సుజాత , కొలేటి దామోదర్ గుప్త , రోశయ్య కుమారుడు శివ సుబ్బ రావు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



## నార్కెట్ పల్లి MRO ఆఫీస్ కి తాళం వేసిన విద్యార్థులు

నార్కెట్ పల్లి:SC,ST, BC,EBC, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ ?7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని నార్కట్పల్లి ఎమ్మార్వో ముట్టడించి ఆఫీస్ కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు . అనంతరం MRO కి వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే విడుదల చేయాలి నార్కట్పల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తలం కేటాయించి సొంత భవనం నిర్మించాలని నార్కట్పల్లి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరు చేయాలని చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కాలేజీ ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి సంక్షేమ హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలి జీవో నెంబర్ 29 ను రద్దు చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 ల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్,ఎడ్ల మహలింగం, కావట్టి సత్యనారాయణ, మల్లేష్ శిరీష, రమాదేవి, వైష్ణవి, సుకుమార్, వారాహి, మనీషా, మానస తదితరులు పాల్గొన్నారు.9.31



## బీటీపీ కాలువ పనులు పునఃప్రారంభానికి రైతులు తరలిరండి..

### ఎమ్మెల్యే అమిలినేని

, కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం ప్రాంత రైతులు, ప్రజల జీవనాడి బీటీపీ కాలువ పనులను పొబ్బర్లపల్లి గ్రామ సమీపంలో సాయంత్రం 4.00 గంటలకు పునఃప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు.భూములు ఇచ్చిన రైతులకు పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకారం తెలిపిందని, విడతల వారిగా నగదు రైతుల ఖాతలకు జమ అవుతాయన్నారు.. రైతులు కాలువ తవ్వడానికి సంతోషంగా ఒప్పుకుంటున్నారని, కళ్యాణదుర్గం ప్రాంతంలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, ఇక్కడ ఇంత మంది ఆధారపడి ఉన్నారని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళామని వెల్లడించారు . వెంటనే ఆర్థిక శాఖ మంత్రి కి చెప్పి పనులు ప్రారంభించాలని చెప్పారన్నారు.గత పాలకులు ఐదేళ్లు ఒక్క పైసా కూడా రైతులకు పరిహారం ఇవ్వకుండా, పనులు చేయకుండా నిర్వీర్యం చేశారని, ఇప్పుడు తిరిగి బీటీపీ పథకాన్ని గాడిలో పెడుతున్నామని వచ్చే 16 నుంచి 20 నెలల్లో కాలువ పూర్తి చేసి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లు తీసుకువస్తామన్నారు. జగన్ మీద వచ్చిన వ్యతిరేకతతో ప్రజలు, మహిళలు స్వచ్ఛందంగా బయటకు వచ్చి పెద్ద విజయాన్ని అందించారు




## మహిళల భద్రతపై షీ టీం అవగాహన సదస్సు

నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కేంద్రంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, మోపాల మండలం ఎస్ఐ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంసి స్కూల్, ఓ ప్రైవేట్ పాఠశాలలు షీ టీం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్త న లేదా ఎవరైనా వేధించు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లు కానీ అది చేయాలని కోరారు. ఆటో డ్రైవర్ ప్రయాణం చేసిన తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వకూడదు.ఇచ్చినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సైబర్ నేరగాళ్లు మీ అకౌంట్లో డబ్బులు హెూల్ అయ్యాయని ఓటిపి నంబర్ చెప్పాలని. ఎవరైనా ఓటిపి నంబర్ అడుగుతే ఎవరు నెంబర్ కి కాల్ చేయాలని ఆయన కోరారు.చిన్నపిల్లలు డ్రగ్స్ తీసుకోకూడదు. ఎవరైనా మీ ప్రాంతం లో డ్రగ్స్ తీసుకున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.సిగరెట్,మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో అనుమతులు ఎవరైనా పరిసర ప్రాంతాల్లో జరిగినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.పోలీస్ డి స్రవంతి రేఖ రాణి, కవిత, హరికారాణి , శ్రీకాంత్ షీ టీం, పవన్ కుమార్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సురేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ రజిత, ఫౌండేషన్ మహేష్, సంచు కుమార్ నిహారిక, అమూల్, శ్రీనివాస్ పవన్ స్వరూప, రోహిణి, తదితరులు పాల్గొన్నారు



## "వైశ్య రాజకీయ రణ భేరి "పోస్టర్ ఆవిష్కరణ

బషీర్ బాగ్ : వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధనకై వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో "వైశ్య రాజకీయ రణ భేరి "పోస్టర్ ఆవిష్కరణను బషీర్ బాగ్ లోని ప్రెస్ క్లబ్ లో వైశ్య వికాస వేదిక చైర్మెన్ కాచం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.



## బీసీసీఐకి కేంద్రం నో.. ఇక ఆ సిరీస్ గురించి మర్చిపోవాల్సిందే




టెస్టులకు గుడ్‌బై చెప్పేసిన దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని తిరిగి బ్లూ జెర్సీలో చూసేందుకు అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. త్వరలో బంగ్లాదేశ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో వీళ్లు దుమ్మురేపుతుంటే చూసి ఎంజాయ్ చేయాలని అనుకున్నారు. కానీ ఫ్యాన్స్ ఆశలు నెరవేరేలా కనిపించడం లేదు. ఎందుకంటే ఆగస్టులో జరిగే ఇండో-బంగ్లా సిరీస్‌కు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని తెలుస్తోంది. బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చిత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఆ దేశంలో పర్యటించడానికి మోదీ సర్కారు నో చెప్పిందని సమాచారం. సేఫ్టీనే ముఖ్యం..బంగ్లాతో 3 వన్డేలు, 3 టీ20లు ఆడాల్సి ఉంది భారత్. ఆగస్ట్ 17 నుంచి జరిగే వన్డే సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తప్పక ఆడతారని అభిమానులు ఎదురు చూస్తున్నారు. అయితే బంగ్లాదేశ్‌లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, స్థానిక సర్కారు సిచ్యువేషన్ ఇబ్బందికరంగా ఉండటంతో అక్కడికి టీమిండియాను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం నో చెప్పిందని తెలుస్తోంది. ప్లేయర్ల సేఫ్టీ విషయంలో రాజీ పడబోమని కేంద్రం స్పష్టం చేసిందట. దీంతో ఈ సిరీస్‌లను వాయిదా వేస్తారా? లేదా రద్దు చేస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పాకిస్థాన్‌తో మ్యాచుల మాదిరిగా తటస్థ వేదికల్లో నిర్వహించే దిశగా ఆలోచనలు చేస్తారా అనేది కూడా క్లారిటీ లేదు. భారత్‌తో టీ20, వన్డే సిరీస్‌ల ప్లానింగ్‌లో బిజీగా ఉన్న బంగ్లా బోర్డుకు ఇది గట్టి షాక్ అనే చెప్పాలి. ఈ సిరీస్‌లతో మీడియా హక్కుల అమ్మకాల ద్వారా భారీగా ఆదాయం ఆర్జించాలని బీసీబీ అనుకుంది. అందుకు తగ్గట్లే జులై 10వ తేదీన బిడ్డింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు కూడా చేసింది. అయితే మోదీ సర్కారు పర్మిషన్ ఇవ్వకపోవడంతో బీసీసీఐ ఈ టూర్‌ను వాయిదా వేసే అవకాశాలు కనిపిస్తుండటంతో మీడియా హక్కుల అమ్మకాలను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకుంది బంగ్లా బోర్డు.

## సక్సెస్ సీక్రెట్ బయటపెట్టిన గిల్




కెప్టెన్సీని చాలా మంది ఆటగాళ్లు బాధ్యతగానే కాదు ఒత్తిడిగానూ చూస్తారు. ఆ పోస్ట్‌లోకి వస్తే తమ ఆటతీరు ఎక్కడ దెబ్బతింటుందోనని భయపడతారు. అభిమానుల అంచనాలను అందుకోకపోతే విమర్శల బారిన పడాల్సి వస్తుందని టెన్షన్ పడతారు. అందుకే సారథ్య పగ్గాలు తీసుకోవడానికి చాలా మంది స్టార్లు వెనుకంజ వేస్తుంటారు. అయితే కొందరు మాత్రం ఆ పోస్ట్‌లోకి వచ్చాక మరింత చెలరేగి ఆడుతుంటారు. టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ అదే పని చేస్తున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో సాదాసీదా బ్యాటర్‌గా ఉన్న గిల్.. సారథిగా చార్జ్ తీసుకున్నాక తొలి పర్యటన అయిన ఇంగ్లండ్‌లో విజృంభించి ఆడుతున్నాడు. లీడ్స్ టెస్ట్‌లో శతకం బాదిన 25 ఏళ్ల యువ ఆటగాడు.. ఎడ్జ్‌బాస్టన్‌లో ద్విశతకంతో చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్‌లోనే షురూ..రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 387 బంతుల్లో 269 పరుగుల అద్వితీయ ఇన్నింగ్స్‌తో అందరి మనుసులు దోచుకున్నాడు గిల్. పట్టుదల, క్రమశిక్షణ, ఓపికతో అతడు ఆడిన తీరు.. ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లిన విధానం ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఈ నాక్ వెనుక గల కష్టాన్ని బయటపెట్టాడు గిల్. అందరూ ఐపీఎల్-2025తో బిజీగా ఉన్న సమయంలో తాను ఈ టూర్ కోసం ప్రాక్టీస్ మొదలుపెట్టానని అతడు తెలిపాడు. సిరీస్ కోసం బాగా సన్నద్ధమై వచ్చానని చెప్పాడు. అది తనకు బిగ్ ప్లస్ అయిందన్నాడు గిల్.అదే ముఖ్యం..'ఈ సిరీస్ ఆరంభానికి ముందు ఐపీఎల్ సమయంలోనే నేను ప్రాక్టీస్ షురూ చేశా. గత మ్యాచుల్లో నేను పరుగులు చేసినా ఏకాగ్రతతో ఆడలేదనే విషయాన్ని అర్థం చేసుకున్నా. అందుకే ప్రాథమిక విషయాల మీదే దృష్టి పెట్టా. భారీగా పరుగులు చేయాలనే దృక్పథంతో కాకుండా నా బ్యాటింగ్‌ను ఆస్వాదించాలి అనుకొనే ఆడుతూ పోయా. పరుగులు చేయాలనే ఆలోచనతో ఆడితే బ్యాటింగ్‌ను ఎంజాయ్ చేయలేం. అందుకే ఆటను ఆస్వాదిస్తూ ఇన్నింగ్స్ కొనసాగించా. టీ20లకు టెస్ట్ బ్యాటింగ్‌కు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. పొట్టి ఫార్మాట్ నుంచి సుదీర్ఘ ఫార్మాట్‌కు అలవాటు పడేందుకు సమయం పడుతుంది. అందుకే ఐపీఎల్‌లోనే సన్నాహకాలు మొదలుపెట్టా' అని గిల్ చెప్పుకొచ్చాడు.

## గెలిపించాల్సింది అతడే.. ఈ లాజిక్ వర్కౌట్ అవుతుందా




పీడకలగా చెప్పుకునే ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి గెలుపును రుచి చూడాలని అనుకుంటోంది టీమిండియా. ఈ దిశగా భారీ అడుగులు పడ్డాయి. ఇక్కడ ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్.. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ గిల్ డబుల్ సెంచరీతో చెలరేగాడు. ఇతర బ్యాటర్లు కూడా రాణించడంతో కొండంత స్కోరు చేసింది మెన్ ఇన్ బ్లూ. అలాగే తర్వాత బ్యాటింగ్ మొదలుపెట్టిన ఆతిథ్య జట్టును తీవ్రంగా ఇబ్బందులు పెట్టింది. తొలి రోజు ముగిసేసరికి 3 వికెట్లకు 77 పరుగులతో ఉంది ఇంగ్లండ్. దీంతో మూడో రోజు ఏం అవుతుంది? మన బౌలర్లు మరింత చెలరేగుతారా? అని అంతా ఆలోచనల్లో పడ్డారు. ముఖ్యంగా ఆ ఒక్కడి మీదే అంతా ఫోకస్ చేస్తున్నారు. ముంచినా.. తేల్చినా అతడే అంటున్నారు.అతడి చుట్టూనే..రెండో రోజు సాయంత్రం ఆకాశ్‌దీప్, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఇద్దరూ కట్టుదిట్టంగా బంతులు వేసి 3 వికెట్లు పడగొట్టారు. మరో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ బ్రేక్‌త్రూ ఇవ్వలేకపోయాడు. అయితే మూడో రోజు అతడి చుట్టూనే ఆట నడిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. లీడ్స్ టెస్ట్‌లో ప్రసిద్ధ్ వికెట్లు తీసినా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. అది జట్టుకు బిగ్ మైనస్‌గా మారింది. ఇవాళ కూడా అతడ్నే రూట్, స్టోక్స్, బ్రూక్ లక్ష్యంగా చేసుకొని భారీ షాట్లు ఆడే చాన్సులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రసిద్ధ్ గానీ చెలరేగకపోతే టీమిండియాకు కష్టమేననే అభిప్రాయాలు దూకుడు మంత్రంతో..ప్రసిద్ధ్‌తో దూకుడుగా బౌలింగ్ చేయించాలని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. మిగతా పేసర్లతో కట్టుదిట్టంగా స్పెల్స్ వేయిస్తూ.. మరోవైపు నుంచి అతడితో అటాక్ చేయించాలని అంటున్నారు. అతడు గానీ చెలరేగితే ఇంగ్లండ్‌కు దబిడిదిబిడేనని చెబుతున్నారు. 'ప్లేయింగ్ ఎలెవన్‌ను మార్చడం కరెక్టా.. కాదా.. అనేది మ్యాచ్ పూర్తయితే గానీ చెప్పలేం. 20 వికెట్లు తీస్తే అంతకంటే ఏం కావాలి. ఆకాశ్‌దీప్ స్టంప్స్‌ను టార్గెట్ చేస్తూ బౌలింగ్ చేయడం బాగుంది. సిరాజ్ మరో ఎండ్ నుంచి తన పని తాను చేసుకుపోతున్నాడు. సమస్యల్లా ప్రసిద్ధ్‌తోనే. అతడు మంచి బౌలరే. కానీ సుదీర్ఘ స్పెల్స్‌లో బౌలింగ్ చేయగలడా అనేది చూడాలి. ఒకవేళ అతడు నిలకడగా ఒకే ఏరియాలో బంతులు వేస్తూపోతే భారత్‌ను ఆపడం కష్టమే. మిగిలిన పని పూర్తి చేసేందుకు స్పిన్నర్లు ఎలాగూ ఉన్నారు' అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు.

## ప్రపంచ పోలీస్ క్రీడల్లో టీటీడీ సెక్యూరిటీ,విజిలెన్స్ అధికారులకు బంగారు, కాంస్య పతకాలు



తిరుమల : అమెరికాలోని బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస , ఫైర్ గేమ్స్ %-% 2025 పోటీల్లో టీటీడీ సెక్యూరిటీ విజిలెన్స్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు క్రీడా ప్రతిభను ప్రదర్శించి అద్భుత విజయాలు సాధించారు. 45 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో టీటీడీ విజీవో ఎ.సురేంద్ర స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, 55 సంవత్సరాల పైబడిన విభాగం సింగిల్స్ టెన్నిస్ పోటీలో వీజీవో ఎస్టీవీ రామ్ కుమార్ కాంస్య పతకాన్ని సాధించారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ ఈవో జె.శ్యామలరావు విజేతలను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల పోలీస్, ఫైర్ విభాగాల నుంచి 9వేల మంది అథ్లెట్లు పాల్గొన్న పోటీల్లో టీటీడీ అధికారుల విజయాలు దేశానికే గర్వకారణమని చైర్మన్ పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం లోఁఅదనపు ఈవో సి.పె ాచ్. వెంకయ్య చౌదరి, జేఈవో వీ.వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ విజేత తెలియజేశారు.

## భారీ బ్యాటరీ, వాటర్ రెసిస్టెన్స్, ఏఐ ఫీచర్లతో లాంచ్ అయిన టెక్నో కొత్త స్మార్ట్ ఫోన్లు ధర చాలా తక్కువ




బడ్జెట్ ధరలోనే ఆకట్టుకునే ఫీచర్లు కలిగిన ఫోన్లను తయారు చేసి కస్టమర్లకు అందించడంలో అనేక కంపెనీలు ప్రస్తుతం పోటీ పడుతున్నాయి. అందులో భాగంగానే టెక్నో కంపెనీ లేటెస్ట్ గా అలాంటి ఓ రెండు బడ్జెట్ స్మార్ట్ ఫోన్లను లాంచ్ చేసింది. పోవా 7 5జి, పోవా 7 ప్రొ 5జి పేరిట టెక్నో కంపెనీ రెండు నూతన ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్లను భారత్‌లో లాంచ్ చేసింది. ఈ ఫోన్ల ధర తక్కువగా ఉండడమే కాదు, ఆకట్టుకునే ఫీచర్లను ఈ ఫోన్లలో అందిస్తున్నారు. ఈ ఫోన్లలో 6.78 ఇంచుల డిస్‌ప్లేను ఏర్పాటు చేయగా దీనికి 144 హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌ను అందిస్తున్నారు. అందువల్ల డిస్‌ప్లేలు చాలా క్వాలిటీగా ఉంటాయని చెప్పవచ్చు. పోవా7 ఫోన్ కు చెందిన డిస్‌ప్లే ఫుల్ హెచ్‌డీ ప్లస్ రిజల్యూషన్‌ను కలిగి ఉండగా, ప్రొ మోడల్ డిస్‌ప్లే 1.5కె రిజల్యూషన్‌ను కలిగి ఉంది. ఈ రెండు ఫోన్లలోనూ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను అందిస్తున్నారు. 8జీబీ ర్యామ్ లభిస్తుంది. మరో 8జీబీ వరకు ర్యామ్‌ను అదనంగా వర్చువల్‌గా పెంచుకునే వీలు కల్పించారు.ఆకట్టుకునే ఏఐ ఫీచర్లు..

ఈ ఫోన్లలో యూజర్లకు ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్ లభిస్తుంది. ఈ ఫోన్లకు గాను ఆండ్రాయిడ్ 16 ఓఎస్ అప్‌డేట్‌ను, 2 ఏళ్ల వరకు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను అందిస్తామని కంపెనీ చెబుతోంది. ఈ ఫోన్లలో ఎల్లా ఏఐ పేరిట ఏఐ ఫీచర్లను అందిస్తున్నారు. ఏఐ కాల్ అసిస్టెంట్, ఏఐ ఆటో ఆన్సర్, ఏఐ వాయిస్ ప్రింట్ నాయిస్ సప్రెషన్ అనే ఏఐ ఫీచర్లను ఈ ఫోన్లలో అందిస్తున్నారు. ఈ ఫోన్లలో 5జి ప్లస్ ప్లస్ కనెక్టివిటీ లభిస్తుంది. పోవా 7 స్మార్ట్ ఫోన్‌లో వెనుక వైపు 50 మెగాపిక్సల్ మెయిన్ కెమెరా ఉండగా, మరో సెకండరీ కెమెరాను కూడా ఏర్పాటు చేశారు. ప్రొ మోడల్‌లో వెనుక వైపు 64 మెగాపిక్సల్ మెయిన్ కెమెరాను, 8 మెగాపిక్సల్ అల్ట్రా వైడ్ కెమెరాను ఏర్పాటు చేశారు. వీటిలో ముందు వైపు 13 మెగాపిక్సల్ కెమెరాను ఇచ్చారు. ఈ ఫోన్లలోని కెమెరాల సహాయంతో అద్భుతమైన 4కె వీడియోలను చిత్రీకరించుకోవచ్చని కంపెనీ చెబుతోంది.భారీ బ్యాటరీ..ఈ ఫోన్లకు గాను ఐపీ64 వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ ఫీచర్‌ను అందిస్తున్నారు. వీటిల్లో 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఉండగా 45 వాట్ల ఫాస్ట్ చార్జింగ్‌కు సపోర్ట్ లభిస్తుంది. అయితే ప్రొ మోడల్‌లో 30 వాట్ల వైర్‌లెస్ చార్జింగ్ సపోర్ట్‌ను పొందవచ్చు. పోవా 7 స్మార్ట్ ఫోన్‌లో 8జీబీ ర్యామ్, 128జీబీ, 256జీబీ స్టోరేజ్ మోడల్స్ లభిస్తున్నాయి. మెమొరీని కార్డు ద్వారా పెంచుకునే సదుపాయం అందిస్తున్నారు. హైబ్రిడ్ డ్యుయల్ సిమ్ స్లాట్ ఉంది. ఫింగర్ ప్రింట్ సెన్సార్ పక్క భాగంలో ఉండగా, ఇన్ ఫ్రా రెడ్ సెన్సార్‌ను కూడా ఇచ్చారు. 5జి, డ్యుయల్ 4జి వీవోఎల్‌టీఈ, డాల్బీ అట్మోస్, డ్యుయల్ బ్యాండ్ వైఫై, బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్ సి, ఎన్ఎఫ్‌సీ వంటి అదనపు ఫీచర్లను కూడా ఈ ఫోన్‌లో అందిస్తున్నారు. ఇక పోవా 7 ప్రొ స్మార్ట్ ఫోన్‌లోనూ ఇవే ఫీచర్లను అందిస్తున్నారు. కానీ డిస్‌ప్లేకు మాత్రం గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ లభిస్తుంది. అలాగే మైక్రో ఎస్‌డీ కార్డు స్లాట్ లేదు. మిగిలిన ఫీచర్లు యథాతథంగా అలానే ఉన్నాయిధర వివరాలు..ఇక టెక్నో పోవా 7 5జి స్మార్ట్‌ఫోన్‌కు చెందిన 8జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.14,999 ఉండగా, 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.15,999గా ఉంది. బ్యాంకు ఆఫర్లు, ఇతర డిస్కౌంట్లతో ఫోన్‌ను రూ.2వేల తగ్గింపు ధరకు కొనుగోలు చేయవచ్చు. అలాగే టెక్నో పోవా 7 ప్రొ 5జి స్మార్ట్ ఫోన్‌కు చెందిన 8జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.18,999 ఉండగా, 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్ మోడల్ ధర రూ.19,999గా ఉంది. ఈ ఫోన్‌పై కూడా బ్యాంకు ఆఫర్లు, ఇతర డిస్కౌంట్లతో రూ.2వేల వరకు డిస్కౌంట్‌ను పొందవచ్చు. ఈ ఫోన్లను జూలై 10వ తేదీ నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో విక్రయించనున్నారు. 6 నెలల నో కాస్ట్ ఈఎంఐ సదుపాయాన్ని కూడా ఈ ఫోన్లపై అందిస్తున్నారు

## భారత స్టాక్ మార్కెట్‌లో భారీ కుంభకోణం జేన్ స్ట్రీట్‌పై సెబీ కఠిన చర్యలు



భారత స్టాక్ మార్కెట్‌) 1992 స్కాం గురించి వినే ఉంటారు. అప్పట్లో దాదాపు 5 వేల కోట్లకు పైగా స్కాం జరిగింది. ఈ క్రమంలో తాజాగా భారత స్టాక్ మార్కెట్‌లో మరో స్కాం జరిగినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద క్వాంటిటేటివ్ ట్రేడింగ్ సంస్థల్లో ఒకటైన జేన్ స్ట్రీట్ (భారత ఇన్వెస్టర్లను మోసం చేసి మార్కెట్‌ను మానిప్యులేషన్ చేసిందని సెబీ ఆరోపించింది. ఆ క్రమంలో రూ. 36,671 కోట్ల భారీ లాభాలను ఆర్జించిందని సెబీ తెలిపింది. దీంతో ఈ సంస్థను ప్రస్తుతం మార్కెట్ నుంచి నిషేధించారు.జేన్ స్ట్రీట్ సంస్థ ఏంటిజేన్ స్ట్రీట్ అనేది 3,000 మందికి పైగా ఉద్యోగులతో, 45 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఒక గ్లోబల్ ట్రేడింగ్ సంస్థ. గత ఏడాది, భారత మార్కెట్‌లో అత్యంత లాభదాయకమైన ఆప్షన్స్ ట్రేడింగ్ వ్యూహాన్ని రూపొందించినట్లు ఈ సంస్థ గురించి వార్తలు వచ్చాయి. కానీ, ఇప్పుడు ఈ సంస్థపై సెబీ గుర్తించిన అక్రమాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సెబీ దర్యాప్తులో జేన్ స్ట్రీట్ రెండు ప్రధాన వ్యూహాలను ఉపయోగించినట్లు తేలింది.రెండు విధాలుగా..మార్నింగ్ పంప్, ఆఫ్టర్ నూన్ డంప్ వ్యూహం. ఆ క్రమంలో ఉదయం స్టాక్స్, ఫ్యూచర్స్‌ను భారీగా కొనుగోలు చేసి నిఫ్టీ, బ్యాంక్ నిఫ్టీ సూచీలను పెంచేవారు. మధ్యాహ్నం తర్వాత, వాటిని భారీగా విక్రయించేవారు. దీనివల్ల మార్కెట్ బలంగా ఉన్నట్లు సామాన్య ఇన్వెస్టర్లు భావించి పెట్టుబడులు పెట్టేవారు. కానీ చివరకు మార్కెట్ పడిపోవడంతో వారు నష్టపోయేవారు. మరో విధానంలో ఆప్షన్స్ ఎక్స్‌పైరీ రోజుల్లో మానిప్యులేషన్. ఆప్షన్స్ కాంట్రాక్ట్‌ల చివరి రోజున మార్కెట్ ముగిసే సమయంలో భారీ ట్రేడ్‌లు చేసి సూచీలను తమకు అనుకూలంగా మార్చేవారు. దీనివల్ల వారి ఆప్షన్స్ పొజిషన్స్ నుంచి భారీ లాభాలు పొందేవారు.జేన్ స్ట్రీట్‌పై సెబీ చర్యలుఈ క్రమంలో జేన్ స్ట్రీట్‌కు సంబంధించిన నాలుగు సంస్థలైనన్వెస్ట్‌మెంట్స్, 2 ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ సింగపూర్ జేన్ స్ట్రీట్ ఆసియా ట్రేడింగ్ భారత మార్కెట్‌లో ట్రేడింగ్ చేయకుండా నిషేధింబడ్డాయి. వీటి బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బు ఉపసంహరణకు కూడా అనుమతి నిషేధించారు. ఫిబ్రవరిలో సెబీ హెచ్చరించిన ప్పటికీ, జేన్ స్ట్రీట్ ఈ అక్రమ ట్రేడింగ్‌ను కొనసాగించింది. దీంతో సెబీ చర్యలు తీసుకుంది. జేన్ స్ట్రీట్ ఈ ఆరోపణలను ఖండించినప్పటికీ, ఈ కేసు భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద మానిప్యులేషన్ కేసుల్లో ఒకటిగా నిలుస్తోంది.

## మేక్ ఇన్ ఇండియాకు షాక్ భారత్ లక్ష్యాలకు చైనా గండి



**న్యూఢిల్లీ**, కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు గొప్పగా ప్రకటించుకున్న 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యానికి చైనా వ్యూహాత్మకంగా గండి కొడుతున్నది. అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీ నుంచి భారత్‌కు మకాం మార్చాలనుకుంటున్న విదేశీ సంస్థలకు జిన్‌పింగ్ ప్రభుత్వం తెలివిగా చెక్ పెడుతున్నది. ఇన్నాళ్లూ ఐఫోన్ల తయారీకి పొరుగు దేశంపై ఆధారపడిన యాపిల్.. కొంతకాలం నుంచి భారత్‌పై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇక్కడి ఫాక్స్‌కాన్ ప్లాంట్‌లో ఐఫోన్ల తయారీ ఊపందుకున్నది. అయితే ఇప్పుడు ఫాక్స్‌కాన్ యూనిట్ నుంచి ఏకంగా 300 మందికిపైగా చైనా ఇంజినీర్లు వెళ్లిపోతున్నారు. ఇది ఎప్పుడూ జరిగే మార్పు కంటే చాలా ఎక్కువగా ఉండటం ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.వ్యూహాత్మకంగా..ఓవైపు అమెరికాతో ట్రేడ్ వార్.. మరోవైపు భారత్‌తో సరిహద్దు సమస్యలున్న తరుణంలో చైనా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది. ఈ క్రమంలోనే ఇప్పటికే అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిషేధాజ్ఞలు విధించిన జిన్‌పింగ్ ప్రభుత్వం.. అక్కడి నిపుణులు భారత్, వియత్నాం తదితర దేశాల్లో పనిచేస్తుంటే వెనక్కి పిలవాలని కూడా ఆ దేశ కంపెనీలను, రెగ్యులేటర్లకు స్పష్టం చేసింది. తద్వారా తమకు పోటీగా వచ్చే దేశాల్లో నైపుణ్యాభివృద్ధిని అడ్డుకోవాలని భావిస్తున్నది. నిజానికి అమెరికాకు చెందిన యాపిల్.. భారత్‌కు తరలిపోతే, ఆ తర్వాత చైనాలోని ఎన్నో అమెరికన్ టెక్నాలజీ కంపెనీలూ అదే దారిలో క్యూ కడుతాయి. అందుకే పరిస్థితి చేయి దాటకముందే చైనా అప్రమత్తమైందన్న అభిప్రాయాలు ఇప్పుడు అంతటా వినిపిస్తున్నాయి. అయితే ఇదిప్పుడు మేక్ ఇన్ ఇండియాకు శరాఘాతమవుతున్నది. ఇతర రంగాల్లో. .టెక్నాలజీ, ఫార్మా, రక్షణ, ఆటో తదితర రంగాల్లో భారత్ పెట్టుకున్న అభివృద్ధి ఆశల్ని చైనా చిదిమేస్తున్నది. భారత్‌కు వద్దామనుకున్న అక్కడి విదేశీ సంస్థల ప్లాన్లకు ఒక్కసారిగా చైనా వ్యూహాలు బ్రేకులు వేశాయనే చెప్పవచ్చు మరి. ఇక అమెరికా-చైనా మధ్య కుదురుకుంటున్న పరిస్థితులు సైతం అక్కడి విదేశీ సంస్థల్లో భారత్‌పట్ల ఇంతకుముందున్న ఆసక్తిని తగ్గించేస్తున్నాయి.ారత్‌కు చెక్2026 కల్లా భారత్‌లో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని అమెరికాకు చెందిన యాపిల్ భావిస్తున్నది. ట్రంప్ హయాంలో చైనాను నమ్ముకుంటే ఎప్పటికైనా ఏ రకంగానైనా ఇబ్బందేనని భావిస్తున్న యాపిల్.. భారత్‌ను ప్రత్యామ్నాయంగా ఎంచుకున్నది. ఈ క్రమంలోనే తమ ప్రధాన భాగస్వామి ఫాక్స్ కాన్‌కు చెందిన భారతీయ ప్లాంట్లలో ఐఫోన్ల అసెంబ్లింగ్‌ని వేగవంతం చేస్తున్నది. అయితే ఈ ప్లాంట్ల నుంచి ఒక్కసారిగా 300 మంది కిపైగా చైనా ఇంజినీర్లు, టెక్నీషియన్లను ఆ దేశం వెనక్కి పిలిచింది.దీని వెనుక జిన్‌పింగ్ సర్కారు ఆదేశాలున్నట్టు సమాచారం. భారత్‌లో ఐఫోన్ల తయారీకి చైనా ఇంజినీర్లు, ఇతర సాంకేతిక నిపుణులే కీలకం.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 'తమ్ముడు' మూవీ రివ్యూ: నితిన్ కమ్‌బ్యాక్ ఇచ్చాడా

హీరో నితిన్‌కి, నిర్మాత దిల్ రాజుకి మంచి అనుబంధం ఉంది. నితిన్ హీరోగా ఆయన నిర్మించిన 'దిల్' సినిమానే వెంకట రమణా రెడ్డి అలియాస్ 'దిల్' రాజు ఇంటి పేరుగా మారిపోయింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌కి దిల్ సినిమా విజయం గొప్ప ప్రారంభం ఇచ్చింది. తర్వాత వీరి కలయికలో వచ్చిన శ్రీనివాస కళ్యాణం ఆశించిన విజయం సాధించలేకపోయింది. ఇప్పుడు వారి కాంబినేషన్‌లో 'తమ్ముడు' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. కొన్నాళ్లుగా ఓ మంచి విజయం కోసం ఎదురు చూస్తున్నారు నితిన్. మరి తమ్ముడు ఆ విజయాన్ని ఇచ్చిందా? మరోసారి 'దిల్' మ్యాజిక్ రిపీట్ అయ్యిందా? నితిన్ కమ్‌బ్యాక్ ఇచ్చాడా? రివ్యూలో చూద్దాం.కథ గురించి:ఆర్చరీ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో గోల్డ్ మెడల్ కొట్టాలనేది జై (నితిన్) లక్ష్యం. అయితే తన మనసులో ఏదో వెలితి. దీనికి కారణం చిన్నప్పుడు తనని వదిలి వెళ్లిపోయిన అక్క ఝూన్సీ కిరణ్మయి (లయ). అక్కని కలసి తమ్ముడు అని పిలిపించుకొంటే గాని, తన వెలితి తగ్గదని జైకి అర్థం అవుతుంది. కట్ చేస్తే%ా% అజర్వాల్ (సౌరబ్ సచ్‌దేవ్) గ్యాంగ్ కారణంగా ఝూన్సీ ప్రాణాలకు ముప్పు ఉంటుంది. అసలు అజర్వాల్ ఎవరు? ఝూన్సీని ఎందుకు టార్గెట్ చేశాడు? ఝూన్సీ, జై ఎందుకు దూరమయ్యారు? ఝూన్సీని కాపాడటానికి జై ఎలాంటి పోరాటాలు చేశాడు? అనేది తక్కిన కథ.కథ విశ్లేషణ:అక్క కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఓ తమ్ముడి కథ ఇది. ఈ లైన్ వినగానే రొటీన్ అనే ఫీలింగ్ వస్తుంది. అయితే ఈ కథని ఫ్యామిలీ ఎలిమెంట్‌తో యాక్షన్-అడ్వెంచర్ డ్రామాగా మలచాలనేది దర్శకుడు వేణు శ్రీరాం ఆలోచన. ఈ ఐడియా కొత్తగా ఉన్నప్పటికీ స్క్రీన్‌ప్లేలో ఆ కొత్తదనం కనిపించలేదు. అక్క-తమ్ముడు ఎమోషన్ ఆకట్టుకునేలా తెరపైకి రాలేదు. దీంతో తెరపై కనిపించిన యాక్షన్ ప్రేక్షకుడిని అంతలా హత్తుకోదు. యాక్షన్ ఎలివేట్ అయినంతగా ఎమోషన్ పండకపోవడం సమస్యగా




మారింది.ఓ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సన్నివేశంతో కథ మొదలవుతుంది. దాని వెనుక ఉన్న విలన్ నేపథ్యం కాస్త ఆసక్తికరంగా ఉంటుంది. నితిన్ ఆర్చరీలో వరల్డ్ ఛాంపియన్‌షిప్ బ్యాక్‌డ్రాప్ ఈ కథకు అంత సెట్ కాలేదు. విలన్-హీరో మధ్య సరైన సంఘర్షణ లేదు. ఇదే కాదు%ా% ఇందులో ప్రధాన పాత్రల మధ్య కెమిస్ట్రీ ఉండదు. దీంతో తెరపై జరుగుతున్న సన్నివేశాలన్నీ ఇంపాక్ట్‌ఫుల్‌గా అనిపించవు. ఈ సినిమా కోసం అంబర గొడుగు అనే ఓ ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌ని క్రియేట్ చేశాడు డైరెక్టర్. అక్కడ జరిగే యాక్షన్ కొంతమేరకు మెప్పిస్తాయి. అయితే అంబర గొడుగు ఎపిసోడ్ తర్వాత ఈ కథకు 'శుభం' కార్డ్ పడిపోవాలి. కానీ దీని తర్వాత కూడా కొంత సాగదీశారు. అది ఈ సినిమాకి ఏ మాత్రం కలిసిరాలేదు. అక్క తమ్ముడు మంచి ఎమోషన్. దీనిని యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ లా తీర్చిదిద్దాలనే దర్శకుడి ఆలోచన బావున్నప్పటికీ.. కథ కథనం మీద ఇంకాస్త దృష్టి పెడితే సినిమా ఇంకా బెటర్ అయ్యేది. ముఖ్యంగా యాక్షన్ , థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ పై కంటే అక్క తమ్ముడి అనుబంధం మీద ఎక్కువగా కథను నడిపించి భావోద్వేగాల్ని పండిస్తే మంచి సినిమా గా నిలిచేది .నటీనటుల గురించి:జై పాత్రలో నితిన్ నటన మరీ అంత కొత్తగా లేదు. అయితే యాక్షన్ సన్నివేశాల్లో కష్టపడ్డాడు. తన కష్టం తెరపై కనిపిస్తుంది. చాలా ఏళ్ల తర్వాత కనిపించిన లయ ఆ పాత్రకు హుందాతనాన్ని తీసుకొచ్చింది. అయితే వారి ఎమోషన్‌ని బలంగా రాసుకోలేదు దర్శకుడు. వర్ష బొల్లమ్మ ఓ సీన్‌లో మెరుస్తుంది. సప్తమి గౌడ పాత్రతో చేకూరిన ప్రయోజనం ఏమీ లేదు. సౌరబ్ విలనిజం చివర్లో తేలిపోయింది. మిగిలిన పాత్రల గురించి చెప్పుకోవడానికి ప్రత్యేకంగా ఏమీ లేదు.టెక్నికల్‌గా:సాంకేతికంగా సినిమా ఉన్నతంగా ఉంది. దిల్ రాజు ఎక్కడా రాజీపడకుండా ఖర్చు చేశారు. అజ్నీస్ ఆర్.ఆర్. మరోసారి ఆకట్టుకుంది. యాక్షన్ సీన్స్‌ని ఎలివేట్ చేసింది. కెమెరావర్క్ డీసెంట్‌గా ఉంది. అంబర గొడుగు బ్యాక్‌డ్రాప్ విజువల్‌గా బావుంది. యాక్షన్ సీన్స్ బాగా తీర్చిదిద్దారు. దిల్ రాజు క్వాలిటీలో కాంప్రమైజ్ కాలేదు.ప్లస్ పాయింట్స్‌ని నితిన్, లయ్ని యాక్షన్ సీన్స్ని నిర్మాణ విలువలమైనస్ పాయింట్స్
ని రొటీన్ కథ, స్క్రీన్‌ప్లే బలహీనమైన ఎమోషన్స్
రేటింగ్: 2.5 /5

# రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ బ్యాంక్ స్కాం కేసు

ప్రముఖ టాలీవుడ్ నిర్మాత అల్లు అరవింద్ నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థకు సంబంధించిన రూ.101 కోట్ల బ్యాంక్ రుణ మోసం కేసులో విచారణకు రావాల్సిందిగా.. అల్లు అరవింద్‌ని ఈడీ ఆదేశించగా.. నేడు విచారణకు హాజరయ్యారు అరవింద్. ఈడీ కార్యాలయానికి హాజరైన అరవింద్‌ను అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లపై ఆరా తీశారు. విచారణ ఇంకా పూర్తికాకపోవడంతో, వచ్చే వారం మరోసారి హాజరుకావాలని ఈడీ ఆయనకు సూచించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ సంస్థలు 2017-19 మధ్య యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.101 కోట్ల రుణం తీసుకుని ఎగవేశాయని ఆరోపణలున్నాయి. ఈ నిధులను సంస్థ యజమానులు సొంత ప్రయోజనాలకు, అక్రమ



నగదు బదిలీకి వాడినట్లు ఈడీ గుర్తించింది. సీబీఐ కేసు నమోదు చేయగా, మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈ దర్యాప్తులో భాగంగా రామకృష్ణ సంస్థతో అల్లు అరవింద్‌కు చెందిన సంస్థల మధ్య అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఈడీ అధికారులు గుర్తించారు. దీనిపై స్పష్టత కోరుతూఅరవింద్ కు నోటీసులు జారీ చేశారు.

# ఉప్పు కప్పురంబు' రివ్యూ.

నటీనటులు: కీర్తి సురేష్, సుహాస్, తాళ్లూరి రామేశ్వరి, బాబు మోహన్, శత్రు, శివన్నారాయణ, దువ్వాసి మోహన్, విష్ణు ఓఐ, శుభలేఖ సుధాకర్ తదితరులుదర్శకత్వం: ఐవీ శశి రచన: వసంత్ మరింగంటి నిర్మాత: రాధిక లావు, పృథ్వీ గణేష్ వేగిరాజు
మ్యూజిక్: స్వీకర్ అగస్తి ఓటీటీ రిలీజ్: అమెజాన్ ప్రైమ్ వీడియో ఒకవైపు సినిమాలు చేస్తునే మరోవైపు ఓటీటీలకు ఒకే చెబుతుంది నటి కీర్తి సురేష్. ఇప్పటికే అక్క అనే వెబ్ సిరీస్ చేస్తున్న ఈ అమ్మడు మరోవైపు ఉప్పు కప్పురంబు అంటూ ఒక ఓటీటీ సినిమా చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం నేరుగా ఈరోజు ప్రేక్షకుల ముందుకు రాగా ఈ చిత్రానికి ఐవీ శశి దర్శకత్వం వహించాడు. నటుడు సుహాస్ కీలక పాత్రలో నటించాడు. అయితే ఈ సినిమా ఎలా ఉంది అనేది చూసుకుంటే..కథ ఈ సినిమా కథ మొత్తం చిట్టి జయపురం అనే ఊరి చుట్టూ తిరుగుతుంది. తన తండ్రి మరణంతో చిట్టి జయపురం ఊరి పెద్దగా బాధ్యతలు తీసుకుంటుంది అపూర్వ (కీర్తి సురేశ్). అయితే అపూర్వకి ఇది సంతోషం ఇచ్చేలోపే ఊరికి విచిత్రమైన సమస్య వస్తుంది. ఊరిలో శ్మశానం కొరత ఎదురవుతుంది. ఆ ఊరిలో మొదటగా చనిపోయిన నలుగురికి మాత్రమే శ్మశానంలో చోటు ఉంటుంది. దీంతో ఈ విషయాన్ని ఊరి పెద్ద అయిన అపూర్వ ముందుకు తీసుకువెళతాడు కాటికాపరి చిన్న (సుహస్). ఈ విషయం తెలిసిన అపూర్వ ఊరి కోసం ఏం చేసింది. అపూర్వకి కాటికాపరి చిన్న ఎలా



సహాయపడ్డాడు. శ్మశానం సమస్య ళ్లో ఎలాంటి చిచ్చు పెట్టింది? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.విశ్లేషణ యువ దర్శకులు ఈ మధ్య కొత్త కొత్త కథలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలాంటి మరో కొత్త కథనే ఈ చిత్రం. చనిపోయిన తర్వాత శ్మశానం కొరత అనే సామాజిక సమస్యను వినోదంతో మేళవించి తెరకెక్కించే ప్రయత్నంలో దర్శకుడు ఐవీ శశి కొంతవరకు సఫలమయ్యారు. కీర్తి విషయానికి వస్తే.. ఇప్పటివరకు గ్లామర్, డీ-గ్లామర్ పాత్రలతో ఆకట్టుకున్న ఈ భామ చాలా రోజుల తర్వాతప్రత్యేకమైన పాత్రలో నటించింది. అపూర్వ అనే గ్రామ పెద్దగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆమెకు శ్మశానం సమస్య ఎదురవ్వడం. ఈ సమస్యను తాత్కాలికంగా పరిష్కరించామని అనుకునేలోపు నలుగురు చనిపోవడంతో అది మరింత తీవ్రమవ్వడం ఆసక్తికరంగా సాగుతుంది. అలాగే ఈ సినిమాలో దర్శకుడు శ్మశానం చుట్టూ ఉన్న సమస్యలు, వాటి పరిష్కారాలను చూపించారు.కీర్తి సురేష్ గ్రామ పెద్దగా బాగా నటించినప్పటికీ, ఆమె పాత్రలో కొన్ని తికమక పెట్టే సన్నివేశాలున్నాయి. ఒక సీన్‌లో అమాయకంగా కనిపించిన కీర్తి, మరో సీన్‌లో చాలా తెలివైన అమ్మాయిగా వ్యవహరించడం లాజికల్‌గా అనిపించదు. కొన్ని సీన్లలో ఆమె అతిగా స్పందించినట్లు కూడా అనిపిస్తుంది. అయితే కీర్తి నటన మాత్రం చాలా బాగుంది. సుహాస్ పాత్ర చాలా స్థిరంగా, ఎక్కడా తడబాటు లేకుండా ఉంటుంది. సినిమా మొత్తం ఎక్కువగా సుహాస్, కీర్తిల మధ్యే సాగుతుంది. కథలో అక్కడక్కడా చిన్న లోటుపాట్లు ఉన్నప్పటికీ, ఈ సినిమా ప్రేక్షకులను ఆలోచింపజేస్తుంది.నటినటులుఈ సినిమాలో కీర్తి సురేష్ పాత్ర చాలా బలంగా ఉంది, దానికి తగ్గట్టుగానే ఆమె అద్భుతంగా నటించింది. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలు చాలా రొటీన్‌గా అనిపించినా, అపూర్వ పాత్ర మాత్రం చాలా ప్రత్యేకంగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది. కాటి కాపరి పాత్రలో సుహాస్ కూడా మెప్పించాడు, ఎక్కడా తగ్గలేదు. 'నిజం' సినిమాలో మహేష్‌బాబుకు అమ్మగా నటించిన తాళ్లూరి రామేశ్వరికి ఈ చిత్రంలో చాలా మంచి పాత్ర లభించింది. ఈ సినిమాతో ఆమెకు మరిన్ని అవకాశాలు రావచ్చని చెప్పొచ్చు. బాబు మోహన్, శత్రు కూడా తమ పాత్రల మేరకు మెప్పించారు.సాంకేతికంగాఈ మూవీకి సంగీతం మరింత బలాన్ని చేకుర్చింది. సినిమాటోగ్రఫీ కూడా బాగుంది. నిర్మాణ విలువలు కూడా బాగున్నాయి. ఓవరాల్‌గా ఈ

# ఏ మాయ చేశావే చిత్రంలో చిరంజీవి

నాగ చైతన్య, సమంత కాంబోలో రూపొందిన చిత్రం ఏ మాయ చేశావే. ఈ చిత్రం ఇద్దరికి స్పెషల్ అనే చెప్పాలి . అక్కినేని నాగ చైతన్యకు ఇది రెండో సినిమా కాగా, సమంతకి తొలి చిత్రం. దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మేనన్ ఈ చిత్రాన్ని చాలా హృద్యంగా తెరకెక్కించారు. జులై 18 నాటికి ఈ చారిత్రాత్మక ప్రేమకథ 15 ఏళ్లు పూర్తి చేసుకుంటోంది. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని, ఈ సినిమాను రీ-రిలీజ్ చేస్తున్నారు. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గౌతమ్ మేనన్ ఈ చిత్రానికి సంబంధించిన కొన్ని ఇంట్రస్టింగ్ విషయాలు షేర్ చేశారు.ఈ కథను మొదట మహేశ్ బాబును దృష్టిలో పెట్టుకొని రాసుకున్నాను. ఆయనతోనే తీసే ఆలోచన చేశాను. అంతేకాదు క్లైమాక్స్‌లో మెగాస్టార్ చిరంజీవిని గెస్ట్ రోల్‌లో పెట్టాలనుకున్నాను. స్టోరీకి ఓ కొత్త డైమెన్షన్ వస్తుందనిపించింది. కానీ, కొన్ని కారణాల వల్ల ఆ ప్లాన్ కుదరలేదు అని చెప్పారు గౌతమ్.క్లైమాక్స్‌లో చిరంజీవితో ఎలా అయిన చేయించాలని అనుకున్నాను కాని మనం చేస్తే ఆడియన్స్ యాక్షన్ సినిమా అనుకుంటారు అని చిరంజీవి రిజెక్ట్ చేశారంటూ గౌతమ్ మీనన్ చెప్పారు. అయితే చిరంజీవి కోసం నేను రాసుకున్న కథ ఎలా ఉందంటే.. క్లైమాక్స్ లో హీరో చిరంజీవి సినిమా డైరెక్ట్ చేస్తూ ఉంటాడు. హీరోయిన్ పెళ్లి






వేరేవాళ్లతో జరుగుతుందని తెలిసి చిరంజీవి హీరోని హెలికాప్టర్ లో ఎక్కించుకొని పెళ్లి దగ్గరకు తీసుకెళ్లి హీరో- హీరోయిన్ ని కలుపుతాడు.ఇలా రాసుకున్న కథని నేను చిరంజీవి గారికి చెప్పగా ఆయన రిజెక్ట్ చేశారంటూ గౌతమ్ మీనన్ తెలియజేశారు. ఈ సినిమా నాగ చైతన్యకు కెరీర్‌లో ప్రత్యేకంగా కాగా , సమంతకు స్టార్‌డమ్ తెచ్చి పెట్టింది. ఇక ఈ మూవీ సమయంలోనే ఇద్దరి మధ్య స్నేహం, ప్రేమ ప్రారంభమైంది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని, తిరిగి విడిపోయిన సంగతి అందరికీ తెలిసిందే. కానీ "ఏ మాయ చేశావే" మాత్రం ఈ ఇద్దరి జీవితాల్లో ఓ ఎమోషనల్ చాప్టర్‌గానే నిలిచింది. ఏ మాయ చేశావే తెలుగు వర్షెన్ సెన్సిబుల్ లవ్ స్టోరీగా హిట్ కాగా, తమిళ వెర్షన్ విన్నైతాండి వరువాయా పేరుతో రూపొందింది. శింబు-త్రిష కాంబోలో వచ్చిన ఈ చిత్రం సూపర్ సక్సెస్. హిందీ వెర్షన్ ఏక్ థా దీవానా అనే పేరుతో తెరకెక్కగా, ఎందుకో సినిమా ఫ్లాప్ అయింది.

# రికార్డులు చెరిపేస్తున్న హరిహర వీరమల్లు ట్రైలర్.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ మూవీ జూలై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. నిన్న ఈ మూవీ ట్రైలర్ విడుదల కాగా, ప్రేక్షకుల నుంచి అపూర్వ స్పందన లభించింది. కేవలం 24 గంటల్లోనే తెలుగు ట్రైలర్‌కు 48 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. ఇది ఆల్‌టైమ్ రికార్డుగా నిలిచింది. అంతేకాదు, అన్ని భాషల్లో కలిపి ట్రైలర్‌కు 61.7 మిలియన్ల వ్యూస్ వచ్చాయని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.ఈ గణాంకాల నేపథ్యంలో చిత్ర బృందం ఒక ఆసక్తికర కామెంట్ చేసింది. "ఇది సాధారణ రికార్డ్ కాదు, భవిష్యత్తులో వచ్చే సినిమాలన్నింటికీ ఇది ఒక హెచ్చరిక. అంటూ రాసుకొచ్చారు. మరోవైపు ఇది పుష్ప2 రికార్డ్ కూడా బ్రేక్ చేసిందని అంటున్నారు. ఇప్పటి వరకు సౌత్ ఇండియాలో విడుదలైన 24 గంటలలో 44.67 మిలియన్ వ్యూస్ సాధించిన పుష్ప 2 సాధించింది. ఇప్పుడు దానిని హరిహర వీరమల్లు బ్రేక్ చేసింది. కేవలం 23 గంటల్లోనే 47 మిలియన్స్ వ్యూస్ సాధించి పుష్ప2 రికార్డ్ బ్రేక్ చేసిందని అంటున్నారు. ఈ రికార్డులతో పవన్ అభిమానుల ఆనందం అంతా ఇంతా కాదు.ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ వంటి ప్రముఖులు







కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 17వ శతాబ్దం ముస్లిం పాలన సమయంలో పవన్ కళ్యాణ్ ఓ వీరుడిగా, ప్రజా పరిరక్షణ కోసం పోరాడే పాత్రలో కనిపించనున్నారు. ఇందులో ఆయన పాత్ర శౌర్యం, తెలివి, ధైర్యం మేళవింపుతో ఉంటుందని తెలుస్తోంది.ఈ చిత్రాన్ని మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఈ సినిమా రూపొందుతోంది. మొదట దర్శకుడు క్రిష్ ఈ చిత్రాన్ని రూపొందించగా, మధ్యలో కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆ తర్వాత మిగిలిన భాగాన్ని రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ పూర్తి చేశారు.

## తొలిసారి 'ఎస్ఎస్ఎంబీ 29' పై స్పందించిన ప్రియాంక.

# చాలా ఆసక్తిగా ఉన్నానంటూ కామెంట్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఒకే ఒక్క సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ ప్రాజెక్ట్ మరేదో కాదు మహేష్ బాబు- రాజమౌళి చిత్రం. ప్రాజెక్ట్ ఇప్పుడు టాలీవుడ్‌లోనే కాదు, అంతర్జాతీయంగా కూడా హాట్ టాపిక్‌గా మారింది. సూపర్ స్టార్ మహేష్ బాబు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.ఏ చిన్న అప్డేట్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. రాజమౌళి సినిమా అంటేనే భారీ స్థాయి లో ప్రీ-ప్రొడక్షన్, టాప్ లెవల్ యాక్షన్, అద్భుతమైన విజువల్స్ ఉంటాయి. " కూడా ఆ స్థాయిలోనే రూపొందుతోందని ఇండస్ట్రీ టాక్.ఇప్పటివరకు ఈ సినిమా గురించి అధికారికంగా వివరాలు బయటకు రాలేదు. ఈ చిత్రంలో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారని మాత్రం తెలిసింది. ఇప్పటికే ప్రియాంక పలు షెడ్యూల్స్‌లో పాల్గొంది. అయితే తాజాగా ప్రియాంక చోప్రా ఓ ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "ఈ ఏడాది ఓ పాన్ ఇండియా ఇండియన్ సినిమాలో నటిస్తున్నాను. ఇండియా సినిమాలు, ఆడియన్స్ ఎంతో మిస్ అవుతున్నాను. మళ్లీ ఇక్కడి ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడం ఎంతో ఆనందంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇది విన్న మహేష్ అభిమానులు ఆమె కామెంట్ చేసింది 29 గురించేనని భావిస్తున్నారు. దీంతో ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ప్రియాంక తన బాల్యంలో ఎక్కువగా సినిమాలు చూడలేదని, కానీ మణిరత్నం దర్శకత్వం వహించిన 'ముంబయి' తనకు





గుర్తుండే ఫస్ట్ మూవీ అని చెప్పారు. "నా 13 ఏళ్ల వయసులో థియేటర్‌లో ముంబయి సినిమా చూశాను. ఇప్పటికీ ఆ సినిమా చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది," అని చెప్పారు. ఇక విషయానికి వస్తే ఇది అడ్వెంచరల్‌గా మూవీగా రూపొందుతుంది. జులై రెండో వారంలో కెన్యాలో కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుందనిమళ్లీ ఇక్కడి ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడం ఎంతో ఆనందంగా ఉంది" అని వ్యాఖ్యానించారు. ఇది విన్న మహేష్ అభిమానులు ఆమె కామెంట్ చేసింది 29 గురించేనని భావిస్తున్నారు. దీంతో ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ప్రియాంక తన బాల్యంలో ఎక్కువగా సినిమాలు చూడలేదని, కానీ మణిరత్నం సమాచారం. ఈ షెడ్యూల్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఛేజింగ్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌కు తమిళ స్టార్ ఆర్ మాధవన్ జాయిన్ కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాని 2027లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861